

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి11 | సంచిక 88

మంగళవారం | 23 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : షష్ఠి మ.12.36, రేవతి తె.4.59, వర్జ్యం సా.4.58 నుంచి 6.34 వరకు
రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.02 గం.



హోదా ఇస్తే బిజెపితో దోస్తీ

సంచలన వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధినేత జగన్

- ప్రత్యేక హోదాతో పాటు విశాఖ జోన్ ఇవ్వాల్సిందే • విభజన హామీలనే అడుగుతున్నా • ఆపై బీజేపీతో కలసి పోటీకి సిద్ధం • జాతీయ మీడియాతో వైఎస్ జగన్ • తొమ్మిదేళ్ల పాలనలో ఎస్సీల బాగోగులు పట్టించుకోని చంద్రబాబు • 200 యూనిట్ల ఉచిత కరెంటిస్తా: జగన్

చిత్తూరు,సూర్యపొలిటికల్‌బ్యూరో: ఎస్సీలంటే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు చాలా చులకన అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పాలనలో ఎస్సీల అభివృద్ధి గురించి పట్టించుకోకపోగా నేతలు, అధికారులు దాడులకు తెగబడుతున్నారన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు మిగతా 6లో



పెట్టుబడులే లక్ష్యం

- ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన చంద్రబాబు నాయుడు • వెంట మంత్రులు యనమల, లోకేష్ • దావోస్ సదస్సులో ప్రసంగించనున్న సీఎం

జూవిచ్‌లో పయోనీరింగ్ వెంచర్స్ చైర్మన్ రోన్ పాల్, సందీప్ రాజ్ చీఫ్ ఇన్వెస్టర్ ఆఫీసర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, మంత్రి యనమల, అధికారుల బందం భేటీ అయ్యారు. పయోనీరింగ్ వెంచర్స్ వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత సప్లై చైన్ బిజినెస్‌లో ఉందన్నారు. ఇప్పటికే ఇండియాలో పయోనీరింగ్ వెంచర్స్ వ్యవసాయ రంగంలో 1000 కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. పండ్ల తోటలు, పాడి పరిశ్రమలో ఇప్పటికే పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టామన్నారు.



(అమరావతి సూర్య ప్రతినిధి) : రానున్న 5 ఏళ్లలో 5000 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలి అనుకుంటున్నామన్నారు. భారతదేశంలోని గ్రామాల్లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామన్నారు. వివిధ పండ్ల తోటలు, కూరగాయల రకాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ రంగం వద్ధి కి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. అక్కడ జరుగుతున్న అభివద్ధి చూసి మా భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించాలని మిమ్మల్ని కలిసామన్నారు పయోనీరింగ్ వెంచర్స్ ఛైర్మెన్ రోన్ పాల్. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం అభివద్ధికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు లాభాన్ని పెంచి, పెట్టుబడి తగ్గించే విధంగా పెద్ద ఎత్తున టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. హర్టీ కల్చర్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే 40 లక్షల ఎకరాల్లో హర్టీ కల్చర్ ఏర్పాటు చేస్తామన్నారు. కోటి ఎకరాల్లో హర్టీ కల్చర్‌ని ప్రోత్సహించాలని అనుకుంటున్నామన్నారు. ఆక్వాకల్చర్‌ను పెద్దఎత్తున అభివద్ధి చేసాం. ఆక్వాలో దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నామన్నారు. కరువు ఉన్నా వ్యవసాయంలో వద్ధి సాధించామన్నారు. టెక్నాలజీ వినియోగంతో వర్షపాతం తక్కువ ఉన్నా వ్యవసాయ రంగం లో రెండంకెలవద్ధి సాధించామన్నారు. ఒక్క హర్టీకల్చర్‌లోనే 30 శాతం వద్ధి సాధించామన్నారు.హర్టీ కల్చర్‌లో వివిధ పంటలను ప్రోత్సహించేందుకు పంటల వారీగా క్లస్టర్లు ఏర్పాటు చెయ్యబోతున్నామన్నారు. మెగా పెట్టుబడులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు. మిమ్మల్ని ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానిస్తున్నానన్నారు. ప్రభుత్వం తరవున పూర్తి సహ కారం అందిస్తాం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సెన్సార్లు, డ్రోన్లు కూడా వినియోగి... మిగతా 6లో

నాకు గొడవలు వద్దు

జనంలోకి జనసేనాని పవన్

- కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఎంతో కష్టపడి పని చేస్తున్నారు • చంద్రబాబుతో గొడవలు లేవు • నన్ను ఎవరూ వాడుకోలేరు • నా రాజకీయాలకు చిరంజీవికి సంబంధం లేదు • ప్రజా సమస్యల పరిష్కారమే నా అంతిమ లక్ష్యం: పవన్ కల్యాణ్

కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిస్తే తప్పేంటని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. సోమవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజ నేయ స్వామి మిగతా 6లో





'పద్మావత్'పై వెల్లువెత్తుతున్న నిరసనలు



- సినిమా విడుదలకు ససేమిరా • ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధం • సంతకాలు చేసిన 2 వేల మంది రాజ్‌పుత్ మహిళలు • రాజస్థాన్‌లో వెల్లువెత్తుతున్న నిరసనలు • మరోసారి కోర్టును ఆశ్రయించిన మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

తప్పు మీరు చేసి
మాపై నిందలా?

బాబు తీరు రాష్ట్రానికి శాపమన్న కేవీపి

- కేంద్రం వద్దకు అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలి • పోలవరం అవదని మీరే చెబుతున్నారు కదా? • చంద్రబాబుకు ఎంపీ కేవీపీ లేఖ



ఢిల్లీ,సూర్యబ్యూరో: వ్యక్తిగత ప్రయోజనాల కోసం చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారు. ఆయన తీరు రాష్ట్రానికి శాపంగా మారిందని కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అన్నారు. ఈమేరకు ఆయన సీఎంకు లేఖ రాశారు. నాలుగేళ్లయిన విభజన చట్టంలోని హామీలను అమలు చేయించుకోలేకపోయారన్నారు. దోపిడీ వాటాలు కుదరక ప్రాజెక్టులు ఆలస్యం చేస్తున్నారని, అమరావతి లో శాశ్వత భవనాలకు ఇటుక పేర్చలేదని విమర్శించారు. విభజన చట్టం హామీల్పై అఖిలపక్ష మిగతా 6లో

పర్యావరణంపై జూరిచ్‌తో ఒప్పందం

- కుదిరిన సిస్టర్ స్టేట్ ఒప్పందం
- వాతావరణం, టెక్నాలజీపై ఒప్పందాలు
- పట్టణాభివృద్ధికి సహకరించనున్న స్విస్

ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సమక్షంలో జూరిచ్, ఆంధ్రప్రదేశ్ అధికారులు సిస్టర్ స్టేట్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ ఒప్పందం వల్ల పర్యావరణ సాంకేతికత, జీవశాస్త్రాలు, పట్టణ, ప్రాంతీయాభివద్ధి రంగాల్లో పరస్పరం సహకరించు కుంటాయి.



(అమరావతి సూర్య ప్రతినిధి) : కాగా జూరిచ్ టెక్నాలజీ వినియో గంలో, వినూత్న ఆవిష్కారాలలో ఆదర్శంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ఇదే బాటలో పయనిస్తున్న సత్సమయంలో జూరిచ్, ఏపీ ప్రభుత్వాల మధ్య సిస్టర్ స్టేట్ ఒప్పందం జరిగిందని చంద్రబాబు అన్నారు. సిస్టర్ స్టేట్ ఒప్పందానికి ముందు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జ్యూరిచ్ ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల మంత్రి కార్మెన్ వాకెర్ స్పా, ఆర్థిక వ్యవహారాల ఉప మంత్రి బ్యూన్ సాటర్, జ్యూరిక్ ప్రభుత్వ ప్రాజెక్టు మేనేజర్ కొరిన్ వ్యేర్ భేటీ అయ్యారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్ అంశాలలో జ్యూరిచ్ ఎంతో పటిష్టంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి కార్మెన్ వాకెర్ ముఖ్య మంత్రికి వివరించారువిద్యారంగానికి తాము జ్యూరిక్‌లో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు కార్మెన్ చెప్పారు. అత్యుత్తమ జీవన ప్రమాణాలకు ప్రాధాన్యాన్ని ఇస్తామని తెలిపారు. 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఆర్థిక మంత్రి యనమల రామ కష్ణుడు, జ్యూరిక్ తరవున ఆర్థిక వ్యవహారాల మంత్రి కార్మెన్, ఉపమంత్రి మిగతా 6లో

అంతే ఇంతే!



కేసిఆర్, బాబు ఇద్దరికీ మస్కా కొట్టడానికి వస్తున్నాడేమో

ఆర్థిక సదస్సుకు సర్వం సిద్ధం



- దావోస్ చేరుకున్న నరేంద్ర మోడీ • ఘన స్వాగతం పలికిన అధికారులు • కలిసేందుకు వచ్చిన ప్రవాస భారతీయులు • దావోస్‌లోనే ఏపీ సీఎం చంద్రబాబు • తెలంగాణ తరపున హాజరైన కేటీఆర్



దావోస్ : వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) వార్షిక సదస్సుకు సర్వం సిద్ధమైంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు ప్రారంభ ఉత్సవాలు అట్టహాసంగా సాగనున్నాయి. మంగళవారం నుంచి మొదలయ్యే సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీ తొలి ఉపన్యాసం ఇస్తారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే అతిథులకు రుచికరమైన భారతీయ వంటకాలు సిద్ధమయ్యాయి. సదస్సు జరిగినన్ని రోజులు యోగా శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ 48వ డబ్ల్యుఇఎఫ్ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి వ్యాపార, రాజకీయ, కళా రంగాలకు చెందిన మూడు వేల మందికి పైగా ప్రముఖులు హాజరవుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి భారత్ నుంచి 130 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. సదస్సు సందర్భంగా బాలీవుడ్ హీరో షారుఖ్ ఖాన్, మిగతా 6లో

ఇండియన్ లాడెన్
తౌఖీర్ అరెస్ట్

- ఇండియన్ ముజాహిదీన్ వ్యవస్థాపకుల్లో తౌఖీర్ • బాంబుల తయారీలో సిద్ధహస్తుడు • గుజరాత్ వరుస పేలుళ్ల కేసులో నిందితుడు



న్యూఢిల్లీ : ఇండియన్ ముజాహిదీన్ ఉగ్ర సం స్థ వ్యవస్థాపకుల్లో ఒక డైన అబ్దుల్ సుభాన్ ఖురేషీ అలియాస్ తౌఖీర్‌ను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. బాంబుల తయారీలో తౌఖీర్ సిద్ధ హస్తుడు. 2008లో గుజరాత్‌లో జరిగిన వరుస పేలుళ్లతో పాటు వివిధ రాష్ట్రాల్లో ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడినట్టు అతనిపై కేసులు ఉన్నాయి. అత నిపై రూ. 4 లక్షల రివార్డు ఉంది. గుజరాత్ పేలుళ్ల తరువాత ఖురేషీ కనిపిం చకుడా పోయాడు. అతని కోసం పలు రాష్ట్రాల పోలీసులు గాలిస్తున్నారు. సోమవారం ఉదయం ఆపరేషన్ ముగిసింది. ఈ క్రమంలో కాల్పులు, ఎదురుకాల్పులు కూడా చోటు చేసు కున్నట్టు సమాచారం. ఖురేషీని 'భారతీయ ఒసామా బిన్ లాడెన్'గా పేర్కొంటుంటారు.

ప్రాజెక్టులపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

- దేశంలో పోలవరం పనులే వేగంగా జరుగుతున్నాయి
- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ,పోలవరం,సూర్యబ్యూరో: ప్రాజెక్టులపై మాట్లాడే హక్కు ప్రతిపక్ష నేత జగన్‌కు లేదని మంత్రి దేవినేని ఉమ హెచ్చరించారు. 2013 వరకు పోలవరం పనులు ఎందుకు నిలిచిపోయాయో జగన్ చెప్పాలని ప్రశ్నించారు. పోలవరం భూసేకరణ ఖర్చు పెరగడానికి జగన్ కారణం కాదా అని మంత్రి నిలదీశారు. వైసీపీ పిటీషన్ల వల్ల అమరావతి పనులు రెండేళ్లు ఆలస్యమయ్యాయని, 2019 నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలవరంను పూర్తిచేస్తామని దేవినేని చెప్పారు. అంతకుముందు పోలవరం ప్రాజెక్ట్ పనులు మంత్రి దేవినేని పరిశీలించారు. డయాఫ్రం వాల్, దిగువ కాఫర్‌డ్యామ్, గేట్లు తయారీ పనుల పరిశీలించారు. కాంక్రిట్ పనుల వేగవంతానికి నవయుగ ఏజెన్సీ ముందుకు వచ్చిందని, రైతులు పోలవరం ప్రాజెక్ట్ సందర్శన కోసం.. వచ్చే నెల నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తామని మంత్రి దేవినేని ఉమ పేర్కొన్నారు. దేశంలో 16 ప్రాజెక్టు పనులు ప్రారంభించగా పోలవరం ప్రాజెక్టు పనులు మాత్రమే పరుగులు తీస్తున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పోలవరం వద్ద జరుగుతున్న పనులను సోమవారం మధ్యాహ్నం నిడదవోలు ఎమ్మెల్యే శేషారావుతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2009 నుంచి 2013 వరకు పోలవరం నిర్మాణం ఎందుకు ఆగింది ఆర్‌అండ్ఆర్‌కోసం అప్పట్లో రూ.3వేల కోట్లు ఖర్చుచేయాల్సి ఉండగా అది ఇప్పుడు 33వేల కోట్లకు ఎందుకు పెరిగిందో ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. పులివెందులలో నిర్మిస్తున్న అవుట్ టన్నల్ నిలిచిపోవడానికి కారకులెవరని ఆయన ప్రశ్నించారు. వచ్చేనెలలో మండలానికి ఒక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసి రైతులను పోలవరం తీసుకువచ్చి ప్రాజెక్టును చూపిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతోనే ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని, 2019 ఎన్నికల్లో ప్రతిపక్ష నేతకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి శాపంగా టీఆర్ఎస్

- గవర్నర్‌పై సంధించిన ప్రశ్నలకు జవాబు నిల్
- హరీశ్ స్పందనపై ఆగ్రహం
- అసలు విషయాన్ని పక్కకు పెట్టారని ఆరోపణ
- రాజ్యాంగ వ్యవస్థపై కాంగ్రెస్‌కు పూర్తినమ్మకం
- అసెంబ్లీలో కాగితాలు చింపి ఇదే గవర్నర్ మొహం మీద విసిరిన హరీశ్
- కాంగ్రెసు పార్టీ నీచ రాజకీయాలంటారా?
- కేంద్ర విజిలెన్స్ కమీషన్‌చే విచారణ జరుపాలి
- కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాజ్యాంగ పదవిలో ఉంటూ గవర్నర్ నరసింహన్ చేసిన వ్యాఖ్యలపై తాను సూటిగా ప్రశ్నిస్తే...అందుకు మంత్రి హరీశ్‌రావు స్పందిస్తూ అసలు ప్రశ్నలకు జవాబు ఇవ్వకుండా కాంగ్రెస్‌పార్టీ నీచరాజకీయాలు చేస్తున్నదంటూ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఖండించారు. కాంగ్రెస్‌పార్టీ ఏ నాడు కూడా నీచరాజకీయాలు చేయలేదని, రాజ్యాంగం, రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తులకు గౌరవం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. సోమవారంనాడు గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ప్రాజెక్టు పనులన్నీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినవి కాదా అని చెప్పే ధైర్యం టీఆరెస్ ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. రాజ్యాంగ పదవిలో ఉండి గవర్నర్ చేయాల్సింది చేయనందుకే తాము ప్రశ్నించామని తెలిపారు. హరీశ్‌రావు చేసిన వ్యాక్యలను ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా గవర్నర్ చేసిన వ్యాఖ్యలపై తాను 3-4అంశాలపై జవాబు ఇవ్వాలంటూ అభ్యర్థించానన్నారు. అయితే మంత్రి హరీశ్‌రావు స్పందించడం సంతోషమని, అడిగింది ఒకటి...ఆయన చెప్పింది మరొకటని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ నీచరాజకాయలు చేస్తూ క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేయడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పార్టీకి, పార్టీలో ఉన్న నేతలకు రాజ్యాంగంపై, రాజ్యాంగ పదవులు నిర్వర్తిస్తున్నవారితో పాటు అన్ని వ్యవస్థలపై అపారమైన గౌరవం, నమ్మకం ఉందన్నారు. మంత్రి హరీశ్‌రావు రాజ్యాంగ నిధులు నిర్వర్తిస్తున్న గవర్నర్‌పై శాసనసభ లో ప్రసంగిస్తుంటే ఆయనపై కాగితాలు చింపివేసి , మైకును లాక్కునే యత్నం చేశారని, అలాంటి వ్యక్తి రాజ్యాంగంపై, రాజ్యాంగ విధులపై మాట్లాడడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో నీచరాజకీయాలు ఎవరు చేస్తున్నారన్నది రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. నిధులు, నీళ్లను దుర్వినియోగం చేస్తూ రాష్ట్రానికి టీఆర్ఎస్ సర్కార్ శాపంగా మారిందని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.3ఒవేల కోట్ల అంయరాతో ప్రారంభించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేవేళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు లో రూ.10వేల కోట్లు ఖర్చు కాంగ్రెస్ హయాంలో చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయాన్ని ప్రస్తుతం రూ. 80 వేల కోట్ల అంచనాలు పెంచి దండుకుంటున్నారని ఆరోపించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాజెక్టు పేరును తొలగించి కాళేశ్వరం ప్రాజెక్టుగా పేరు ఎందుకు పెట్టాల్సిందో ప్రజలకు వివరించాలని భట్టి డిమాండ్ చేశారు. ప్రతి ప్యాకేపజీలో అంచనాలను ఇష్టానుసారగంగా పెంచి లోపాయి ఒప్పందంతో కాంట్రాక్టర్లకు అప్పగించారని ఆరోపించారు. ప్రతి ప్యాకేజీ అంచనాలతో పాటు కాంట్రాక్టు ఏజెన్సీల వివరాలన్ని ప్రజలకు తెలిపాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు వాణిజ్యబ్యాంకు ద్వారా రుణం పొందేందుకు ఇచ్చిన నివేదికను ప్రజల ముందుంచాలని భట్టి ప్రభుత్వాన్ని, మంత్రి హరీశ్‌రావును కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇపీసీ ద్వారా చేపట్టిన ప్రాజెక్టుల కు మెబిలైజేషన్ ద్వారా అడ్వాన్సులు ఇచ్చారని ఆరోపిస్తున్న మంత్రి హరీశ్‌రావు అగ్రిమెంట్ ప్రకారం పనిచేయని కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. కాళేశ్వరకు ఏ విధంగా అంచానాలు పెంచారో చెప్పాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం, కానీ,సీతారామ ప్రాజెక్ట్ లి గానీ అన్ని ప్యాకేజి లపై కేంద్ర విజిలెన్స్ కమీషన్‌చే విచారణ జరిపించాలని, అప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వ బండారం బయటపడుతుందని భట్టి డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అప్పులమయంగా మారుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. చేవేళ్ల-ప్రాణహిత ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కాళేశ్వరంకు అంచనాలు ఎలా పెరిగాయో? చేవేళ్ల-ప్రాణహితలో ప్రాజెక్టు భాగం కాదా? అని ప్రభుత్వాన్ని గవర్నర్ ప్రశ్నించి వివరాలను తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై గవర్నర్‌ను కలిసి వినతి పత్రం సమర్పిస్తామని, అలాగే రాష్ట్రపతిని సైతం కలుస్తామని భట్టి తెలిపారు.

ప్రభుత్వ నియంతృత్వం...

రాష్ట్రంలో జేఏసీ అధ్యక్షుడు రాష్ట్రపతి అభ్యర్థి మీరాకుమార్, కోదండరాం, మందకృష్ణమాదిగ పర్యటనలకు అనుమతి ఇవ్వని ప్రభుత్వం పవన్‌కళ్యాణ్ పర్యటను అనుమతి ఇచ్చిన విషయాన్ని భట్టిని మీడియా ప్రశ్నించగా దీంతో ప్రభుత్వ నియంతృత్వవిధానం బయటపడిందన్నారు.

ఎమ్మెల్యే రోజా ఇంట్లో భారీ చోరీ

రూ. పది లక్షల విలువైన బంగారం మాయం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫైర్‌బ్రాండ్ ఎమ్మెల్యే, సినీ నటి రోజా ఇంట్లో భారీ చోరీ జరిగింది. మణికొండలోని రోజా నివాసంలో రూ. 10 లక్షల విలువైన బంగారు హారం కనిపించకుండా పోయింది. తన ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఎమ్మెల్యే రోజా మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోజా ఫిర్యాదుతో మాదాపూర్ డీసీపీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. బీరువాలో పెట్టిన విలువైన హారం ఎలా అపహరణకు గురైందనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పనివాళ్లే ఎవరైనా తీశారా? లేక బయటివాళ్లు ఇంట్లోకి ప్రవేశించి చోరీ చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎవరెన్ని యాత్రలు చేసినా ప్రజలే న్యాయ నిర్ణేతలు

నేటి నుంచి ప్రజా చైతన్య యాత్రలు
ఫిబ్రవరి 9న అదిలాబాద్‌లో బహిరంగ సభ : బీజేపీ లక్ష్మణ్



వరంగల్ : ఎవరెన్ని యాత్రలు చేసినా ప్రజలే న్యాయ నిర్ణేతలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ యాత్ర పట్ల తమకేమీ అభ్యంతరం లేదని అన్నారు. మంగళవారం నుంచి ప్రజాచైతన్య యాత్రలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 9న ఆదిలాబాద్‌లో బహిరంగసభ నిర్వహిస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు. రైతు వ్యతిరేక నిర్ణయాలపై రైతు పోరుయాత్రలు చేపడతామని, దళిత అదాలత్‌లు నిర్వహిస్తామని ఆయన అన్నారు. సమ్మక్క- సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రాన్ని కోరినట్లు లక్ష్మణ్ చెప్పారు. మేడారం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మారబోతోందని, జాతరకు కేంద్ర మంత్రులు, ప్రముఖులు వస్తారని లక్ష్మణ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతరకు సరైన ఏర్పాట్లు చేయలేదని ఆయన విమర్శించారు. ప్రత్యేక శిబిరాల ద్వారా భక్తులకు సేవలు అందిస్తామని లక్ష్మణ్ వెల్లడించారు.

పవన్ యాత్రను స్వాగతిస్తున్నాం

ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం,సూర్యబ్యూరో: జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రజా యాత్రను తాము స్వాగతిస్తున్నామని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మంత్రి గంటా మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసు కునేందుకు రాజకీయ నేతలు ఒక్కోక్కరు ఒక్కో మార్గం ఎన్నుకుంటారని, పవన్ ప్రజా యాత్రను ఎంపిక చేసుకున్నారని మంత్రి అన్నారు. పవన్ తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందని ఈ సందర్భంగా గంటా గుర్తు చేశారు. ఒక పార్టీ పెట్టిన వ్యక్తి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు యాత్ర చేయడంలో తప్పులేదని ఆయన అన్నారు.

గవర్నర్ అంటే వ్యక్తిగతంగా గౌరం

ఆ హోదాలో చేస్తున్న వాఖ్యలపై అసంతృప్తి

హైదరాబాద్,సూర్యబ్యూరో: తెలుగు రాష్ట్రాల ఈఎస్ఎల్ నరసింహన్ ఆహ్వానాన్ని సీపీఐ జాతీయ నేత నారాయణ తిరస్కరించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఎట్‌హోం కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఆయన ఆహ్వానం పంపగా తాను హాజరు కాలేకపోతున్నానని నారాయణ స్పష్టంచేశారు. ఈ సందర్భంగా నారాయణ గవర్నంను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ అంటే వ్యక్తిగతంగా తనకు గౌరవమేనన్నారు. కానీ ఆ హోదాలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, వ్యవహరిస్తున్న తీరు మాత్రం అసంతృప్తిగా ఉన్నాయని నారాయణ అభిప్రాయడ్డారు.

పవన్ సీజనల్ నేత : కర్నె



హైదరాబాద్, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ సీజనల్ నేత అంటూ టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మధ్య రహస్య ఒప్పందం ఉందన్న కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని అన్నారు. పవన్ తన సినిమా (అజ్ఞాతవాసి) కు ఐదు షోల అనుమతి కోసం సీఎం కేసీఆర్‌ను కలిశారని కర్నె అన్నారు. పవన్‌తో రహస్య ఒప్పందం పెట్టుకునేంత బలహీనంగా టీఆర్ఎస్ లేదని ఆయన పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ సీజనల్ నేతని, ఆయన వల్ల లాభం లేదు, నష్టం లేదని కర్నె ప్రభాకర్ అన్నారు. పవన్ పూర్తిస్థాయి నేతగా మారి యాత్ర చేస్తే ఆల్ ది బెస్ట్ అని కర్నె చెప్పారు.

డిసెంబర్‌లోనే ఎన్నికలు వచ్చే అవకాశం

- త్వరలో తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్ర
- వచ్చే జూన్ 2న భారీ బహిరంగ సభ
- 70 స్థానాలకు పైగా కాంగ్రెస్ గెలుస్తుంది
- గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్‌లోనే ఎన్నికలు వచ్చే వాతావరణం కనబడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. త్వరలో తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర చేపడతామని చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో ఇబ్రాహింపట్నం మండలం మలేపల్లి గ్రామ సర్పంచ్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నేతలు ఉత్తమ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలోని సాధారణ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెడుతామన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసి ఎన్నికల నాటికి పూర్తి స్థాయిలో సన్నద్ధం చేస్తామన్నారు. ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే జూన్ 2న బహిరంగసభ ఏర్పాటు చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతామని ఆయన చెప్పారు. దక్షిణ తెలంగాణలో అన్ని స్థానాలు స్వీప్ చేస్తామని, 70కి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఉత్తమ్ దీమా వ్యక్తం చేశారు.

గవర్నర్ పదవిని నరసింహన్ కించపరిచారు

- కాళేశ్వర్‌రావులు కాదు కాటేశ్వర్, కమీషన్ల రావులు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే డి.కె. అరుణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: గవర్నర్ పదవిని నరసింహన్ కించపరుస్తున్నారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రాజెక్టుల నిర్మాణంలోజరుగుతున్నఅ వినీతి, అక్రమాలను ప్రశ్నించాల్సిన గవర్నర్ అందుకు విరుద్ధంగా ప్రభుత్వ పెద్దలను భుజాన వేసుకొస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే డి.కె.అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, కొత్తగా అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన నాలుగేళ్లు కావస్తున్నా పాలమూరు లో నిర్మాణం లో ఉన్న నెట్టెంపాడు, కల్వకుర్తి,భీమా, కోయిలసాగర్ ప్రాజెక్టలను పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలోనే 90% పూర్తయినా ఈ ప్రభుత్వం ఇంకా ఎందుకు పూర్తి చేయడంలేదో ప్రభుత్వాన్ని నిలదీద్దామని ఆమే అన్నారు. ఇందుకుగాను గవర్నర్ వెంటనే మహబూబ్‌నగర్ జిల్లాలో 90శాతం పూర్తయిన ప్రాజెక్టుల సందర్శనకు గవర్నర్ రావాలని ఆమే కోరారు. సీఎం కాళేశ్వరం చంద్రశేఖర్‌రావు, మంత్రి కాళేశ్వరం రావు అంటూ కొత్తగా పేర్లు పెట్టడాన్ని ఆమే ఎద్దేవా చేశారు. వాళ్లు కాళేశ్వరం కేసీఆర్, కాళేశ్వర్ రావులు కాదని కాటేశ్వర్ రావులు, కమీషన్ల రావులని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మామా అల్లుళ్లు కలిసి ప్రాణహిత ప్రాణం తీసింద్రు.... పాలమూరును పరేషాన్ చేసింద్రుఅని డి.కె అరుణ విమర్శించారు. రాష్ట్రంలో అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉండి ప్రజలకు రక్షణగా, రాష్ట్రానికి రాజ్యాంగ పరిరక్షణగా ఉండాల్సిన గవర్నర్ ముఖ్యమంత్రి కేసిఆర్ ను కాళేశ్వర చంద్రశేఖర్ రావు, హరీష్ రావుని కాళేశ్వరరావు అని పొగడడం గవర్నర్ పదవిని కించపరిచే విధంగా ఉందన్నారు.గవర్నర్ తన బాధ్యతను విస్మరించి, ప్రజల పరిస్థితులను పట్టించుకోకుండా పాలకుల మెప్పు కోసం పాకులాడుతున్నట్టుందని ఆరోపించారు. ప్రాణహిత ప్రాజెక్టుకు పునాది వేసింది గత కాంగ్రెస్ ప్రభుత్వమని, గోదావరి జలాలను ఉత్తర, దక్షిణ తెలంగాణకు అందించాలనే లక్ష్యంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టిందని వివరించారు. 38 వేల కోట్ల రూపాయలతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు, హైద్రాబాద్ జంట నగరాలకు తాగునీరు, పరిశ్రమలకు నీరు అందించే బహుళార్థక ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కూడ కేంద్ర ప్రభుత్వాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కోరిన విషయాన్ని గుర్తుచేశారు. కాని టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టు డిజైన్లు మార్చి, పేరు మార్చి, వేల కోట్లకు అంచనాలు పెంచి, రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేసి వేల కోట్ల అప్పును తెలంగాణ ప్రజల మీద మోపి ప్రభుత్వ పెద్దలు దోచుకుంటున్నారని ఆరపించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు మీద ఉన్న ఈ ప్రాజెక్టు పేరు మార్చి మోసం చేస్తుంటే, నాటి నుండి నేటి వరకు ప్రత్యక్ష సాక్షిగా అన్నీ తెలిసిన గవర్నర్ ఈ విధంగా మాట్లాడడం శోచనీయమన్నారు.

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల కోట్లు అప్పటికే వ్యయం చేసింది, జాతీయ ప్రాజెక్టు అయితే కొత్త రాష్ట్రం మీద ఒక్క పైసా భారం పడకుండా ప్రాజెక్టు ఇప్పటికే పూర్తి అయ్యేదని అరుణ తెలిపారు. పాలమూరు -రంగా రెడ్డి ప్రాజెక్టును ముందు పెట్టి, ప్రాణహిత నుంచి రంగారెడ్డి జిల్లా ఆయకట్టును తొలగించి కొత్త సమస్యలకు , వివాదాలకు తెరలేపారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను 81 వేల కోట్లకు పెంచి ఆంధ్ర కాంట్రాక్టర్లకు వేలాది కోట్లు దోచిపెట్టి కమిషన్లు దోచుకుంటున్నారన్నారు. భూ సేకరణలో రైతులను అణచివేసి అక్రమంగా ఆక్రమించారు. ఇలా అన్ని రకాల చట్ట, రాజ్యాంగ వ్యతిరేకంగా, రైతు, ప్రజా వ్యతిరేక పనులు చేస్తున్న కేసీఆర్ మీకు దేవుడిలా కనిపించారా..? అని గవర్నర్‌ను డికే అరుణ ప్రశ్నించారు. గవర్నర్ గారూ వారు కాళేశ్వర రావులు కాదు తెలంగాణ ను కాటేస్తున్న కాటేశ్వర రావులని, దయచేసి గ్రహించాలని, తెలంగాణను కాపాడాలని గవర్నర్‌ను కాంగ్రెస్‌పార్టీ తరపున కోరుతున్నానన్నారు.

స్విట్జర్‌ల్యాండ్‌లో టీఆర్ఎస్ పార్టీ శాఖ ఆవిర్భావం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: స్విజర్లాండ్ (దవోస్) పర్యటనలో ఉన్న మంత్రి కేటీ రామారావు ఆధ్వర్యంలో స్విట్జర్లాండ్‌లోని పలువురు ఎన్నారైలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. జ్యూరిచ్ నగరంలో జరిగిన పార్టీ ఆవిర్భావ సమావేశంలోమంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పటికే దేశ విదేశాల్లో పార్టీ శాఖలను కలిగి ఉన్నదని, తాజాగా స్విజర్లాండ్ పార్టీ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రపంచం నలుమూలల ఉన్న తెలంగాణ వారందరికీ చేరేందుకు దోహదం చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఎన్నారైలు బంగారు తెలంగాణ సాధనలో తమతో కలిసి ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇప్పటికే వివిధ దేశాల్లో టిఆర్ఎస్ పార్టీ శాఖల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిస్తున్న టీఆర్ఎస్ పార్టీ ఎన్నారై సమన్వయకర్త మహేష్ బిగల స్విజర్లాండ్ పార్టీ శాఖను ఏర్పాటు చేశారు. పదిమందితో అడ్‌హాక్ పార్టీ కమిటీని ఏర్పాటు చేశారు. త్వరలోనే పూర్తి స్థాయి టీఆర్ఎస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేస్తామని మహేశ్ తెలిపారు. ప్రస్తుతానికి శ్రీదర్ గందే, కిషోర్ తాటికొండ, అనిల్ జాల, అల్లు కృఎష్ణ రెడ్డి, పద్మజా రెడ్డి, పవన్ దుద్దిల, పాండు రంగారెడ్డి, రాజేందర్ బసెట్టి, ప్రవీణ్ గార్లపాటి, శైలేష్ అగర్వాల్ తో కూడిన తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శాఖ ఏర్పాటు కోసం డెన్మార్క్ నుంచి టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి శ్యామ్ ఆకుల ప్రత్యేకంగా కృషి చేశారని మహేష్ తెలిపారు. పార్టీ శాఖ ప్రారంభోత్సవ సమావేశంలో లండన్ నుండి అనిల్ కుర్మచలం, నవీన్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

పవన్ పర్యటన - టీఆర్ఎస్ కిం కర్తవ్యం?

- టీఆర్ఎస్‌తో దోస్తీ అంటున్న కాంగ్రెస్
- కోదండరాం, మందకృష్ణ పర్యటనను నో అనుమతి
- గతంలో మీరా కుమార్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- పవన్ పర్యటనకు అనుమతి ఇవ్వడంపై పార్టీల్లో చర్చ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తెలంగాణ పర్యటనతో రాజకీయ ముఖచిత్రం, రాజకీయ సమీకరణలు పూర్తిగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సోమవారం నాడు కొండగట్టు నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పవన్‌పై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పవన్ పర్యటనపై ఇప్పటి వరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. పవన్ పర్యటనపై టీఆర్ఎస్‌పార్టీ కింకర్తవ్యం ఎంటన్న దానిపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. టీజేఏసీ చైర్మెన్ కోదండరాం పర్యటనకు అనుమతి నిరాకరించిన, అలాగే మందకృష్ణమాదిక పర్యటన, దీక్షను అడ్డుకున్న సర్కార్ మూడు రోజులపాటు రాష్ట్రంలో పవన్‌కల్యాన్ పర్యటనకు అనుమతివ్వడంపై రాజకీయ పార్టీలలో వాడీ..వేడిగా చర్చకొనసాగుతున్నది. ఇప్పటి వరకు పవన్‌కల్యాణ్ పర్యటనపై అధికారపార్టీ ఏం మాట్లాడకపోయినా, ప్రతిపక్ష కాంగ్రెస్ మాత్రం పవన్ పర్యటనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పవన్ అధికారపార్టీకి కొమ్ము కాసేందుకే పర్యటన చేస్తున్నారని.. కేసీఆర్, పవన్ల మధ్య చీకటి ఒప్పందం జరిగిందని కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే!. పవన్ పర్యటనతో కరీంనగర్ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తెలంగాణలో ఉన్న పరిస్థితులపై, సమస్యలపై అధ్యయనం చేసేందుకే తాను పర్యటిస్తున్నానని పవన్ తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఇప్పటికే ఆయన అభిమానులు ఓ నోట్‌ను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఇటీవల సీఎం కేసీఆర్‌తో పవన్ భేటీ అయ్యారు. అనంతరం కేసీఆర్ పాలనను, రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరాను మెచ్చుకుంటూ పవన్ ప్రకటన చేశారు. అప్పటి నుంచి అధికారపార్టీ, పవన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయనే భావన టీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొందని పలువురు భావిస్తున్నారు. అందులోభాగంగానే పవన్ పర్యటనపై టీఆర్ఎస్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజకీయ పండితులు భావిస్తున్నారు. సోమవారంనాడు మంత్రులు కడియం శ్రీహరి, ఈటెల రాజేందర్ కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. జనసేనాని పర్యటనను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా... పవన్ పర్యటన పట్ల మంత్రులు మాత్రం స్పందించకపోవడం గమనార్హం. దీన్ని బట్టి పవన్ పర్యటనపై అధికార పార్టీ సమ్మతంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఉద్యమ సమయంలో తీవ్రస్థాయిలో : తెలంగాణ ఉద్యమ సమయంలో పవన్‌కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారు. అదే సమయంలో కేసీఆర్ తాట తీస్తానని హెచ్చరించారు కూడా. అప్పట్లో పవన్‌కళ్యాన్‌పై కూడా కేసీఆర్ విరుచుకుపడిన సందర్భాలూ ఉన్నాయి. ఇలా ఒకరిపై ఒకరు వ్యాఖ్యలు చేసుకున్నారు. మరీ ఇప్పుడు పవన్ పర్యటన ఇంత సానుకూలంగా జరగటం ఏమిటని ప్రతిపక్షం ప్రశ్నిస్తోంది. తెలంగాణ పొలిటికల్ రాజకీయ జేఏసీ చైర్మన్ కోదండరాంపై రాష్ట్రవాప్తంగా ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల నేరెళ్ల బాధితులను పరామర్శించేందుకు వచ్చిన మీరాకుమారి పర్యటనను కూడా ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంది. తెలంగాణ బిల్లును పార్లమెంట్ ప్రవేశపెట్టినప్పుడు మీరాకుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. తెలంగాణను ఇచ్చిన మీరాకుమారి పర్యటనపై ఆంక్షలు పెట్టిన ప్రభుత్వం... ఇప్పుడు పవన్‌కు రెడ్‌కార్పెట్ పరవటం ఏంటని ప్రతిపక్షం ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ మౌనం వెనుక కింకర్తవ్యం ఎంటని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జనవరి 2018
3

అభివృద్ధిని అడ్డుకోవడమే
కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్సీ కర్నె

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో జరిగే ప్రతి పనిని వ్యతిరేకించి అభివృద్ధిని అడ్డుకోవడమే కాంగ్రెస్‌కు పరమావధిగా మారిందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర గవర్నర్ కాళేశ్వరం పర్యటనలో ప్రభుత్వాన్ని పొగడడంపై కాంగ్రెస్ దివాళా కోరు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకాన్ని గవర్నర్ నరసింహన్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని స్పష్టంచేశారు. గవర్నర్ ప్రభుత్వాన్ని పొగిడితే కాంగ్రెస్‌కు కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. నరసింహన్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుంటే ఆ పార్టీ ఓర్వలేకపోతోందన్నారు. గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. గవర్నర్ నరసింహన్ పోలవరం అవకతవలపై కేంద్రానికి నివేదిక ఇస్తే ఏపీ కాంగ్రెస్ నేతలు పొగడుతున్నారని, మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం వారి ద్వంద ప్రమాణాలకు నిదర్శనమన్నారు. పవన్‌తో టీఆర్ఎస్‌కు రహస్య అవగాహన ఉందన్న పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. సీఎం కేసీఆర్‌తో పవన్‌కల్యాణ్ భేటీలో రాజకీయాలు చర్చించలేదని స్పష్టం చేశారు. పవన్‌కు టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు నచ్చితే అది ఆహ్వానించ దగ్గ పరిణామమేనన్నారు.

పది మంది అధికారులకు ఐఏఎస్ హోదా

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రానికి చెందిన 10 మంది అధికారులకు కేంద్రం ఐఏఎస్ (కన్‌ఫర్డ్) హోదా కల్పించింది. 10 మంది అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ సోమవారంనాడు ఉత్తర్వులు జారీచేసింది. ఐఏఎస్ హోదా కల్పించిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కొర్రలక్ష్మి, చిట్టెం లక్ష్మి, కే.ధర్మారెడ్డి, సీహెచ్ శివలింగయ్య, వి.వెంకటేశ్వర్లు, టి.వినయ్ కృష్ణారెడ్డి, ఎం. హనుమంతరావు, డి.అమోయ్ కుమార్, కే.హైమావతి, ఎం.హరితలున్నారు.

తెలంగాణలో పులులు, జంతు గణన ప్రారంభం

- సర్వేలో పాల్గొననున్న స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు
- 29 వరకు జంతు గణన కొనసాగుతుందన్న మంత్రి జోగు రామన్న



హైదరాబాద్: తెలంగాణలో పులులు, జంతు గణన ప్రారంభమైంది. కవ్వాల్ అభయారణ్యంలో పులుల గణనను మంత్రి జోగు రామన్న సోమవారం ప్రారంభించారు. ఈనెల 29వరకు జంతు గణన కొనసాగుతుంది. 3వేలకు పైగా అటవీ బీట్లలో జంతువులు, వృక్ష జాతులు, ఆవాసాల గుర్తింపు ప్రక్రియ జరిగింది. ప్రతి బీట్‌కు ఇద్దరు నుంచి ముగ్గురితో టీమ్‌ల ఏర్పాటు చేశారు. సర్వేలో జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. కాగా..కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే పులులు, జంతు జనగణన, ఆవాసాల గుర్తింపులో ..మేము సైతం అంటూ.. ఇంటర్ నుంచి రీసెర్చ్ స్కాలర్ చదువుతున్నవాళ్లు, సాఫ్ట్ వేర్ నుంచి వ్యాపారి దాకా, యువత నుంచి రిటైరైన సీనియర్ సిటిజన్ దాకా త్వరలో ప్రారంభమయ్యే పులుల జనగణనలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అటవీ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు అరణ్య భవన్ కు పెద్ద సంఖ్యలో వాలంటీర్లు తరలి వచ్చారు. అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని, జంతుజాలం లెక్కింపులో పాటించాల్సిన నియమాలు, అడవుల్లో చేయకూడని పనులు గురించి తెలుసుకున్నారు. తమ వృత్తి జీవతం నుంచి కొంత విరామం తీసుకుని అటవీ శాఖ చేపట్టిన బృహత్ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామంటున్నారు. సోమవారం నుంచి 29 మధ్య తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అడవుల్లో జరిగే సర్వేలో పాల్గొనేందుకు అవసరమైన విషయాలను అరణ్య భవన్ లో జరిగిన వర్క్ షాపులో తెలుసుకున్నారు. (వైల్డ్ లైఫ్) డాక్టర్ మనోరంజన్ బంజా, (ఐ టీ, పబ్లిసిటీ) పి. రఘువీర్, వైల్డ్ లైఫ్ ఏ. శంకరన్ అటవీశాఖ తరపున హాజరై వాలంటీర్లకు వివరాలు అందించారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ సర్వే దేశ వ్యాప్తంగా ఒకే సారి జరుగుతోందని, నాలుగేళ్ల కోసారి జరిగే ఈ సర్వే ఆధారంగా అడవులు, జంతుజాలం రక్షణపై కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని డాక్టర్ మనోరంజన్ భాంజా వివరించారు. జంతువుల జనగణన జరిగే విధానం, అడవుల్లో వ్యవహరించాల్సిన తీరుపై వైల్డ్ లైఫ్ నిపుణులు శంకరన్ వివరించారు. తెలంగాణ అడవుల్లో ఉన్న జంతువులు, అడుగులు, విసర్జితాల ఆధారంగా అవి ఏ జంతువులో గుర్తించటం, వాటిని వాలంటీర్లకు ముందే ఇచ్చిన ప్రొఫార్మాలో ఎలా నమోదు చేయాలన్న విషయాలను తెలిపారు. మొత్తం మూడు వేలకు పైగా ఉన్న అటవీ బీట్ ల్లో స్థానిక అధికారులు, సిబ్బదికి తోడుగా వాలంటీర్లను నియమించనున్నట్లు, జంతువుల జనగణనలో పాల్గొనే వాలంటీర్లు వాతావరణ సమతుల్యత, అడవుల భద్రతపై తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి రఘువీర్ తెలిపారు. ప్రతీ రోజు ఉదయం ఆరు నుంచి అడవుల పరిశీలన ప్రారంభమౌతుందని, మొదటి మూడు రోజులు మాంసాహార జంతువులు, ఆ తర్వాతి మూడు రోజులు శాఖాహార జంతువులు, వృక్ష జాతుల గుర్తింపు, నమోదు ప్రక్రియ ఉంటుందని అధికారులు వెల్లడించారు. అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా కేంద్రం తదుపరి దశలో దేశం మొత్తం మీద జంతువులు, అడవుల్లో వృక్ష జాతుల గణాంకాలను వెల్లడించటంతో పాటు, కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు.

ఇంధన పొదుపు పాటిస్తే సంస్థకు మరిన్ని లాభాలు : కిరణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆర్టీసీ డ్రైవర్లు ఇంధన పొదుపును పాటిస్తే సంస్థ లాభాలబాటలో పయనిస్తుందని టీఎస్ ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలే జి ప్రిన్సిపాల్ జిఆర్.కిరణ్ తెలిపారు. సోమవారం హకీంపేటలో డ్రైవర్లకు సంరక్షణ క్షత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డిపోల నుంచి హాజరైన డ్రైవర్లు ఎలా ఉత్తమ కేఎంపీఎల్ సాధించాలి అనే అంశాల మీద మాట్లాడారు. అనంతరం ముగ్గురు ఉత్తమ డ్రైవర్లను ఎంపిక చేశారు. దేవరకొండ డిపో డ్రైవర్ ఎస్ఎస్ పాషాకు ప్రథమ బహుమతి, మిర్యాలగూడ డిపో డ్రైవర్ శ్రీనుకు ద్వితీయ, కొల్లాపూర్ డిపోకు చెందిన జి.వెంకటయ్యకు తృతీయ బహుమతిని అందజేయనున్నట్లు కిరణ్ తెలిపారు.

కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌ను కలిసిన మంత్రి కామినేని



ఢిల్లీ,సూర్యబ్యూరో: కేంద్ర పర్యావరణ మంత్రి హర్షవర్ధన్‌ను ఏపీ మంత్రి కామినేని శ్రీనివాసరావు కలిశారు.సోమవారం ఈ సందర్భంగా కొల్లేరులో కాంటూరు తగ్గించే అంశాన్ని హర్షవర్దన్ కు కామినేని వివరించారు. సాంకేతిక అంశాలను పర్యాటక కార్యదర్శులకు వివరించాలని మంత్రి కామినేనికి కేంద్ర పర్యావరణ మంత్రి హర్షవర్దన్ సూచించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ కాంటూరు తగ్గింపు అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందన్నారు. 133 సొసైటీలు, పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. నిర్వాసితులకు భూములు ఇప్పించేందుకు సహకరించాలని కోరాననని, ఫిబవరిలో కైకలూరు అటపాకలో పెలికాన్ ఫెస్టివల్ జరుగుతుందని కామినేని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి : బుర్రా వెంకటేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథాకాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతీ, యువకులకు బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం సూచించారు. సోమవారం దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ లో నాయీ బ్రాహ్మణ యువతి, యువ కుల కు వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులను బుర్రా వెంకటేశం, ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, సంక్షేమ శాఖ కమిషనర్ అనిత రాజేంద్రలు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సైదా, చంద్ర శేఖర్, అలోక్ కుమార్, మల్లయ్య బట్టు లు పాల్గొన్నారు. శిక్షణ కు హాజరైన నాయీ బ్రాహ్మణ యువతి, యువకులకు శిక్షణ తరగతుల యొక్క ప్రధాన లక్ష్యం గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ నిరుద్యోగులైన నాయీ బ్రాహ్మణ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియొగం చేసుకోని అభివృద్ధి లోకి రావాలని పిలుపునిచ్చారు. నాయీ బ్రాహ్మణ వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కు 31 జిల్లాల నుంచి 650 యువతి యువకులను ఎంపిక చేశామన్నారు. మొదటి దశలో 160 మంది యువతి, యువకులకు మోడరన్ హెయిర్ స్టయిల్ మరియు బ్యూటీఫికేషన్ కోర్సుల్లో 15 రోజుల ఆధునిక శిక్షణను 6 అకాడమీ లలో తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మిగిలిన వారికి రెండవ, మూడవ దశలలో శిక్షణను ఇస్తామన్నారు. శిక్షణ తరగతులు పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్లు ను అందజేస్తామని వెంకటేశం తెలిపారు. ఆధునిక కాలంలో సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా నాయీ బ్రాహ్మణ యువత సాంకేతికంగా అభివృద్ధిలోకి వచ్చే విధంగా ఈ కోర్సులు రూపొందిం చమన్నారు. ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధి కి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బిసిల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాల రూపకల్పన ను చేస్తున్నామన్నారు. నాయీ బ్రాహ్మణ యువతీ, యువకులు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ ను వినియోగిం చుకోవాలని కోరారు.



సర్పంచ్ పరోక్ష ఎన్నికల విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం : ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సర్పంచ్ పరోక్ష ఎన్నికల విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, భూపేష్ సాగర్‌తో కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి గ్రామ సర్పంచ్ ఎన్నికల విధానాన్ని మార్చి పరోక్ష పద్దతిలో నిర్వహించాలనే ప్రతిపాదన సరి కాదని, గత ఎన్నికల మాదిరిగానే నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలోనూ సర్పంచ్‌ను పరోక్ష పద్దతిలో వార్డు సభ్యుల ద్వారా ఎన్నిక చేసేవారని, వార్డు మెంబర్లను డబ్బులు పెట్టి కొనడం, క్యాంపులు నిర్వహించడం, కిడ్నాపులు చేయడం లాంటి ఆరాచక, అక్రమ పద్దతులకు పాల్పడేవారని, దీంతో బీసీ సంక్షేమం సంఘం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టించి విజయం సాధించడం జరిగింది. పరోక్ష పద్దతిలో ఎన్నికలు జరిపితే ధనవంతులు, భూస్వాములే ఎన్నికవుతారని, గ్రామాల్లో సర్పంచ్ పదవికి పరోక్ష ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం సరికాదని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు రేపటానికి పగలు, విద్వేషాలు రగిలి కక్షలు, వివాదాలను ప్రోత్సహించడానికి తావిచ్చినట్లు అవుందని తెలిపారు. ప్రభుత్వ నూతన నిర్ణయం వల్ల వారు ఐదేళ్ల పాటు పదవిని కాపాడుకోవడానికే సమయం సరిపోతుందని, దీంతో అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల చట్ట సవరణ చేయడానికి నియమించిన ఉపసంఘం గ్రామాల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు.

మంద కృష్ణ, ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలి : ఎల్.రమణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేసీఆర్ నయాపెత్తందారి పోకడలతో ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని, చరిత్రలో ఎంతో మంది నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో తెలంగాణ పసుపు సైన్యం 2018 కేలండర్‌ను రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ సోషల్ మీడియాతను దుర్వినియోగ పరచడాన్ని అడ్డుకుని ప్రజలకు సోషల్ మీడియా ద్వారా వాస్తవాలను తెలిపి ప్రజలను చైతన్యం చేయాలని పసుపు సైన్యానికి సూచించారు. దళితులు గత 25ఏళ్లుగా వర్గీకరణ కోసం ఉద్యమం చేస్తున్నా ఎక్కడా అరెస్టులు చేయలేదన్నారు. మందకృష్ణ మాదిగను, ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని వెంటనే విడుదల చేయలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పురోభివృద్ధి కోసం పసుపు సైన్యం కృషి చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి బూర్గుబావి హన్మంతరావు, జయంత్, సరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జనవరి 2018
4
సంపాదకీయం
editpage@suryaa.com

“ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఏపి- ఆప్) రాజకీయంగా భారీ సవాల్‌ను ఎదుర్కొంటున్నది. లాభసాటి పదవులు నిర్వహిస్తున్నందుకు ఇరవై మంది ఆప్ శాసనసభ్యులను అనర్హులను చేయాలన్న ఎన్నికల కమిషన్ సిఫారసుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. తమ శాసనసభ్యులను అనర్హులను చేయడాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఆక్షేపిస్తూ ఒక వాదనను తెరపైకి తెచ్చింది. రాజస్థాన్, కర్నాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలలో శాసనసభలలో కూడా పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్నారని, వారిని అనర్హులుగా ప్రకటించలేదని పార్టీ వాదిస్తోంది. ఈ చర్య రాజకీయ దురుద్దేశంతో కూడు కున్న దని ఆప్ ఆరోపిస్తున్న విషయాన్ని అలా ఉంచితే ఇసి నిర్ణయం చట్టబద్ధమై నదేనా అన్నది తేలవలసి ఉంది. ఆప్ ఎంఎల్ఏలు నిర్వహిస్తున్న పార్లమెంటరీ కార్యదర్శి పదవి ‘లాభసాటి పదవి’యేనా అన్న అంశంపై న్యాయస్థానాలు తీర్పు ఇవ్వవలసి ఉంటుంది. సహజ న్యాయ సూత్రం ఉల్లంఘన ఏదైనా జరిగిందా అనేది కూడా న్యాయస్థానాలు పరిశీలించవచ్చు. పార్లమెంటరీ కార్యదర్శులు ఎటువంటి పారితోషికానికి గాని, భత్యాలకు గాని అర్హులు కాబోరని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ సదరు పదవి లాభసాటి పదవేనా అన్నదే కీలక ప్రశ్న. అధికార వినియోగం కోసం ప్రభుత్వ రవాణాను, ఆయా మంత్రిత్వశాఖల కార్యాలయాలను ఉపయోగించుకోవడానికి మాత్రమే వారిని అనుమతించారు. ఎన్నికల కమిషన్ అది లాభసాటి పదవేనని నిర్ధారించింది. కమిషన్ సిఫారసుకు అనుగుణంగా రాష్ట్రపతి చర్య తీసుకున్నారు.”

ఆప్ ముంగిట భారీ సవాల్

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఏపి- ఆప్) రాజకీయంగా భారీ సవాల్‌ను ఎదుర్కొంటున్నది. లాభసాటి పదవులు నిర్వహిస్తున్నందుకు ఇరవై మంది ఆప్ శాసనసభ్యులను అనర్హులను చేయాలన్న ఎన్నికల కమిషన్ సిఫారసుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. ఆ మేరకు ఒక ఉత్తర్వు కూడా విడుదల అయింది. కాగా, పార్లమెంటరీ కార్యదర్శి పదవి లాభసాటి పదవి అయినందున సదరు పదవులు నిర్వహిస్తుండడం ద్వారా ఆ ఎంఎల్ఏలు అనర్హులయ్యారని అంటూ ఒక న్యాయవాది దాఖలు చేసిన ఫిర్యాదుపై ఎన్నికల కమిషన్ విచారణ జరిపింది. ఎన్నికల కమిషన్ సిఫారసు పర్యవసానంగా అనర్హులుగా మారిన ఆప్ శాసనసభ్యులలో ఆరుగురు వెంటనే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనితో హైకోర్టు నిర్ణయంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వారి పిటిషన్ సోమవారం హైకోర్టు విచారణకు వచ్చింది. కాని ఆప్ ఎంఎల్ఏల అనర్హతపై రాష్ట్రపతి ఉత్తర్వు ఇప్పటికే వెలువడినందున వారి పిటిషన్ నిరర్థకమైందని హైకోర్టు న్యాయమూర్తి సోమవారం పేర్కొన్నారు. దీనితో ఆ ఎంఎల్ఏలు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవలసి వచ్చింది. తమ పిటిషన్‌ను సవరించి మరొకసారి హైకోర్టులో దాఖలు చేయనున్నట్లు ఆప్ ప్రకటించింది. ఇప్పుడు ఆప్ తాజా పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయం ఏమిటో వేచి చూడవలసి ఉంటుంది. వాస్తవానికి ఆప్ ప్రభుత్వం 21 మంది ఎంఎల్ఎలను పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించింది. వారిలో ఒకరు ఆ పదవికి రాజీనామా చేసి ఇటీవల పంజాబ్ శాసనసభ ఎన్నికలలో ఆప్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అయితే, ఇరవై మంది ఎంఎల్ఎలను అనర్హులుగా ప్రకటించడం వల్ల ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వానికి ఎదురయ్యే పెను ముప్పు ఏమీ లేదు. ఎందుకంటే 2015 ఫిబ్రవరిలో జరిగిన శాసనసభ ఎన్నికలలో మొత్తం 70 స్థానాలకు గాను ఆప్ ఏకంగా 67 స్థానాలను కైవసం చేసుకున్నది. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోగా భారతీయ జనతా పార్టీ ముచ్చటగా మూడు సీట్లతో సరిపెట్టు కోవలసి వచ్చిన విషయం విదితమే. అయితే, ఎంఎల్ఏలు అనర్హులు అయిన 20 స్థానాలకు ఉప ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అవి ఆప్ ప్రభుత్వ పని తీరుకు మినీ రెఫరెండం కాగలవు. కాక పోతే ఆప్ ప్రభుత్వ పని తీరు ఇప్పటి వరకు అధ్వానంగానే ఉండ నాలి. ఇది ఇలా ఉండగా, తమ శాసనసభ్యులను అనర్హులను చేయడాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఆక్షేపిస్తూ ఒక వాదనను తెరపైకి తెచ్చింది. రాజస్థాన్, కర్నాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలలో శాసనసభలలో కూడా పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్నారని, వారిని అనర్హులుగా ప్రకటించలేదని పార్టీ వాదిస్తోంది. అయితే, తెలంగాణలో పార్లమెంటరీ కార్యదర్శుల నియామకాన్ని హైకోర్టు కొట్టివేసిన సంగతి ఆప్‌కు తెలిసి ఉండకపోవచ్చు. అందుకే ఆ రాష్ట్రం ప్రస్తావన కూడా పార్టీ తెచ్చి ఉండాలి. అయితే, ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వాలు పార్లమెంటరీ కార్యదర్శులను కొనసాగిస్తున్నాయంటే అవి బేఖాతరు చేస్తున్నాయనుకోవాలి. కాకపోతే చట్టం ప్రకారం వాటి వాదన సుస్పష్టంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఆయా రాష్ట్రాలలో లాభసాటి పదవుల పరిధిలో నుంచి సదరు పదవి నిర్వచనాన్ని తొలగించారు. ఆప్ విషయంలో ముఖ్యమంత్రి ఆ నియామకాలను 2015 మార్చిలో జరిపారు. ఆ తరువాత 1997 నాటి ఢిల్లీ శాసనసభ సభ్యుల (అనర్హత తొలగింపు) చట్టాన్ని 2016లో సవరించడం ద్వారా ఆ నియామకాలకు మినహాయింపు ఇచ్చేందుకు ప్రయ త్నించారు. 2016లో ఆ బిల్లును అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తోసిపు చ్చారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోద ముద్ర లేదనే కారణంపై ఆ నియా మకాలను 2016లో ఢిల్లీ హైకోర్టు కొట్టి వేసింది. అది ఆప్ సమస్యే. అంతే కాదు. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ వంటి పార్టీలకు భిన్నంగా తాను వ్యవహరిస్తున్నానంటూ చేస్తున్న వాదనకు ఆప్ స్వయంగా గండి కొట్టుకుంది. ఆప్ మరొక సమస్యతో కూడా సతమతం అవుతోంది. పార్టీని అంతర్గత వైమనస్యాలు పట్టి కుదుపుతున్నా యి. పార్టీ సభ్యులు కాని వారికి రాజ్యసభ టిక్కెట్లు ఇవ్వడంతో ఆప్‌లో సీనియర్ నేతలు అనేక మంది ఇప్పటికే మింగలేని కక్కలేని దుస్థితిలో ఉన్నా రు. శాసనసభ్యుల జీతాలను ఏకంగా 400 శాతం మేర పెంచడం నుంచి రాజ్యస భకు అభ్యర్థుల ఎంపిక, లాభసాటి పదవులపై తన వైఖరి వరకు ఆప్ నైతికత దారుణంగా దెబ్బ తిన్నది. దేశంలో రాజకీయాల తీరు తెన్నులను మార్చివేయాలన్న బృహత్ ఆశయాల నుంచి తాము ఏవిధంగా మళ్లిందీ ఆప్ ఆత్మావలోకనం చేసుకుంటే పార్టీకే మేలు చేస్తుంది. ఇది ఇలా ఉండగా, అసలు ఆప్ ఎంఎల్ఎల అనర్హత కోసం రాష్ట్రపతికి ఎన్నికల కమిషన్ ఇచ్చిన సలహా చట్టబద్ధమైనదేనా అనే ప్రశ్నకు కూడా తావు ఇస్తోంది. రాజకీయ కోణంలో కూడా పక్షపాతంగా వ్యవహరించారనే ఆరోపణలకు ఆస్కారం ఇస్తోంది. తమ వాదన వినిపించేందుకు ఇసి అవకాశం ఇవ్వలేదని, రాజకీయ దురుద్దేశంతోనే ఈ చర్య తీసుకున్నారని పార్టీ ఆరోపిస్తోంది. పైగా ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకున్న సమయాన్ని కూడా పార్టీ ప్రశ్నించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎకె జోతి పదవీ విరమణ చేయనున్న తరుణంలో ఈ సిఫారసు చేశారని పార్టీ ఆరోపించింది. ఈ చర్య రాజకీయ దురుద్దేశంతో కూడు కున్న దని ఆప్ ఆరోపిస్తున్న విషయాన్ని అలా ఉంచితే ఇసి నిర్ణయం చట్టబద్ధమై నదేనా అన్నది తేలవలసి ఉంది. ఆప్ ఎంఎల్ఏలు నిర్వహిస్తున్న పార్లమెంటరీ కార్యదర్శి పదవి ‘లాభసాటి పదవి’యేనా అన్న అంశంపై న్యాయస్థానాలు తీర్పు ఇవ్వవలసి ఉంటుంది. సహజ న్యాయ సూత్రం ఉల్లంఘన ఏదైనా జరిగిందా అనేది కూడా న్యాయస్థానాలు పరిశీలించవచ్చు. పార్లమెంటరీ కార్యదర్శులు ఎటువంటి పారితోషికానికి గాని, భత్యాలకు గాని అర్హులు కాబోరని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ సదరు పదవి లాభసాటి పదవేనా అన్నదే కీలక ప్రశ్న. అధికార వినియోగం కోసం ప్రభుత్వ రవాణాను, ఆయా మంత్రిత్వశాఖల కార్యాలయాలను ఉపయోగించుకోవడానికి మాత్రమే వారిని అనుమతించారు. ఎన్నికల కమిషన్ అది లాభసాటి పదవేనని నిర్ధారించింది.

కమలం వైపు అడుగులేస్తున్న జగన్

సెంట్రల్ డెస్క్ - సూర్య- హైదరాబాద్

- ఏపికి ప్రత్యేక హోదా ఇస్తే పొత్తుకు సిద్ధమని సంకేతాలు
- జగన్ ప్రకటనతో డోలాయమానంలో తెలుగుదేశం
- అటు జనసేన పవన్‌కీ చెక్ చెప్పేందుకు ప్రయత్నం
- ఇప్పటికే పలుదఫాలుగా బిజెపి నేలతో చర్చలు
- త్వరలో ఇరు పార్టీల నుంచి స్పష్టమైన సంకేతాలకు ఛాన్స్



ఎన్‌డిఏ ప్రభుత్వం ఎపికి ప్రత్యేకహోదా ఇస్తే 2019 ఎన్నికల్లో బిజెపితో కలిసి వెళ్తానని తాజాగా వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో రాజకీయవర్గాలలో సర్వత్రా చర్చ నడుస్తోంది. సిఎం చంద్రబాబునాయుడు అధికారం కోసం ప్రధాని మోడీని, ప్రజలను మోసగించాడని, వచ్చే ఎన్నికలలో చంద్రబాబే ప్రధాన టార్గెట్‌గా ఎత్తుగడలు ఉంటాయన్నారు. కటిన్నర శాతం ఓట్లతో బాబు అధికారంలోకొచ్చి అసత్య హామీలతో ఆంధ్రా ప్రజలను మోసం చేశారన్నారు. తనపై కాంగ్రెస్, టిడిపి పెట్టిన కేసులను ఎప్పటికీ మరచిపోనన్నారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు గౌరవనీయ వ్యక్తిగానే ఉన్నా కాంగ్రెస్‌ను వీడిన తర్వాత తనపై కేసులు నమోదు చేశారని చెప్పారు. పార్లమెంటులో ప్రత్యేకహోదాపై ఇచ్చిన హామీని బిజెపి నెరవేరిస్తే ఏ ఇతర ఆలోచన లేకుండా బిజెపితో కలిసి ఎన్నికలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని ఇటివి ఛానల్కి ఇచ్చని ఇంటర్వ్యూలో ఆయన చెప్పడం చూస్తుంటే ఖచ్చితంగా ఆయన అడుగులు బిజెపి వైపు పడుతున్నట్లు కనిపిస్తున్నట్లు కనిపిస్తోందని రాజకీయ వర్గాలు చెపుతున్నాయి.

ఇప్పటికీ ఫిరాయింపులు, పోలవరం, ప్రత్యేకహోదా, పాదయాత్ర... ఇలాంటి అంశాల చుట్టూనే తిరిగాయి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు తిరుగుతున్నాయి. విభజన జరిగి మూడు సంవత్సరాలు, సార్వత్రిక ఎన్నికల తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడి మూడు సంవత్సరాలు.. గడిచిపోయినా, విభజన- 2014 ఎన్నికల సంబంధిత అంశాలే రాష్ట్రాన్ని హీటెక్కించాయి. నాటి ఎన్నికల హామీల అమలు చర్చలోనే ఉంది. ప్రత్యేకించి ప్రత్యేకహోదా అంశం, రుణమాఫీల గొడవ సామాన్య ప్రజానీకాన్ని ప్రభావితం చేశాయి. ఇక చంద్రబాబు ప్రభుత్వం అమరావతి డ్రీమ్స్ ను కొనసాగిస్తూనే ఉంది. డిజైన్లపై బోలెడంత కసరత్తు సాగుతూనే ఉంది. ఈ ఏడాదిలో కూడా అమరావతికి సంబంధించిన డిజైన్లు ఏవీ ఒక కొలిక్కిరాలేదు. బాబు ప్రభుత్వం మాత్రం అమరావతి అద్భుతం కాబోతోందన్న ప్రచారాన్ని కొనసాగిస్తోంది. 2030, 2050 నాటి అంచనాలను చెబుతూ బాబు బండి నడిపిస్తున్నారు.మరోవైపు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఫిరాయింపులు ఉక్కిరిబిక్కిరి చేశాయి. గత ఏడాది మొదలైన ఫిరాయింపుల పరంపర, ఈ ఏడాది ఆసాంతం కొనసాగింది. నంద్యాల ఉప ఎన్నిక ఫలితం కూడా వైసీపీని నిరుత్సాహ పరిచింది. ఫిరాయింపులను లెక్క చేయని జగన్.. పాదయాత్రను నమ్ముకున్నారు. వచ్చే ఎన్నికల్లో నెగ్గడమే లక్ష్యంగా పాదయాత్ర అనే తన అంతిమ అస్త్రాన్ని జగన్ సంధించేశారిప్పటికే.

ఇక ఏడాదిలో మూడు విరామాల్లో వచ్చి వెళ్లారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఇలా విరామాల్లో వచ్చి వెళ్లి ఉనికిని చాటుకున్న పవన్ కల్యాణ్, తన పార్టీ నిర్మాణంపై మాత్రం ఈ ఏడాదిలో స్వల్పమైన కసరత్తు మాత్రమే చేశారు. ఏడాదిలోని చివరి నెలలో చేపట్టిన మీటింగులతో పవన్.. జగన్ పై తన వ్యతిరేకతను, బాబుకు తన మద్దతును కొనసాగించారనే అనుకోవాల్సి వస్తోంది.ఈ రాజకీయాల మధ్యన.. సామాన్య జనజీవనంలో మాత్రం పెద్దగా మార్పు లేదు. రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరడం లేదు, ప్రత్యేక హోదా రాలేదు, నిరుద్యోగుల కోసం ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లూ స్వల్పమే, ప్రభుత్వాసుపత్రుల్లో సేవలు మెరుగుపడింది లేదు, విద్య కోసం ప్రైవేట్ బాట తప్పలేదు, రైతుల కష్టాలూ తీరలేదు. సామాన్య జనజీవనం మారిపోయేలా ఎలాంటి అద్భుతాలూ జరగలేదు. ఉన్నంతలో వర్షాలు బాగా రావడం, ప్రాజెక్టులకు జలకళ సంతరించడం.. కొంత ఊరట. అయితే అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు మాత్రం వ్యవసాయ రంగాన్ని కొంత వరకూ దెబ్బతీశాంమని అయిన్నపటికీ చంద్రబాబు పట్టించుకోలేదన్నది జనగ్ ప్రధాన ఆరోపన.

తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని నిరుపేదలకు పలు విడతలుగా 12 లక్షల ఎకరాలను భూ పంపిణీ చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే భూ పంపిణీ అనే మాటనే మరిచిపోయారన్నారు. తమ పార్టీకి అధికారం కట్టబెడితే ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి, రుణాలు, పంట బీమా సౌకర్యాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్క దారి పట్టించకుండా దళితవాడల అభివృద్ధికే కేటాయిస్తానని చెప్పడంతో ఆయన రైతన్నల వైపు దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది.

వాస్తవానికి 2019 ఎన్నికల్లో బిజెపితో వైసిపి కలిసి పోటీ చేసేందుకు ఎంతో కాలంగా ప్రచారం జరుగుతోంది. లేకుంటే ఎన్నికల తర్వాత బిజెపితో జత కడుతుందపి. ఈ కారణంగానే ప్రధాని మోడీ నుంచి వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి పిలువు రావడం.. ఎన్డీయే అభ్యర్థికి రాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ మద్దతు ప్రకటించడంతో రాష్ట్రంలో ఏ ఇద్దరు కలిసినా ఇదే చర్చ జరుగుతోంది కూడా .

ఈక్రమంలోనే స్థానిక బిజెపి నేతలు కూడా ఈ సహవాసానికి మద్దతు ఇచ్చేలా ప్రకటనలు గుప్పించారు. ’ప్రధాని మోడీని రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష నేత జగన్ కలిస్తే మీరెందుకు కంగారు పడుతున్నారు. 2014 ఎన్నికల్లో టిడిపికి వైసిపికి మధ్య 5 లక్షల ఓట్లు మాత్రమే తేడా అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అయినా టిడిపి నేతలు చేస్తున్న విమర్శలు వారి వ్యక్తిగతమా? లేక ఆ పార్టీ అధిష్టానం చేయిస్తుందా? అన్నది వెల్లడించాలి’ అంటూ విష్ణుకుమార్ రాజులాంటి నేతల ఏప్రకటించారంటే పొత్తులకు ఏస్థాయిలో తెరలేపింది అర్థం చేసుకోవచ్చు.

ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న చంద్రబాబు ప్రత్యేక హోదాకోసం కేంద్రాన్ని నిలదీయలేక తాకట్టు పెట్టారంటూ విమర్శలు గుప్పించిన వైసిపి.. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయేకు మద్దతు ప్రకటించింది. దాన్నుంచి తప్పించుకునేందుకు వైసిపి కూడా టిడిపి తరహా పిల్లిమొగ్గలు వేస్తోంది. ప్రత్యేకహోదా, భూ సేకరణ బిల్లు విషయాల్లో తప్ప మిగిలిన అన్ని అంశాల్లోనూ బిజెపికి మద్దతిచ్చామంటూ సమర్థించుకుంటోంది. టిడిపి తరుచుగా ఉపయోగించే తల్లి కాంగ్రెస్.. పిల్ల కాంగ్రెస్ విమర్శల నుండి మాత్రం వైసిపి బయటపడుతుంది. అయితే మతతత్వ బిజెపితో జట్టుకడితే దాని ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ఆ పార్టీకి మద్దతుగా నిలిచిన ముస్లిం, క్రిస్టియన్, గిరిజన, దళితులు బిజెపితో చెలిమిని అంగీకరిస్తారా? అన్న ప్రశ్న తలెత్తోంది. వీటన్నింటినీ పరిగణించి రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతివ్వడం వరకే పరిమితమవుతుందా? లేక ఎవరేమనుకున్నా ఫర్వాలేదు.. సిబిఐ, ఈడి కేసుల నుంచి ఉపశమనం పొందేందుకు, పార్టీ ఫిరాయింపులు వంటి టిడిపి అప్రజాస్వామిక చర్యల నుండి తప్పించుకోవాలంటే కేంద్రం సహకారం అవసరమే అన్న స్టాండ్‌ను తీసుకంటుందా? వేచి చూడాల్సిందే.

అయితే తాము కొత్త స్నేహితులగురించి ఆంధ్రాలో వెతుకుతున్నట్లు వస్తున్న వార్తలను తాము ఖండిస్తున్నట్లు అమిత్ షా ఖండిస్తునే తెలంగాణలో మాత్రం ఒంటరిగానే పోరాడుతామని తేల్చి చెప్పారంటే తెలుగుదేశాన్ని వదులుకోవటమే నన్నది వాస్తవం. కొన్ని పార్టీలే కాదు దేశం మొత్తం బిజెపితో టచ్‌లో ఉందని ఆయన పేర్కొనటంతో అంతా ఖచ్చితంగా వైసిపి ఆ బాటలో ఉందన్న భావనకు తగ్గట్టే జగన్ ఈ రోజు స్పందన ఉంది. ఎన్డీయే నుంచి టిడిపిని తప్పించి, తాను బిజెపితో పొత్తుతో ముందుకు వెళ్లాలని జగన్ ఉబలాటపడుతున్నట్లు టిడిపి చాలా రోజులుగా విమర్శలు చేస్తోన్న విషయం తెలిసిందే. జగన్ తీరు కూడా అలాగే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు జగన్‌కు షాక్ అని చెప్పవచ్చు. అలాగే వైసిపి ప్రయత్నాలకు ఇక చెక్ పడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబుకు ఊరట కలిగించే విషయం.

నిజానికి వైసిపితో పొత్తు విషయంలోను ఏపీ బిజెపి నేతల మాటల్లో మార్పు కనిపిస్తున్నట్లుగా ఉంది. వైసిపితో పొత్తు ప్రసక్తే లేదని మాజీ కేంద్రమంత్రి, బిజెపి నేత పురంధేశ్వరి చెప్పారు. అయితే, సోము వీర్రాజు మాత్రం తన మాటల దాడిని కొనసాగిస్తున్నారు.

అయితే ఏపీలో పాదయాత్రతో బిజీగా ఉన్న జగన్ ఇటీవల 900 కిమీ యాత్రని పూర్తి చేసిన సందర్భంగా వైసిపి, బిజెపితో కలసి పోటీకి దిగేందుకు సిద్దమేనని ప్రకటించడం సర్వత్రా చర్చకు దారి తీసింది.ఈ ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో కూడా రాజకీయ వాతావరణం వేడిక్కినట్లు కనిపిస్తోంది. నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా భేటీ అయిన జగన్ రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కి మద్దత్తు ఇచ్చారు. దీనిపై టిడిపి భగ్గుమంది. జగన్ మోడీతో రాజీ కుదుర్చుకున్నారని ఆరోపించింది. ఆ సమయంలో ఏపీ బిజెపి నేతలు జగన్ కు అండగా నిలిచారు.

దీనితో జగన్, బిజెపి మధ్య పొత్తు ఆలోచనలు చిగురిస్తునట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. బిజెపి వైసిపి పొత్తు దిశగా జాతీయ మీడియాతో జరిగిన ఇంటర్వ్యూ లో జగన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. బిజెపి ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే మరో ఆలోచన లేకుండా వారితో కలసి ఎన్నికలకు వెళతామని అన్నారు. అంటే జగన్ మనసులో బిజెపి పొత్తు ఆలోచనలు ఉన్నట్లు స్పష్టం అయిపోయింది. బిజెపి వైపు నుంచి సానుకూల స్పందన వస్తే టీడీపీకి షాక్ తగలడం ఖాయం అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు.

మూడు రాష్ట్రాలపై కన్నేసిన కమలనాధులు

సత్య ఎంవిఎస్, 833011972

- మరోమారు గెలుస్తామన్న ధీమాలో మాణిక్ సర్కార్
- త్రిపురలో తమకు ఎదురే ఉండదంటున్న కమ్యూనిస్టులు
- నాగాలాండ్ కైవసానికి ఉవ్విళ్లూరుతున్న కమలనాధులు
- మేఘాలయ కోసం ఎన్‌డిఏ పక్షాలతో బిజెపి యత్నాలు
- రంగంలోకి దిగిన రామ్ మాధవ్, భాగస్వాములతో చర్చలు



(నిన్నటి తరువాయి)

గడచిన 4 సంవత్సరాలలో స్థూల జాతీయ ఉత్పత్తిలో తలసరి ఆదాయం సంవత్సరానికి 5 శాతంగా వుంటే, త్రిపురలో రాష్ట్ర జాతీయ ఉత్పత్తిలో తలసరి ఆదాయ వృద్ధి రేటు సంవత్సరానికి 9 శాతం నుండి 10 శాతానికి పెరిగింది. గడచిన ఐదారు సంవత్సరాలుగా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఏ) అమలు చేయడంలో దేశంలోకెల్లా త్రిపుర ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కాలంలో...దేశ వ్యాప్తంగా ఈ చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి సగటున కల్పించిన పని దినాలు 40 నుండి 50 వరకు వున్నాయి. దీనికి తోడు దేశంలోనే అత్యంత నిరాడంబరుడైన ముఖ్యమంత్రిగా పేరు పొంది, నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచిన త్రిపుర సిఎం మాణిక్ సర్కార్, తన క్రమశిక్షణను, సిఎంగా తన ప్రత్యేకతనూ ఎప్పటికప్పుడు చాటుకుంటునే ఉన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ’దటీజ్ మాణిక్ సర్కార్’ అంటూ గర్వపడ్డతుందనటంలో సందేహం లేదు. ప్రజా పోరాటాలలో అది ఏరాష్ట్రమైనా తను ముందే ఉంటారాయన. పెద్ద నోట్ల రద్దు విషయంలో ముందస్తు జాగ్రత్తలు లేకుండా అమలులోకి తేవటం వల్ల పేదలు పడిన తీవ్ర ఇబ్బందును గుర్తించి నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలను డిజిటల్ రూపంలోకి తెచ్చేందుకు అవసరమైన సూచనలు చేసే ఐదుగురు సిఎంల బృందంలో తాను ఉండబోనని ఆయన తేల్చి చెప్పారు. అందుకే తమను ప్రజలు మరోమారు గెలిపిస్తారన్న ధీమాలో ఉన్నారయన. అయితే ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి పార్టీకి అంత పట్టులేకపోయినా.. ఇటీవల అసోంలో విజయం సాధించిన విషయాన్ని మరువ కూడదని, త్రిపురలోని మాణిక్ సర్కార్ ప్రభుత్వంపై నమ్మకం ఉందని అంతా చెప్పినా, కొంత అనిశ్చితి ఉండటంతో దానిని సహజంగానే తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధమవుతున్నారు కమలనాథులు. ఇప్పటికే డిసెంబర్ మొదటి వారంలో ఈశాన్యంలో పర్యటించిన ప్రధాని మోదీ.. పెద్ద ఎత్తున అభివృద్ధిపనులను ఆరంభించి, ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. త్రిపురలో అప్రతిహతంగా కొనసాగుతోన్న సీపీఎంను నిలువరించాలని పావులు కదువుతు ముందుకు సాగుతోంది కమలం పార్టీ.

ఇక నాగాలాండ్‌లో గత ఏడాది స్థానిక సంస్థలో రిజర్వేషన్ల విషయంలో అంతర్గత సంక్షోభానికి గురైపడి లేస్తూ, ముందుకు సోగుతోంది టీఆర్ జెలియాంగ్ సారథ్యంలోని టీపీఎఫ్ ప్రభుత్వం. సిఎం జెలియాంగ్ మద్దతుదారులకు, అసమ్మతి నాయకుడు షురోజెలీ మద్దతుదారులకు మధ్య డిసెంబర్‌లో ఒప్పందం జరిగినప్పటికీ, లోలోపల వారి మధ్య వైరుధ్యాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అధికార పక్షంలోని ఈ గందరగోళం నుంచి లబ్ధిపొందాలని ప్రతిపక్ష బీజేపీ ప్రయత్నిస్తోంది. ఎన్నికలు బహిష్కరణకు పిలువు ఇచ్చిన నాగా ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్, నాగా అనే అత్యున్నత నాగా ఆదివాసీ సంస్థలు ఈ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. మేఘాలయ, త్రిపురా, నాగాలాండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న దరిమిలా అన్ని పార్టీల కంటే ముందే ప్రచార పర్వానికి తెరలేపింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా మేఘాలయలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

మరోవైపు మేఘాలయలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయితే ఇటీవల ఆ పార్టీకి చెందిన అయిదుగురు ఎమ్మెల్యేల సహా మొత్తం 8మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసేశారు. వీరు భాజపాలో కాకుండా నేషనల్ పీపుల్స్ పార్టీలో చేరుతున్నారు. అయితే ఆ పార్టీ భాజపా సారథ్యంలోని ఎన్డీయే భాగస్వామి కావడం గమనార్హం. ఏకంగా అయిదుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసినా 9మంది ఇండిపెండెంట్ల మద్దతుతో కాంగ్రెస్ సర్కారు నెట్టుకొస్తోంది. అయితే దీని సంకేతాలు.. ప్రజల్లో కాంగ్రెస్‌పై చెడు ఇమేజిని కలిగిస్తా యని చెప్పక తప్పదు.

ఈశాన్య రాష్ట్రాలపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టిన బిజెపి మేఘాలయలో అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. బిజెపి తరవున ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఇంఛార్జ్ రాం మాధవ్ రంగంలోకి దిగి కాంగ్రెసేతర పార్టీలతో సంప్రదింపులు జరువుతున్నారు. ఈ సారి మేఘాలయలో బిజెపిని అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, కీలక నేతలను పెద్ద ఎత్తున స్వాగతిస్తూ బిజెపిని బలోపేతం చేస్తూ, ఈ క్రమంలోనే తన ఉనికే లేక పోయినా, ఎన్డీఏ కూటమిలో భాగస్వామి నేషనల్ పీపుల్స్ పార్టీ సహకారంతో కాంగ్రెస్ ముక్త్ భారత్ దిశగా మరో రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీని గద్దె దించేందుకు బీజేపీ గట్టిగా పావులు కదువుతోంది. ఆ రాష్ట్రంలోనూ పాగా వే సేందుకు ప్రయత్నించవచ్చు. ఈశాన్య ఎన్నికలు దేశవ్యాప్త సాధారణ రాజకీయ వాతావరణంపై గణనీయమైన ప్రభావం వేయలేకపోయినా, జాతీయ పార్టీల ఎన్నికల వ్యూహాల ధోరణులను పసిగట్టేందుకు ఉపకరిస్తాయి.

ఈ మూడు రాష్ట్రాల్లో సింగిల్ డిజిట్ కే పరిమితమైన కమలనాధులు ఈసారి కనీసం మేఘాలయను తన వశం చేసుకోవాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారు. మోడీ ప్రభావంతో ఈ మూడు రాష్ట్రాల ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా వ్యక్తమవుతోంది. మరోవైపు కాంగ్రెస్ కూడా తమకు పట్టున్న మేఘాలయను మళ్లీ చేజిక్కించుకోవాలని చూస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలు పార్టీని వీడి వెళ్లారు. దీంతో రాహుల్ ప్రత్యేకంగా మేఘాలయ నేతలతో సమావేశమై నష్ట నివారణ చర్యలు చేపట్టారు. మొత్తం మీద మూడు రాష్ట్రాలకు జరుగుతున్న ఎన్నికల్లో రెండింటిని కైవసం చేసుకోవాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పట్టుదలతో ఉన్నాయి త్రిపుర శాసనసభ ఎన్నికలు ఫిబ్రవరి 18 జరిగితే, మేఘాలయ, నాగాలాండ్ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మార్చి మూడోతేదీన జరుగుతుంది. మేఘాలయ శాసనసభ పదవీకాలం మార్చి 6న, నాగాలాండ్ అసెంబ్లీ మార్చి 13న, త్రిపుర శాసనసభ పదవీకాలం మార్చి 14న ముగుస్తాయి. ఇక మేఘాలయ(కాంగ్రెస్ ప్రభుత్వం), త్రిపుర(సీపీఎం), మిజోరం (కాంగ్రెస్)లను కూడా కైవసం చేసుకుంటే ఈశాన్యంలో ఎనిమిదికి ఎనిమిది రాష్ట్రాలూ బీజేపీ ఖాతాలోకి చేరతాయి. మిజోరం అసెంబ్లీకి ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి.

చరిత్రలో ఈరోజు

జనవరి 23

1565: తళ్లికోట యుద్ధము
1950: ఇజ్రాయిల్ పార్లమెంటు నెస్సెట్ జెరూసలేంను తమ రాజధాని నగరంగా ప్రకటించింది.
1977: ’జనసంఘ్’, ’భారతీయ లోక్‌దళ్’, కాంగ్రెస్ (ఓ), ’స్వతంత్ర పార్టీ’, ’సోషలిస్టు పార్టీ’లు కలిసి ’జనతాపార్టీ’గా ఏర్పడ్డాయి.
1897: సుభాష్ చంద్రబోస్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు జననం.
1926: బాల్ థాకరే, శివసేన పార్టీ స్థాపకుడు జననం.
2015: ఎం. ఎస్. నారాయణ, ప్రముఖ తెలుగు సినిమా హాస్యనటుడు మరియు దర్శకుడు మరణం.

తళ్లికోట యుద్ధం

1565 జనవరి 23వ తేదీన విజయ నగర సామ్రాజ్యానికి, బహ్మనీ రాజ్యాలకు మధ్య తళ్లికోట యుద్ధం జరిగింది. దీనినే రాక్షస తంగడి యుద్ధం అని, బన్నిహట్టీ యుద్ధం అని కూడా అంటారు. తుళువ వంశం తర్వాత అధికారంలోకి వచ్చిన అరవీటి వంశానికి చెందిన తిరుమల రాయల కాలంలో ఈ యుద్ధం సంభవించింది. తిరుమల రాయలు పేరుకు రాజు అయిన ఆయన బంధువు రామరాయలే అధికారాన్ని చెలాయించాడు. బహ్మనీ రాజ్యాలైన గోల్కొండ, బీదర్, బేరార్, అహ్మద్‌నగర్, బీజాపూర్ రాజ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ప్రారంభించాడు. వాటిని బలహీన పరిచే చర్యలను చేపట్టాడు. దీనిని గ్రహించిన బహ్మనీ రాజ్యాలు ఏకమై, తుంగభద్ర నదీతీరంలో తళ్లికోట యుద్ధానికి దిగాయి. దీంతో విజయనగరం ఓడింది. దాని వైభవం అంతరించింది.

సుభాష్ చంద్రబోస్



సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న బెంగాల్‌లో జన్మించారు. ఆయన ప్రముఖ భారత స్వాతంత్ర్య సమర యోధుడు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీజీ బ్యాలెట్‌కు ప్రాముఖ్యత ఇస్తే, నేతాజీ బిరుదుగల బోస్ బుల్లెట్‌కు ప్రాముఖ్యత ఇచ్చారు. కాంగ్రెస్‌లో చేరి, సోషలిస్టు భావజాలాన్ని ఒంటపట్టించుకున్నాడు. గాంధీజీ సిద్ధాంతాల నచ్చక, కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాడు. బ్రిటీష్ వారిని ఎదిరించేందుకు అహింసా మార్గం సరైన మార్గం కాదని, భావించి, దేశం నుంచి రహస్యంగా తప్పించుకుని, రష్యా, జర్మనీ, జపాన్ దేశాలను సందర్శించాడు. ఆంగ్లేయులను సైనికపరంగా ఎదిరించేందుకు ఆయ దేశాల సహాయాన్ని అర్థించాడు. చివరకు జపాన్ బోస్‌కు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. దీంతో బోస్ ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేశాడు. చివరకు 1945లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించాడు.

ఎంఎస్ నారాయణ



ఎమ్. ఎస్. నారాయణ ఏప్రిల్ 16, 1951న జన్మించి, జనవరి 23, 2015న మరణించారు. మైలవరపు సూర్యనారాయణ ప్రముఖ తెలుగు సినిమా హాస్యనటుడు మరియు దర్శకుడు. వీరు ఇంతవరకు దాదావు 700 చిత్రాలలో నటించారు. కొడుకు మరియు భజంత్రీలు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన తాగుబోతు పాత్రలను పోషించడంలో ప్రసిద్ధుడు. గతంలో ఈయన భీమవరంలో తెలుగు అధ్యాపకుడిగా పని చేశాడు. శ్రీకాంత్, కృష్ణంరాజు నటించిన మా నాన్నకు పెళ్ళి చిత్రం ద్వారా తెలుగు చలన చిత్ర రంగానికి పరిచయమయ్యాడు. వీరి స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా లోని నిడమర్రు. వీరిది రైతు కుటుంబము. వీరిది కులాంతర ప్రేమ వివాహము. భార్య కళాప్రపూర్ణ, కుమార్తె శశికిరణ్, కుమారుడు విక్రమ్ ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కె.జి.ఆర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు. కళారంగంపై ఉన్న ఆసక్తితో అధ్యాపకుడి పదవికి రాజీనామా చేసి నటనారంగంలోకి అడుగులు వేశారు. మొదటగా రచయితగా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించారు. ఎనిమిది చిత్రాలకు రచయితగా పనిచేశారు. ఎమ్మెస్ నటించిన తొలి సినిమా యమ్.ధర్మరాజు ఎం.ఎ. వీరి కుమారుడు విక్రం కొడుకు చిత్రం ద్వారా తన చిత్ర ప్రస్థానాన్ని ప్రారంభించాడు.

90 శాతం జీమెయిల్ ఖాతాలకు సైబర్ దాడుల భయం

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా సైబర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచంలో ఎక్కువ మంది ఉపయోగించే జీమెయిల్ కూడా దాడులకు అతీతం కాదని గూగుల్ వెల్లడించింది. వీటిని ఎదుర్కునేందుకు 'టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్' విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ వినియోగదారులు ఉపయోగించుకోవడం లేదని గూగుల్ పేర్కొంది. కేవలం పది శాతం జీమెయిల్ ఖాతాలే ఈ ఆథెంటికేషన్ను పూర్తి చేశాయని, మిగతా 90 శాతం ఆథెంటికేషన్ పూర్తి చేయని కారణంగా సులభంగా హ్యాక్‌కి గురయ్యే అవకాశం ఉందని గూగుల్ వివరించింది.

పాస్వర్డు సులభంగా పెట్టుకోవడం, ఏళ్ల తరబడి ఒకే పాస్వర్డ్ వాడటం వంటి కారణాల వల్ల జీమెయిల్ హ్యాక్‌లు ఎక్కువగా జరుగుతున్నాయని గూగుల్ ఇంజినీర్ గ్రెగోర్జ్ మిల్కా తెలిపారు. కాలిఫోర్నియాలో జరిగిన యూజెనిక్స్ ఎనిగ్మా 2018 సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. కంపెనీ పేర్లతో జీమెయిల్ సదుపాయం కల్పించడం వల్ల ఏ ఒక్క ఉద్యోగి అకౌంట్ హ్యాక్ అయినా కంపెనీ మొత్తం వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. ఈ సమస్యను అధిగమించడానికే టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ను ప్రవేశపెట్టినట్లు గ్రెగోర్జ్ చెప్పారు. ఈ విధానాన్ని 2011లో ప్రారంభించినప్పటికీ వినియోగదారులు సరిగా ఉపయోగించుకోవడం లేదని గ్రెగోర్జ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.


బిజినెస్

22-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	35,150.21
కనిష్ఠం	34,621.67
ముగింపు	**35,798.01**
మార్పు (పా)	286.43
మార్పు (శా)	0.71

నిఫ్టీ	
ఆరంభం	10,973.01
గరిష్ఠం	10,986.00
కనిష్ఠం	10,941.45
ముగింపు	**10,966.20**
మార్పు (పా)	71.50
మార్పు (శా)	0.66

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,451.42	+80.46	+0.71
S&P BSE SENSEX Next 50	37,053.64	+270.71	+0.74
S&P BSE 100	11,434.66	+80.86	+0.71
S&P BSE Bharat 22 Index	3,820.91	+20.03	+0.53

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
SOBHA	599.25	+63.35	+11.82
JUSTDIAL	602.55	+47.35	+8.53
JUBLFOOD	2268.50	+176.95	+8.46
MINDTREE	755.60	+53.90	+7.68
GODREJPROP	880.95	+58.75	+7.15

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GRUH	592.20	-99.15	-14.34
VIDEOIND	20.80	-1.05	-4.81
CHENNPETRO	427.10	-18.35	-4.12
KANSAINER	508.85	-18.75	-3.55
HINDPETRO	401.75	-14.80	-3.55

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
RELIANCE	971.20	169.71	1773742
MARUTI	9306.65	90.60	97426
JUBLFOOD	2268.50	90.56	406010
AXISBANK	611.05	89.70	1473415
LT	1398.95	87.89	640553

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.8895	యూరో	78.1241
యన్	57.6400	పౌండ్	88.5956

ఆదాయ అసమానత అత్యధికం

73 శాతం సంపదను సృష్టించింది ఒక్క శాతం మంది సంపన్నులే

- ఇండియాలో ఆదాయ అసమానతలపై ఆక్స్‌ఫామ్ సర్వే

మన దేశంలో ఒక్క శాతం మంది సంపద కేంద్ర బడ్జెట్ కు సమానం

ఆర్థిక విధానాలు సంపన్నులకే మేలు చేస్తున్నాయన్న ఆక్స్‌ఫామ్



న్యూఢిల్లీ: భారత్‌లో ఆదాయ అసమానతలు నానాటికీ పెరిగిపోతున్నాయి. గతేడాది దేశంలో 73 శాతం సంపదను కేవలం ఒక్క శాతం ఉన్న సంపన్న వర్గాలే సృష్టించగా.. మిగతా 99 శాతం మంది 27 శాతం సంపద సృష్టికే పరిమితయ్యారు. దేశంలో 67 కోట్లు ఉన్న పేదల సంపద కేవలం ఒక శాతం మాత్రమే పెరగడం గమనార్హం. ఇంటర్నేషనల్ రైట్స్ గ్రూప్ ఆక్స్‌ఫామ్ చేపట్టిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఆదాయ అసమతుల్యతను ఈ సర్వే కళ్లకు కట్టింది. దేశంలో 67 కోట్ల మంది సంపద మాత్రం ఇదే సమయంలో కేవలం 1 శాతమే పెరగడం గమనార్హం. అంతర్జాతీయంగా చూస్తే సంపద అసమానతలు ఇంకా ఎక్కువే ఉన్నాయని ఆక్స్ ఫామ్ ఈ రోజు విడుదల చేసిన నివేదిక ప్రకారం తెలుస్తోంది. గతేడాది అంతర్జాతీయంగా 82 శాతం సంపద కేవలం ఒక శాతం సంపన్నుల చేతుల్లోనే ఉండడం గమనించాల్సిన అంశం. అదే సమయంలో 370 కోట్ల మంది ప్రజల సంపదలో ఏ మాత్రం ఎదుగూ బొదుగూ లేదు. దేశంలో మొత్తం సంపదలో 58 శాతం ఒక్క శాతం సంపన్నుల చేతుల్లోనే ఉందని ఈ సర్వేలో తేలింది. అంతర్జాతీయంగా చూస్తే ఒక శాతం సంపన్నుల చేతుల్లో 50 శాతం ప్రపంచ సంపద మూలుగుతోంది.

మనదేశంలో ఒక శాతం మంది ఉన్నత వర్గాల వద్దనున్న సంపద 2017లో రూ.20.9 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 2017-18 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్‌కు సమాన స్థాయి అని ఆక్స్ ఫామ్ పేర్కొంది. వందల కోట్ల మంది పేదరికంతో పోరాడుతుంటే, సంపన్న వర్గాలు మరింత భారీగా సంపదను పోగు చేసుకునేలా అంతర్జాతీయ ఆర్థిక విధానాలు తోడ్పడుతున్నాయని విమర్శించింది.

ఇక 2017లో బిలియనీర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఈ రిపోర్టు వెల్లడించింది. ప్రతి రెండు రోజులకు ఒకరు చొప్పున కొత్తగా బిలియనీర్ల జాబితాలో చేరారు. 2010 నుంచి బిలియనీర్ల సంపద ఏటా 13 శాతం చొప్పున పెరుగుతోంది. సాధారణ శ్రామికుల వేతనాలతో పోలిస్తే సంపన్నుల సంపద ఆరు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. గత ఏడాది దేశంలో 17 మంది కొత్తగా బిలియనీర్ల జాబితాలో చేరారు. దీంతో దేశంలో ఉన్న మొత్తం బిలియనీర్ల సంఖ్య 101కి చేరింది.

సంపద తారతమ్యాలు ఇదే రీతిన కొనసాగితే ఓ వస్త్ర సంస్థలోని ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్ ప్రస్తుతం పొందుతున్న వేతనానికి సమానమైన భత్యాన్ని పొందడానికి మన దేశంలో గ్రామీణ కూలీకి 941 ఏళ్లు పడుతుంది. మరోలా చెప్పాలంటే, దేశంలోని టాప్ గార్మెంట్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ జస్ట్ 17.5 రోజుల వేతనాన్ని సంపాదించడానికి దినసరి కూలీ 50 ఏళ్లు పని చేయాల్సి ఉంటుంది.

పన్ను ఎగవేతదారులపై కఠినం

- లెక్కలు చెప్పని 2 లక్షల మందిపై కేంద్రం కన్ను
- నోట్ల రద్దు తరువాత రూ. 20 లక్షలు మించి జమ చేసిన వారికి నోటీసులు
- డబ్బు ఎక్కడిదని ప్రశ్నిస్తున్న ఐటీ, సీబీడీటీ
- ఖజానాకు ఆదాయం పెంచడమే లక్ష్యం



న్యూఢిల్లీ: ఇండియాలో పెద్ద నోట్లను రద్దు చేసిన తరువాత, తమ బ్యాంకు ఖాతాల్లో రూ. 20 లక్షలకన్నా ఎక్కువ మొత్తాలను జమ చేసిన దాదావు రెండు లక్షల మందికి కేంద్ర ఆదాయవు పన్ను శాఖ అధికారులు నోటీసులు పంపించారు. ఆ డబ్బులకు లెక్కలు చెప్పాలని ఇప్పటికే పలుమార్లు వారిని సంప్రదించామని, వారెవరూ ఐటీ రిటర్నులు దాఖలు చేయలేదని ఓ సీనియర్ అధికారి తెలిపారు. సమాధానం చెప్పేందుకు వారికి ఎంతో సమయం ఇచ్చాం. వార్షిక రిటర్నులు దాఖలు చేయాలని పదే పదే అడిగాము. వారు మాత్రం స్పందించలేదు. ఇక నోటీసులు పంపడం మినహా మా ముందు మరో దారి లేకపోయింది అని ఆయన అన్నారు.

కాగా, ఆదాయవు పన్ను రాబడిని మరింతగా పెంచుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్న నరేంద్ర మోదీ సర్కారు, పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టిని సారించింది. ఇప్పటికే రికవరీ యాక్షన్ ను ప్రారంభించిన సీబీడీటీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్), పన్ను ఎగవేతదారులు ధైర్యంగా తిరగలేని పరిస్థితులు తీసుకురావాలన్న ఉద్దేశంలో ఉంది. ఇక ఎగవేతదారుల జాబితాను ఇప్పటికే సిద్ధం చేసుకున్న సీబీడీటీ చైర్మన్ సుశీల్ చంద్ర, తన టీమ్ తో వారిపై దాడులు చేయిస్తున్నారు. 2016లో డీమానిటైజేషన్ డ్రైవ్ చేపట్టిన తరువాత, రూ. 5 లక్షలకు పైగా డబ్బును బ్యాంకుల్లో వేసిన 18 లక్షల మంది డిపాజిట్ దారులను గుర్తించిన, సీబీడీటీ, వాటిల్లో 12 లక్షల ఖాతాలను ఇన్ కం టాక్స్ పోర్టల్ మాధ్యమంగా వెరిఫై చేసింది. ఇక అనుమానాస్పద ఖాతాల్లో రూ. 2.9 లక్షల కోట్ల డబ్బు జమ అయిందని, మొత్తం రద్దయిన నోట్లలో ఇది ఐదో వంతని అధికారులు అంటున్నారు. ఖాతాల్లో డిపాజిట్ చేసిన డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని తాము ప్రశ్నిస్తే, ఐదు లక్షల మంది స్పందించారని సీబీడీటీ వర్గాలు తెలిపాయి. సమాధానం ఇవ్వని వారికి నోటీసులు పంపినట్టు వెల్లడించాయి. కాగా, తొలి దశలో రూ. 50 లక్షలకు పైగా డిపాజిట్లు చేసిన 70 వేల మంది నుంచి లెక్కలు సేకరించనున్నామని అధికారులు అంటున్నారు.

అప్పెరల్ మాన్యుఫాక్చరర్స్ ఆధ్వర్యంలో ట్రేడ్ ఫెయిర్



హైదరాబాద్: తయారీదారులు, వాణిజ్యవేత్తలతో కూడిన భారతదేశపు అగ్రశ్రేణి అప్పెరల్ గ్రూప్, అప్పెరల్ మాన్యుఫాక్చరర్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ట్రేడ్ ఫెయిర్ నిర్వహించడానికి సర్వం సిద్ధంచేసింది. హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఫిబ్రవరి 6 నుంచి 9 తేదీల మధ్య జరగనుంది. ఈ జోనల్ ఫెయిర్‌లో కర్నాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రిటైలర్లు, ఎంబీఓలు, మాన్యుఫాక్చరర్స్, చైన్ స్టోర్లు పాల్గొననున్నాయి. ఈ ఫెయిర్ నిర్వాహకులు నిఖిల్ పురియా మాట్లాడుతూ జోనల్ స్థాయిలో మొట్టమొదటిసారిగా ఈ ఫెయిర్‌ను మేం నిర్వహిస్తున్నాం. దీనిపై మేం ఎంతో ఆసక్తిగా ఉన్నాం. గతంలో మాకు లభించిన అపూర్వమైన స్పందన మాకు స్ఫూర్తి నివ్వడంతో పాటుగా జోనల్ స్థాయిలో కూడా ఈ ఫెయిర్‌ను నిర్వహించేందుకు మమ్మల్ని పురిగొల్పిందన్నారు.

మ్యాన్ నుంచి సీఎల్ఏ బిఎస్ఐవీ బస్ క్లాసిక్ రేంజ్



ముంబై: జర్మనీకి చెందిన ప్రముఖ మ్యాన్ ట్రక్స్ ఇండియా తాజాగా బెంగళూరులో సిఎల్ఏ బీఎస్ఐవీ బస్ క్లాసిక్ రేంజ్‌ను ఆవిష్కరించింది. దీనిని రెండు మోడల్స్‌లో తీర్చిదిద్దారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సమీపంలో గల పిథాంపూర్‌లోని మ్యాన్ ట్రక్స్ ఉత్పాదక ప్లాంట్‌లో ఈ వాహనాలను తయారుచేశారు. ఈ సందర్భంగా మ్యాన్ ట్రక్స్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ మమ్మెర్టైజ్ మాట్లాడుతూ ఈ బీఎస్ఐవీ కాంప్లినెంట్ సీఎల్ఏ బస్సు మ్యాన్ బ్రాండ్ నుంచి అత్యధిక సామర్థ్యంతో రూపొందింది. ప్రయాణికుల రక్షణ, వినియోగితా అవసరాలకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. మ్యాన్ కంపెనీ నిత్యం వినూత్న ఉత్పాదనల దిశగా దృష్టి సారిస్తుంటుందన్నారు.

ఆధార్ దుర్వినియోగానికి చెక్



న్యూఢిల్లీ: ఆధార్ రాజ్యాంగ చెల్లుబాటుపై వాదవివాదాలు చెలరేగుతుంటే పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఇది ఉపకరిస్తుందని ఐటీ దిగ్గజం మోహన్‌దాస్ పాయ్ అన్నారు. ఆధార్ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు గోప్యత చట్టాలను తీసుకురావాలని సూచించారు. పేదలతో పాటు ప్రజల సాధికారతకు ఆధార్ మెరుగైన వనరుగా ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆధార్‌లో నిక్షిప్తమైన ఐరిస్ లేదా ఫింగర్‌ప్రింట్ డేటాకు సంబంధించిన ఉల్లంఘనలు ఎక్కడా చోటుచేసుకున్న ఉదంతాలు లేవని గుర్తు చేశారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు ఆధార్ గోప్యతకు సంబంధించిన చర్యలపై యూఐడీఏఐకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ఆధార్ డేటా ఉల్లంఘనలపై జనవరి 5న యూఐడీఏఐ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. గుర్తుతెలియని నిందితులని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. మరోవైపు ఆధార్ డేటా బహిర్గతమైన ఉదంతాల నేపథ్యంలో అసలు ఆధార్‌నే విస్మరించడం సరైంది కాదని బయోకాన్ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు.

సారెగమతో అమెజాన్ ప్రైమ్ మ్యూజిక్ ఒప్పందం



ముంబై: ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ తాజాగా సారెగమతో ఒప్పదం కుదర్చుకుంది. రాజాహరిశ్చంద్ర నుంచి ఇటీవల విడుదలైన అన్ని భాషల సినిమాల వరకూ మ్యూజిక్ కలెక్షన్ కలిగిన అతి పెద్ద సంస్థగా సారేగమ పేరొందింది. ఈ ఒప్పందంతో అమెజాన్ ప్రైమ్ మ్యూజిక్ ప్లాట్ ఫారంపై సారెగమ కలెక్షన్ అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా అమెజాన్ మ్యూజిక్ ఇండియా డైరెక్టర్ సాహస్ మల్హోత్రా మాట్లాడుతూ సారేగమతో భాగస్వామ్యం పొందడం మాకెంతో ఆనందంగా ఉంది. దీంతో అన్ని భాషలకు సంబంధించిన కేటలాగ్‌లు మా ప్లాట్‌ఫారంపై వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయన్నారు. కాగా సంగీత ప్రియులను మరింతగా అలరించడానికి అమెజాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉంది. దీంతో మా సంగీత శ్రేణి ప్రపంచంలోని అందరికీ అందుబాటులోకి రానుందని తెలియజేస్తున్నామన్నారు.

సెన్సెక్స్ మరో ఆల్ టైమ్ రికార్డు



న్యూఢిల్లీ:గతవారం కొనసాగించిన జోరునే ఈ వారం కూడా దేశీయ మార్కెట్లు కొన్సాగిస్తున్నాయి. రానున్న కేంద్ర బడ్జెట్‌పై ఇన్వెస్టర్లు సానుకూలంగా ఉండటం, బ్యాంకింగ్ షేర్ల అండతో సూచీలు లాభాల బాట్లోనే సాగుతున్నాయి. సోమవారం ఉదయం నుంచి ట్రేడింగ్ లాభాల్లోనే జరిగింది. 100 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడింగ్‌ను ఆరంభించిన సెన్సెక్స్, మార్కెట్ ముగిసే సమయానికి 286 పాయింట్లు ఎగబాకి 35,798 వద్దకు చేరుకుని ఆల్‌టైం రికార్డును సృష్టించింది. ఇక నిఫ్టీ కూడా కొత్త రికార్డు వైపు దూసుకెళ్లింది. 71 పాయింట్లు లాభపడి 10,966 వద్ద స్థిరపడి, 11 వేల రికార్డు మార్కుకు కేవలం 34 పాయింట్ల దూరంలో నిలిచింది. ఎన్ఎస్ఈలో టీసీఎస్, రిలయన్స్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఓఎన్‌జీసీ, యాక్సిస్ బ్యాంకు షేర్లు లాభపడగా.. హిందుస్థాన్ పెట్రోలియం, గెయిల్, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ, భారత్ పెట్రోలియం షేర్లు నష్టపోయాయి. కాగా, డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.77గా కొనసాగుతోంది.

ట్రంప్ టవర్స్‌లో ఫ్లాట్ కొంటే న్యూయార్క్ ప్రయాణం ఉచితం

ముంబై: ముంబైలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత కస్టమర్ల కోసం ఓ ఆకర్షణీయమైన ఆఫర్ ను ప్రకటించారు. ట్రంప్ టవర్స్ లో ఫ్లాట్ కొన్నవారికి న్యూయార్క్ కు రాను, పోనూ విమానం టికెట్ ఉచితంగా ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. న్యూయార్క్ కు వచ్చే కస్టమర్లతో తన కుమారుడు కలసి డిన్నర్ చేస్తాడని చెప్పారు. ట్రంప్ ఇచ్చిన ఆఫర్ పై 'వాషింగ్టన్ పోస్ట్' ప్రత్యేక కథనాన్ని ప్రచురిస్తూ, ఇది అనైతిక వ్యాపారమని విమర్శించింది. ఆయన తన అధికారాన్ని అడ్డు పెట్టుకుని వ్యాపారం సాగిస్తున్నాడని ఆక్షేపించింది. పత్రికలో వచ్చిన కథనంపై ట్రంప్ రియల్ ఎస్టేట్ సంస్థ స్పందిస్తూ, ఇది తమ కంపెనీ సంప్రదాయమని, కస్టమర్లతో యజమానులు కలసి డిన్నర్ చేయడం చాలా సంవత్సరాలుగా జరుగుతున్నదేనని పేర్కొంది.

పెట్టుబడుల సేకరణలో శ్రీరామ్ ప్రొటీన్స్

హైదరాబాద్: కాటన్ లైనర్, యానిమల్ ఫీడ్, కాటన్ సీడ్ ఆయిల్ మొదలైన ఉత్పత్తులను రూపొందించే అగ్రగామి సంస్థ శ్రీరామ్ ప్రొటీన్స్ లిమిటెడ్ తాజాగా ఐపీవో ద్వారా మార్కెట్ నుంచి రూ. 17.33 కోట్ల నుంచి 19.90 కోట్ల మేరకు పెట్టుబడుతను సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ ఐపీవో జనవరి 23న ప్రారంభమై 25 వరకూ కొనసాగనుంది. కంపెనీ ఒక్కో వాటా విలువ రూ. 27 నుంచి 31 గా ఉంటుందని సంస్థ తెలిపింది. వర్కింగ్ క్యాపిటల్ కోసం ఈ పెట్టుబడులను సేకరిస్తున్నట్లు శ్రీరాం సంస్థ తెలిపింది. శ్రీరామ్ ప్రొటీన్స్ సంస్థ 450 టన్నుల కాటన్ సీడ్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగివుండగా, ప్రస్తుతం రోజుకు 300 టన్నులను ఉత్పత్తి చేస్తోంది. రాజ్‌కోట్‌లోని 16 ఎకరాల విస్తీర్ణంలో సంస్థకు ప్లాంట్ ఉంది. గుజరాత్, మహారాష్ట్ర,రాజస్థాన్, పంజాబ్‌లలో సంస్థకు విస్తృతమైన మార్కెట్ ఉంది.

ఐ 360 కార్యక్రమాన్ని ప్రారంభించిన శాప్

విజయవాడ: ఇంజనీరింగ్ విద్యా సంస్థల కోసం ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అందుబాటులోకి తీసుకు వచ్చిన నూతన మోడల్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాలకు అనుగుణంగా 4.0 యాక్సలరేటర్ కార్యక్రమం ఐ360ని అందుబాటులోకి తీసుకు వచ్చామని శాప్ ప్రకటించింది. ఇంజనీరింగ్ విద్యార్థులు తదుపరి తరం సాంకేతికతలైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఎనలైటిక్స్‌పై మరింత పట్టు సాధించుకునేలా దీనికి రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా సిబయాసిస్ స్కిల్స్ అండ్ ఓపెన్ యూనివర్సిటీ వ్యవస్థాపకురాలు, ఛాన్సలర్ డాక్టర్ స్వాతి ముజందార్ మాట్లాడుతూ ఐ360 కార్యక్రమం ద్వారా అందుబాటులోకి వస్తున్న సాంకేతికతలను విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు.

బాలికల చదువుకు చేయూత

మలాలా నిధితో ఆపిల్ సంస్థ ఒప్పందం



సిలికాన్ వ్యాలీ: బాలికలకు నాణ్యమైన చదువును అందించడం కోసం మలాలా ఫండ్‌తో ఆపిల్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మలాలా యూసుఫ్జాయ్, ఆమె తండ్రి జియాఉద్దీన్లు కలిసి ఈ మలాలా ఫండ్ని నెలకొల్పారు. ఇప్పుడు ఆపిల్ ఒప్పందంతో ఈ ఫండ్ గ్రాంట్లను రెట్టింపు చేసి, భారత్, లాటిన్ అమెరికా దేశాలకు కూడా విస్తరించనున్నట్లు తెలుస్తోంది. కేవలం నిధుల సహాయం మాత్రమే కాకుండా సాంకేతిక సాయం కూడా ఆపిల్ అందించనుంది. బాలికలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా లింగ సమానత్వాన్ని సాధించే వీలు కలుగుతుందనే ఉద్దేశంతో మలాలా ఫండ్తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మలాలా ఎంతో మందికి ఆదర్శప్రాయమైన వ్యక్తి అని, ఆమెతో కలిసి పనిచేయనుండటం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని టిమ్ కుక్ అన్నారు. ప్రస్తుతం బాలికా విద్యకు తీవ్ర అడ్డంకులు ఉన్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, లెబనాన్, జోర్డాన్ దేశాల్లో మలాలా ఫండ్ క్రియాశీలకంగా పనిచేస్తోంది.

ఒక్క రూపాయికే అపరిమిత డేటా: డేటావిండ్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్)తో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా, కెనడాకు చెందిన డేటా విండ్ సంస్థ బంపర్ ఆఫర్ ను ప్రకటించేందుకు సిద్ధమైంది. రోజుకు కేవలం ఒక్క రూపాయితో అపరిమిత డేటాను అందించనున్నట్టు డేటావిండ్ వెల్లడించింది. నెలకు రూ. 30 ఖర్చుతో డేటావిండ్ స్మార్ట్ ఫోన్లలో నెలంతా అన్ లిమిటెడ్ డేటాను ఆస్వాదించవచ్చని సంస్థ వర్గాలు వెల్లడించాయి.

నూతన కోర్సులను ప్రవేశపెట్టిన మణిపాల్ వర్శిటీ

న్యూఢిల్లీ: ప్రముఖ మణిపాల్ అకాడమీ హయ్యర్ ఎడ్యుకేషన్ అకాడమిక్ ఇయర్ 2018-19 నుంచి నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపింది. ఎంఈ క్లౌడ్ కంప్యూటింగ్ అనే ఈ నూతన కోర్సు ఐటీరంగ విద్యార్థులకు అమితంగా ఉపయోగపడనుంది. ఈ కోర్సుకు ప్రస్తుతం ఎంతో డిమాండ్ ఉంది. రెండు సంవత్సరాల మాస్టర్ కోర్సు అయిన దీనిని అభ్యసించడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. మే 15లోగా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని వర్శిటీ తెలిపింది. అలాగే మరో కోర్సు ఎంఎస్‌సీలో మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ కోర్సు. హెల్త్ సైన్స్ రంగంలో ఉన్నవారికి ఈ కోర్సు ఉపయుక్తమవుతుంది. అలాగే స్పోర్ట్స్ కమ్యూనికేషన్ కోర్సును కూడా అందిస్తున్నట్లు మణిపాల్ అకాడమీ తెలిపింది.

తెలంగాణలో హెచ్ఎస్ఐఎల్ తయారీ కేంద్రం



హైదరాబాద్: దేశంలో అగ్రగామి శానిటరీవేర్ కంపెనీ, హింద్‌వేర్ రూపకర్త అయిన హెచ్ఎస్ఐఎల్ తెలంగాణలోని మెదక్ జిల్లా ఇస్నాపూర్‌లో తమ తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఇక్క ఇంటి పంబ్లిక్ పైప్స్‌ను ఉత్పత్తిచేయనున్నారు. ప్రస్తుతం ఇది 30 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగివుంది. 2020 నాటికి 60 వేల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ఈ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా హెచ్ఎస్ఐఎల్ లిమిటెడ్ వీసీ ఎండీ సందీప్ సోమానీ మాట్లాడుతూ పైప్స్ విభాగంలోకి ప్రవేశించడం ద్వారా మా బాత్రూం ఉత్పాదనలను మరింత విస్తరించినట్లవుతుంది. రానున్న 5 సంవత్సరాల్లో దేశంలోని 4 ప్రముఖ బ్రాండ్లలో ఒకటిగా నిలవాలని భావిస్తున్నామన్నారు.

రూ. 249కే ఫీచర్ ఫోన్: ఐకిల్



న్యూఢిల్లీ: ప్రముఖ ఫోన్ల ఉత్పాదక సంస్థ ఐకిల్ తాజాగా దేశంలో అత్యంత చవకైన ఫీచర్ ఫోనును తొలిసారిగా ఆవిష్కరించింది. కేవలం రూ. 249 ధర కలిగిన ఈ ఫోను ప్రముఖ ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ షాప్‌క్లూస్‌లో లభ్యంకానుంది. సింగిల్ సిమ్ కలిగిన ఈ ఫోను 8000 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యాన్ని కలిగివుంది. అలాగే ఇది 1.4 ఇంచుల మోనోక్రోమ్ డిస్ప్లేతో పాటు ఎఫ్ఎం రేడియో, టార్చ్ మొదలైన ఫీచర్లున్నాయి. ఈ సందర్భంగా షాప్‌క్లూస్ సీనియర్ డైరెక్టర్ రౌనక్ రహేజా మాట్లాడుతూ ప్రస్తుతం ఫోన్ల యుగం నడుస్తోంది. కమ్యూనికేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అత్యవసరమైపోయింది. అత్యంత చవకగా లభించే ఐకిల్ కే71 ఫీచర్ ఫోను ప్రత్యేకంగా షాప్‌క్లూస్‌పై లభ్యంకానుందన్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
23 జనవరి 2018
6

'పద్మావత్' వస్తే, అగ్నిలో దూకి ఆత్మహత్య

● రిజిస్టర్ చేసుకున్న 1,908 మంది రాజ్‌పుత్ యువతులు ● చిత్తోర్‌గఢ్‌లో 'చేతావని ర్యాలీ' ● సినిమా ప్రదర్శిస్తే అగ్నిలో దూకుతామని హెచ్చరిక

జైపూర్ : 'పద్మావత్' చిత్రాన్ని విడుదల చేస్తే, తామంతా ఆత్మహత్య చేసుకుంటామని 1,908 మంది రాజస్థానీ మహిళలు అల్టిమేటం ఇచ్చారు. చిత్తోర్‌గఢ్‌లో 'చేతావని ర్యాలీ' పేరిట నిరసన ప్రదర్శన నిర్వహించిన మహిళలు తామంతా 'జౌహర్' (అగ్నిగుండంలో దూకి ప్రాణార్పణ చేయడం) కు సిద్ధమని స్పష్టం చేస్తూ, తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవడం కలకలం రేపుతోంది. వెంటనే ఉన్నతాధికారులు ఈ సినిమాను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. చిత్తోర్‌గఢ్ కోట నుంచి ప్రారంభమైన మహిళల ర్యాలీ పట్టణ వీధుల్లో సాగింది. ఆపై వీరంతా కలసి జిల్లా కలెక్టర్ ఇంద్రజిత్ సింగ్ వద్దకు వెళ్లి, ఈ మేరకు మెమొరాండం సమర్పించారు. తమ డిమాండ్‌ను ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. వీరనారి రాణీ పద్మినిని అవమానించేలా సినిమాను తీశారని ఆరోపించిన వారు ఈ సినిమాను ప్రదర్శించే థియేటర్ల వద్ద సోమవారం నుంచి మూడు రోజుల పాటు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. కాగా, తాము 100 సినిమా హాల్స్‌ను సంప్రదించామని, వారెవరూ ఈ సినిమాను ప్రదర్శించబోవడం లేదని లిఖితపూర్వకంగా తెలిపారని శ్రీ రాజ్‌పుత్ కర్ణిసేన ప్రతినిధి వీరేంద్ర సింగ్ తెలిపారు.

'పద్మావత్' విడుదల విషయమై సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన రాజస్థాన్, మధ్య ప్రదేశ్ : తీర్పుపై పునరాలోచించాలని వినతి: 'పద్మావత్' చిత్రం విడుదల కోసం అన్ని మార్గాలు సుగమమ య్యాయని అనుకునే లోపే మరో సమస్య తెర మీదకు వచ్చింది. చిత్రం విడుదల మీద విధించిన నిషేధం చెల్లదంటూ నాలుగు బీజేపీ పాలిత రాష్ట్రాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. శాంతి భద్రతల సమస్య దృష్ట్యా ఆ ఆదేశాలను పునఃసమీక్షించాలని కోరుతూ రాజస్థాన్, మధ్య ప్రదేశ్ ప్రభుత్వాలు కొత్త పిటిషన్ వేశాయి. మంగళవారం ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు పరిశీలించనుంది. ఆందోళనలు జరుగుతాయని చిత్రాన్ని ఆపకూడదని, ప్రజలను రక్షించి, ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని తీర్పులో సుప్రీం పేర్కొన్న కారణంగా ఈ తీర్పును పునఃపరిశీలించవల సిందని మధ్య ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు పిటిషన్ వేశాయి. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ స్పందిస్తూ, సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించడం తమ బాధ్యత అని, సినిమాను థియేటర్‌లో ప్రదర్శించడానికి ఇష్టపడకపోతే మంచిదని, ఒకవేళ ప్రదర్శించాలి అనుకునే వారికి ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని అన్నారు.

ధాన్యం సేకరణపైనే సీఎం దృష్టి

- రీ-సైక్లింగ్ చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టాలి
- రబీ పంట రుణాల పంపిణీ వేగవంతం చేయాలి
- హార్టీకల్చర్‌లో మైక్రో ఇరిగేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి
- జిల్లాలలో నరేగా నాయకులు కలెక్టర్లే
- 31లోపు అన్ని వినతులు పరిష్కరించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్



(వెలగపూడి సూర్య ప్రతినిధి) : దావోస్ వెళ్తూ కూడా ధాన్యం సేకరణపై ముఖ్యమంత్రి మార్గదర్శకాలు ఇచ్చారంటూ ప్రతిరైతుకు మద్దతుధర లభించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వ్యవసాయం, నీరు-మీరు పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లు, శాఖాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ధాన్యం సేకరణపై చర్చ జరిగిన విషయం ప్రస్తావించారు. "ధాన్యం సేకరణ కేంద్రాలపై జిల్లాల కలెక్టర్లు నిశితంగా దష్టిపెట్టాలి. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. ప్రతిరైతుకు మద్దతుధర లభించేలా శ్రద్ధ వహించాలి" అని దినేష్ కుమార్ ఆదేశించారు. ధాన్యం సేకరణపై మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చిన విషయం ప్రస్తావించారు. కష్ణాజిల్లాలో జరుగుతున్న ధాన్యం సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రీ-సైక్లింగ్ చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టాలి : రైతులకు ప్రయోజనం కలిగించేందుకే ధాన్యం సేకరణ కేంద్రాలు పెట్టామంటూ, వాటిని రైస్ మిల్లర్లు, దళారులు దుర్వినియోగం చేయకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాల యంత్రాంగంపైనే ఉందని దినేష్ కుమార్ అన్నారు. రీ-సైక్లింగ్ బియ్యం ధాన్యం సేకరణ కేంద్రాలకు తెచ్చేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. రేషన్ బియ్యం రైస్ మిల్లులలో రీ-సైక్లింగ్ చేసేవారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు.ఆయా రైస్ మిల్లులలో గత రెండు నెలల విద్యుత్ వినియోగం లెక్కలు తీయడం ద్వారా ధాన్యం రీ-సైక్లింగ్‌కు అడ్డుకట్ట వేయాలన్నారు.

రబీ పంటరుణాల పంపిణీ వేగవంతం చేయాలి

ఖరీఫ్‌లో పంటరుణాల పంపిణీ సంతప్తిగా జరిగిందంటూ, రబీలో కొన్ని జిల్లాలలో పంటరుణాల పంపిణీ మందకొడిగా జరగడంపై దినేష్‌కుమార్ అసంతప్తి వ్యక్తంచేశారు. శ్రీకాకుళం, కర్నూలు, విజయనగరం, నెల్లూరు జిల్లాలలో పంటరుణాల పంపిణీ వేగంగా జరగాలని సూచించారు. కష్ణా, గుంటూరు జిల్లాలలో కౌలురైతులకు పంటరుణాల పంపిణీ మరింత వేగం పుంజుకోవాలన్నారు.

హార్టీకల్చర్‌లో మైక్రో ఇరిగేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి : ఉద్యానరంగంలో సూక్ష్మసేద్యం లక్ష్యం సగం మ్త్రామే చేరారంటూ, మిగిలింది కూడా 3నెలల్లో పూర్తిచేయాలని దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ఏడాది టార్గెట్ 2,06, 500హెక్టార్లకుగాను లక్షా 12వేల హెక్టార్లలోనే జరిగిన విషయం గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న పండ్లతోటల సాగును 41లక్షల ఎకరాలనుంచి కోటి ఎకరాలకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి టార్గెట్ పెట్టిన విషయం ప్రస్తావించారు. రాయలసీమ జిల్లాలలో మైక్రో ఇరిగేషన్‌ను మరింత ప్రోత్సహించాలన్నారు. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల సంఖ్య అధికంగా ఉన్న దష్ట్యా బోట్లు, వలలు మరిన్ని కేటాయించాలని కలెక్టర్ ధనుంజయ రెడ్డి కోరగా కార్పోరేషన్ల ద్వారా వాటిని అందజేయాలని సూచించారు. ఈ వారం పంటకుంటల తవ్వకం 500మ్త్రామే జరిగాయంటూ రాబోయే 4నెలలు చురుకుగా పనులు చేసి టార్గెట్ చేరుకోవాలని ఆదేశించారు. చెరువులు,కాలువల గట్లపై కంప నరికివేత పనులు ముమ్మరం చేయాలన్నారు. అన్ని జిల్లాలలో 2016-17ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. 2017-18 ఇళ్ల మంజూరు లక్ష్యాన్ని వెంటనే చేరుకోవాలన్నారు. ఎన్టీఆర్ గ్రామీణ్ హవుసింగ్ లక్ష్యాలపై అధికారులు మరింత శ్రద్ధ పెట్టాలన్నారు.

జిల్లాలలో నరేగా నాయకులు కలెక్టర్లే : "నరేగా పనులకు జిల్లాల కలెక్టర్లే నేతత్వం వహించాలి, వ్యక్తిగతంగా పనుల పురోగతిని పర్యవేక్షించాలి, ఎప్పటికప్పుడు సమీక్షించాలి" అని ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ పేర్కొన్నారు.నరేగాలో మెటీరియల్ కాంపోనెంట్ పనులు 40 శాతం మించరాదన్నారు. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో లేబర్ కాంపోనెంట్ పెంచాలని సూచించారు. రాబోయే రెండునెలలు ఎన్‌ఆర్ఎం కార్యక్రమాలపై దష్టి కేంద్రీకరించాలన్నారు. గుంటూరు, కష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో 50 శాతం లోపే సహజ వనరుల నిర్వహణ కార్యక్రమాలు (ఎన్ ఆర్ ఎం యాక్టివిటీస్) జరగడంపట్ల తీవ్ర అసంతప్తి ప్రకటించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా ఎన్‌ఆర్ఎం వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు సకాలంలో చెల్లింపులు జరపాలని, 7 రికార్డులు పక్కాగా నిర్వహించాలని మార్గదర్శకం చేశారు. జన్మభూమి-మావూరులో వచ్చిన వినతుల పరిష్కారంపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని దినేష్‌కుమార్ ఆదేశించారు. ఆర్థికేతర వినతులు అన్నింటినీ జనవరి 31లోపు పరిష్కరించాలన్నారు.

హైదరాబాద్‌లో ఖాకీల రాసలీలలు బట్టబయలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: శాంతి భద్రతలు పరిరక్షించే విభాగంలో పనిచేస్తున్నారు. ప్రజలకు భరోసా ఇచ్చే కీలకమైన పదవుల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. తమ స్థాయిని మర్చిపోయారు.పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే తలవంపులు తెచ్చే విధంగా వ్యవహరించారు. వివాహేతర సంబంధం పెట్టుకుని రెడ్ హ్యాండెడ్‌గాపట్టుబడ్డారు. మాదాపూర్‌లో ఖాకీల రాసలీలల వ్యవహారం ఉన్నతాధికారులకు ఆగ్రహం తెప్పించింది. ఆమె అవినీతి నిరోధక శాఖలో ఏఎస్పీగా పనిచేస్తోంది. అతను కల్వకుర్తి సీఐ మల్లికార్జున రెడ్డి వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. విషయం తెలిసిన ఏఎస్పీ భర్త ఇద్దరిని రెడ్ హ్యాండెడ్‌గాపట్టుకున్నారు. ఇద్దరిని కలిసి ఉండగా చూసిన భర్త, కుటుంబ సభ్యులు సీఐ మల్లికార్జున రెడ్డిపై దాడి చేశారు. ఏఎస్పీ, సీఐల వ్యవహారంపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరిపై క్రమశిక్షణా చర్యలకు సిద్ధమయ్యారు. ఈ ఘటనపై ఏఎస్పీ భర్త మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సదస్సుకు సర్వం సిద్ధం

ఆస్ట్రేలియన్ నటి కేట్ బ్లాన్‌చెట్, ప్రముఖ సంగీతకారుడు ఎల్టన్ జాన్‌లను క్రిస్టల్ అవార్డులతో సత్కరించను న్నారు. 'ముక్కలైన ప్రపంచంలో ఉమ్మడి భవిష్యత్తు నిర్మాణం' అనేది సదస్సు ప్రధాన అజెండా. ప్రధాని నరేంద్ర మోడీ చేసే ప్రసం గంతో సదస్సు అధికారికంగా ప్రారంభమ వుతుంది. 1997లో అప్పటి ప్రధాని హెచ్‌డి దేవెగౌడ అనంతరం దావోస్ సదస్సుకు హాజర వుతున్న మొదటి భారత ప్రధాని మోడీనే. మరో వైపు మోడీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిఇఒలకు విందు ఇస్తారు. ఈ కార్యక్రమంలో భారత్‌కు చెందిన 20 కంపెనీలు, 40 విదేశీ కంపెనీల సిఇఒలు పాల్గొంటారు. భారత్ స్వేచ్ఛా వాణిజ్య దేశమనీ, పెట్టుబడులకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయనీ ప్రపంచ దేశాలకు ప్రధాని స్పష్టం చేయనున్నారు. అలాగే అంతర్జాతీయ వ్యాపార కూటమికి చెందిన 120 మంది సభ్యులతో మోడీ సమావేశమవుతారు. స్విట్జర్లాండ్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. మోడీ వెంట కేంద్ర మంత్రులు సురేశ్ ప్రభు, పియూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, ఎంజె అక్బర్, జితేందర్ సింగ్ కూడా దావోస్ సదస్సులో పాల్గొంటున్నారు. ఇక భారతీయ పరిశ్రమల బృహత్ సమాఖ్య (సిఐఐ) నేతృత్వంలోని సిఇఒల బృందంలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, అజీమ్ ప్రేమ్‌జీ, రాహుల్ బజాజ్, ఎన్. చంద్రశేఖరన్, చందా కొచ్చర్, ఉదయ్ కొటక్, అజయ్ సింగ్ సదస్సుకు హాజరవుతున్నారు. మోడీతో పాటు సదస్సులో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, షారుఖ్ ఖాన్ కూడా ప్రసంగిస్తారు.

ప్రవాసులే ప్రచారకర్తలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో సాధించిన అద్భుతమైన ప్రగతిని దశ దిశల చాటేందుకు తెలంగాణ ఎన్నారైలు కలిసి రావాలని కోరా రు. ప్రతి తెలంగాణ ప్రవాస భారతీయులు తెలంగాణ రాష్ట్రానికి ఒక గుడ్ విల్ అంబాసిడర్‌గా, బ్రాండ్ అంబాసిడర్లు గా ఉండా లని కోరారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని ఇతరదేశాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థ లకు పరిచయం చేసేందుకు, ఆసక్తిగల పారి శ్రామిక వేత్తలను తెలంగాణ ప్రభుత్వంతో అనుసంధానం చేయడానికి ఎన్నారై మిత్రులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ పాలసీలు, రాష్ట్రంలో వాటి అమలు వంటి అంశాల పైన మంత్రి కేటీఆర్ పూసగుచ్చినట్లు వివరిం చారు. రాష్ట్రంలో నెల కొన్న రాజకీయాలపై మంత్రి వివరిం చారు. తెలంగాణ ఏర్పాటు నాడు రాష్ట్రం అయోమయ పరిస్థి తిలో ఉండేదని, నేడు ప్రభుత్వం అద్భుతమైన ప్రగతి దిశగా రాష్ట్రాన్ని తీసుకుపోతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. దశాబ్దంన్నర క్రితం ఏర్పాటైన రాష్ట్రా లు కూడా ఇంకా పూర్తిగా కుదురుకోని పరిస్థితులుంటే తెలంగాణ రాష్ట్రం మాత్రం మూడున్నర యేండ్లలోనే అనేక రంగాల్లో దేశానికి ఆదర్శ వంతమైన విధానాలతో ముందుకు తీసుకెళ్తున్నదన్నారు. తెలం గాణ ప్రజలు ఆకాంక్షించిన లక్ష్యాల సాధన దిశగా ప్రయాణం మొదలైందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణను సాధిస్తామని మంత్రి ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యతిరేకించినవారే వారే ప్రస్తుతం అభి నందనలు తెలుపుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. పక్క రాష్ట్రం నుంచి కూడా పార్టీ పెట్టాలన్న విజ్ఞప్తులు వస్తున్నాయంటేనే ఇక్కడ పాలన ఎంత జనరంజకంగా సాగుతున్నదో అర్ధమవుతుందన్నారు. పవర్‌లేని కాంగ్రెస్ : తెలంగాణ రాష్ట్ర రాజకీయాల పైన మాట్లాడిన మంత్రి కేటీ రామారావు రాష్ట్రం విడిపోతే కరెంటు సమస్యలు వస్తాయన్న ఆనాటి కాంగ్రెస్ట్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాటలు ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణ వచ్చిన తరువాత తెలంగాణ ప్రజలకి పవర్ కష్టాలు తొలగిపోయాయి కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం పవర్ లేని కష్టాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. కేవలం రాష్టంలోనే కాదు దేశంలోనూ మెత్తం కాంగ్రెస్ పవర్ పోతున్నదని, అందుకే రైతాంగానికి ఇస్తున్న 24 గంటల కరెంట్ సరఫరాను సైతం రాజకీయం చేస్తున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిపాలనలో ప్రజల కనీస అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రం అంతటా తాగు, సాగునీరు కల్పననకే ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధా న్యత ఇస్తున్నరని, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ప్రజల కనీస అవసరాలు కల్పిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇబ్బందులను శాశ్వత ంగా తొలిగించేందుకు రహదారుల విస్తరణ, స్కైవేలు, అండర్‌పాస్‌లు, బ్రిడ్జీలను ఏర్పాటు చేస్తున్నామని, అలాగే ఫుట్‌ఫాత్ అభివృద్ధి, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అంశాల పైన ప్రధానంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. ప్రసంగం అనంతరం ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఓపికగా సమాధానాలు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ స్కూళ్లను చక్కదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఎన్నారైలు తెలంగాణలో భూములు కొనాలంటే ఇక ధైర్యంగా కొనవచ్చని, భూ రికార్డుల ప్రక్షాళన చేసి అన్నీ ఆన్‌లైన్‌లోకి తెస్తున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు. చెరువుల ప్రక్షాళన, హైదరాబాద్ నగరంలో మెరుగు పడిన శాంతి భద్రతలు, వాతావరణ కాలుష్యం, క్రీడల అభివృద్ధి మెదలయిన అంశాలపైన అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

అద్భుతంగా హైదరాబాద్ అభివృద్ధిః మేయర్

సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ఎర్పాటు ద్వారా అధికారంలో ప్రజల అకాంక్షలు తెలిసిన ముఖ్యమంత్రి ఉన్నారని, అయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు పోతుందన్నారు. నగరలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని అయన సమావేశంలో వివరించారు. నగర ప్రజల నాడి తెలిసిన మంత్రి కెటి రామారావు మార్గదర్శనంలో నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలను దగ్గరుండి రూపకల్పన చేసి, అమలును నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. నగరాభివృద్ధికి ఏన్నారైలు చేసే సూచనలు, సలహాలు తీసుకునేందుకు అందుబాటులో ఉంటామని తెలిపారు. జ్యూరిచ్ నగరంలోని శ్రీదర్ గండె, అల్లు క్రిష్ణ రెడ్డి, అనిల్ జాలా, కిశోర్ తాటి కొండ తదితరులు ఈ సమావేశాన్ని నిర్వహించారు. స్వీడన్, జర్మనీ, యూకె, స్విజ్జర్లాండ్ దేశాల నుంచి తెలుగువారు ముఖాముఖిలో పాల్గొన్నారు.

తప్పు మీరు చేసి మాపై నిందలా?



సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చివరి నిమిషంలో బిజెపిపై నిందలేస్తే ప్రజలు క్షమించరని హితవు పలికారు. ఆస్పత్రి పేర దుబాయ్ కంపెనీకి భూములు ఇవ్వడంలో ఉన్న ఆసక్తి ఎయిమ్స్ నిర్మాణంపై లేదని, కాంట్రాక్టర్ల రేట్ల కోసం కేంద్రంతో తగాదాపడడం విడ్డూరంగా ఉందని కేవీపీ వ్యాఖ్యానించారు. చంద్రబాబు హెరిటేజ్, బిగ్‌బజార్ ప్రయోజనాల కోసం రాజీపడుతున్నారని ఆరోపించారు. విభజనకు కాంగ్రెస్ ఒక్కటే కారణం కాదం టూ టీడీపీ కూడా రెండుసార్లు విభజన లేఖలు ఇచ్చిందని వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంపీ కేవీపీ రామ చందర్రావు లేఖ రాశారు. విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాల న్నారు. కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని లేఖలో కేవీపీ పేర్కొ న్నారు. చంద్రబాబుకు సహకరించడానికి అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. ప్రజలకు అన్యాయం చేస్తే చరిత్రహీనులవుతారని లేఖలో కేవీపీ పేర్కొన్నారు

మొదటి పేజీ తరువాయి

నాకు గొడవలు వద్దు



దేవాలయంలోని స్వామి వారిని దర్శించుకుని తెలంగాణలో యాత్రను ప్రారంభించారు. అనంతరం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు చెపితే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడంలో కేసిఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అందుకే ప్రజలు ఆయనకు పట్టం కట్టారని తెలిపారు. తెలంగాణ తీసుకోచ్చారని కేసిఆర్‌ను ప్రజలు నమ్మారని తెలిపారు. రాబోయే రోజుల్లో తమ పార్టీ బలాన్ని బట్టి పోటీ చేస్తామని తెలిపారు. తనను ఎవరు వాడుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, తెలంగాణ లో కేసిఆర్ తనను రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకుంటున్నారన్న ఆరోపణలను ఆయన కొట్టి పారేశారు. తనకు ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చ వలసిన అవసరం లేదని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులు, మేధావుల సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. వారు తమకు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీకి ఉపయోగపడే పెద్ద నేతలను తీసుకుంటామని తెలిపారు. తనకు అన్ని పార్టీలను స్నేహితులు ఉన్నారని చెప్పారు. అందరితో అభిప్రాయాలు పంచుకుంటానని పవన్ వివరించారు. ప్రభుత్వాలతో గొడవలు పెట్టుకునే ఉద్ధేశ్యం అనేది తనకు లేదన్నారు. నిర్మాణాత్మక రాజకీయాలు మాత్రమే తాను చేస్తానని అన్నారు. 2009 ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు విద్యుత్తు తీగలు తగిలి ప్రమాదం జరిగిందని, ఆంజనేయ స్వామి దయవల్ల అప్పుడు బయట పడ్డానని చెప్పారు. సంపూర్ణ రాజకీయ జీవితంలోకి రావాలనుకున్నప్పుడు ఆంజనేయ స్వామిని దర్శించుకోవాలని అనుకున్నానని అందుకే స్వామి వారిని దర్శించుకున్నానని చెప్పారు. స్వామిని నమ్మితే అసత్యాలు కూడా సుసాధ్యం అవుతాయని నమ్మకం తనకు ఉందన్నారు. కార్యకర్తలతో ఆలోచించి ఏ సమస్యపై ఏలా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్చిస్తానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజాయాత్ర ఈనెల 27 నుంచి అనంతపూర్ జిల్లా నుంచి చేపడుతానని అన్నారు. జిల్లాలో రెండు, మూడు రోజులు పర్యటనలు ఉంటుందన్నారు. ఆ తర్వాత ఒంగోలులో ఫ్లోరిసిస్ , కిడ్ని భాధితులను కలుస్తానన్నారు. అనంతరం విశాఖ జిల్లాలోని ఏజెన్సి ప్రాంతాలను, కొవ్వాడ అనువిద్యుత్తు కేంద్రాన్ని కలిసి పరిశీలిస్తానని చెప్పారు. అనంతపురం జిల్లా పర్యటన తర్వాత ఆయా పర్యటనలకు సంబంధించిన తేదిలను ఖరారు చేస్తానని తెలిపారు. ప్రభుత్వాలతో గొడవలు పెట్టుకునే ఉద్దేశ్య ఏది తనకు లేదన్నారు. ప్రభుత్వాలను గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజకీయ అస్థిరత కోసం తానెప్పుడు మాట్లాడడని తెలిపారు. తానెప్పుడూ సున్నితంగా ఆలోచిస్తానని, సమస్యలకు ఎప్పుడు గొడవలు పరిష్కారం కాదన్నారు. గొడవలతో ప్రజలకు ఇబ్బందులు కలిగే పని తాను చేయనన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోను పోటి చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ సంస్థగత నిర్మాణ దశలో ఉందన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు తన పార్టీని బిజెపిలో విలీనం చేయమని అడిగారని తాను మాత్రం ససేమిర అన్నానని చెప్పారు. తనకు బలం ఉన్నచోటే పోటీ చేస్తానని పవన్ తేల్చి చెప్పాడు. తన స్థాయి, బలాన్ని దృష్టిలో పెట్టుకుని పోటి చేస్తానన్నారు. తన రాజకీయాలకు తన సోదరుడు కాంగ్రెస్ సీనియర్ నేత చిరంజీవికి ఎలాంటి సంబంధం లేదన్నార. పార్టీ కోసం తాను చిరంజీవి సలహాఎప్పుడు తీసుకోలేదని ఈ సందర్భంగా తెలిపారు. తాను ఇది వరకు తన కుటుంబంలోని ఏ సభ్యుని సల హా కూడా తీసుకోలేదన్నారు. ఇక ముందు కూడా తీసుకోనని చెప్పారు. తాను తన అభిమానులను ఓ ప్రాంతానికి పరిమితం చేయాలని అనుకోవడం లేదని చెప్పారు. తనకు రెండు ప్రాంతాలలో అభిమానులు ఉన్నారన్నారు. తాను సామాజిక తెలంగాణ కోరుకుంటునానని అందుకు అందరితో కలిసి పని చేస్తానని చెప్పారు. తెలుగుదేశం, టీఆర్ఎస్ పార్టీల నిర్మాణానికి దశాబ్దాలు పట్టిందని, జనసేనకు కూడా సమయం పడుతుందని తెలిపారు.

ఎన్నికలకు రెండుమూడు నెలల ముందు ఎన్ని స్థానాలలో పోటి చేసే విషయం ప్రకటిస్తానని అన్నారు. అధికార పార్టీలపై విమర్శించాలనే పనిగా తాను పెట్టుకోబోమని చెప్పారు. ఇతర పార్టీ నుంచి ఎమ్మెల్యేల చేరికపై కూడా స్పందించారు. తాను రాజకీయంగా ఏ పార్టీకి లేదా ప్రభుత్వానికి లేదా విపక్షానికి లబ్ది చేకుర్చే పనులు చేయనని తేల్చి చెప్పారు. ప్రజలకు లబ్ది చేకుర్చడమే తన అంతిమ లక్ష్యం అన్నారు.

అంజన్నను దర్శించుకున్న పవన్‌కళ్యాణ్ : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సోమవారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

హోదా ఇస్తే బిజెపితో దోస్తీ



జిల్లా పల్లమాల గ్రామంలో నిర్వహించిన ఎస్సీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వైఎస్ జగన్ ప్రసంగించారు. తొమ్మిదేళ్ల పాలనలో ఎస్సీల బాగోగు లను ఏ మాత్రం పట్టించుకోని చంద్రబాబు ఇప్పుడు కూడా అదే తంతు కొనసాగిస్తూ వస్తున్నాడని జగన్ అన్నారు. ప్రతీకులాన్ని ఎలా మోసం చేయాలో చంద్రబాబు పీహెచ్‌డీ చేశారని సీఎం పదవి కోసం ఏ ఒక్క వర్గానికి కూడా ఆయన వదిలిపెట్టలేదని చెప్పారు. హామీలతో పెద్ద కొడుకునంటడు డొలుకొట్టే చంద్రబాబు ఎన్నికలయ్యాక మాత్రం అత్తగారి సొత్తులా రైతుల భూములను లాగేసుకుంటాడన్నారన్నారు. ఐదు కోట్ల వరకు ఎస్సీలకు వడ్డీలేని రుణం ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా నెరవేర్చలేదని జగన్ చెప్పారు. ఇది దుర్మార్గమైన పాలన పేద ప్రజలు నిన్నటి కంటే నేడు సంతోషంగా ఉంటేనే అది అభివృద్ధి కానీ, చంద్రబాబు పాలనలో అది మచ్చుకైనా కనిపించటం లేదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు స్నానం చెయ్యరని చదివించినా చదువుకోరని మంత్రి ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలు చెయ్యటం సిగ్గుచేటు. మరో మంత్రి ఎస్సీ మహిళా అధికారిణిని కాలితో తన్నాడు. ఇక ఎస్సీగా పుట్టా లని ఎవరైనా అనుకుంటారా? అని స్వయంగా చంద్రబాబే మాట్లాడం దారుణం. ఇలాంటి పాలనలో దళితులకు మంచి రోజులు ఎక్కడుంటాయి?. పేద వాడి నుంచి భూములు తీసుకోవాల్సి వస్తే నాలుగు రూపాయలు ఎక్కువ ఇచ్చి అయినా తీసుకోవాలనుకుంటారు. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం అక్ర మంగా లాక్కుంటుంది. ఉపాధి హామీ నిధులను కూడా సక్రమంగా వినియో గించే ఆలోచన చంద్రబాబుకు లేనట్లుంది అని జగన్ చెప్పారు. ముగిసిన 68వ రోజు పాదయాత్ర : చిత్తూరు జిల్లా రెడ్డిగుంట బాడవ వద్ద వైఎస్ జగన్ 68వ రోజు ప్రజాసంకల్పయాత్రను ముగించారు. తంగెళ్లమిట్ట, పార్లపల్లి, పల్లమాల, కత్తివారి కండ్రిగ, బసవన్నగుంట, ఆలత్తూరు క్రాస్ మీదగా రెడ్డిగుంట బాడవ వరకూ యాత్ర కొనసాగింది. వైఎస్ జగన్ 14 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఇప్పటివరకూ ఆయన 923.1 కిలోమీటర్లు నడిచారు.

పర్యావరణంపై జూరిచ్‌తో ఒప్పందం



బ్యూన్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే జూరిచ్ ఉపమంత్రి గతంలో అమరావతిని సందర్శించారు. సీఎం బృందంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి నారా లోకేష్, సీఎం ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి అజయ్ జైన్, ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ జాస్తి కష్ణకిశోర్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, వ్యవసాయ సలహాదారు టి. విజయకుమార్‌లే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జూరిచ్ ప్రభుత్వాల మధ్య సిస్టర్ స్టేట్ ఒప్పందం కుదిరింది. కార్మెన్ వాకర్ జూరిచ్ గవర్నమెంట్ కౌన్సిలర్, డెప్యూటీ మినిస్టర్ బ్రూనో సౌటర్,కోర్ని వేయర్ డైరెక్టర్ ఆఫ్ ఫారెన్ ఎఫైర్స్‌లతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మన్త్రులు నారా లోకేష్, యనమల, అధికారుల బందం భేటీ అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూరిచ్ టెక్నాలజీ వినియోగం, ఇన్నోవేషన్‌లో ఆదర్శంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పుకోసం అనేక అధునాతన టెక్నాలజీలు వినియోగిస్తున్నామన్నారు. సరైన సమయంలో ఆంధ్రప్రదేశ్, జూరిచ్ ప్రభుత్వాల మధ్య సిస్టర్ స్టేట్ ఒప్పందం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో సిస్టర్ స్టేట్ ఒప్పంద పత్రాలు జూరిచ్, ఆంధ్రప్రదేశ్ అధికారులు మార్చుకున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ, లైఫ్ సైన్స్, అర్బన్, రీజనల్ డెవలప్‌మెంట్‌లో పరస్పర సహకారం కోసం ఒప్పందం కుదుర్చుకున్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జనవరి 2018
7



గిరిజన గర్జన విజయవంతం చేయాలి

పార్వతీపురం,సూర్యబ్యూరో: బోయ కులస్తులను ఎస్టీ జాబితాల్లో చేర్చేందుకు ప్రభుత్వ చేపడుతున్న చర్యలను అడ్డుకునేందుకు ఈనెల 28న పార్వతీపురంలో నిర్వహించనున్న గిరిజన గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగూరు మాజీ ఎమ్మెల్యే, గిరిజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలక లక్ష్మణమూర్తి అన్నారు. సోమవారం సూర్యబ్యూరోతో మాట్లాడుతూ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో 35 తెగలుగా ఉన్న 30 లక్షలమంది గిరిజనులు ఉన్నా జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం గిరిజన సంక్షేమం పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఇందులో భాగంగానే బీసీఏలో ఉన్న సుమారు 50 లక్షల మంది బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సిద్ధమవ్వడం అన్యాయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ స్వార్థం కోసం బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చుతామని చెప్పి కులాలు మధ్య చిచ్చుపెట్టడం సరికాదన్నారు. ఎస్టీ జాబితాలో కొత్తవారిని చేర్చే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం జస్టిస్ లోకూర్ కమిటీ నియమించిందని, కమిటీ నిర్దేశిత ప్రామాణికాల ప్రకారం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం బోయలకు లేవన్నారు. ఇప్పటికే గిరిజనుల రాజ్యాంగ హక్కులైన 1/70 చట్టం, పీసా, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, అటవీహక్కుల గుర్తింపు చట్టాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈనెల 28న పార్వతీపురంలో నిర్వహించనున్న బహిరంగ సభకు గిరిజన ఉద్యోగులు, సంఘాల నాయకులు, గిరిజనులంతా పెద్దఎత్తున హాజరవ్వాలన్నారు.

మేలో ప్రతి రైతులకు 4 వేలు అందజేత

- గోదావరి జలాలతో సాగునీరు అందిస్తాం
- పల్లె ప్రగతితో ప్రజల సమస్యలు తెలుస్తాయి
- ప్రజలకు చేసే సేవలే రాజకీయ జీవితాన్ని ఇస్తాయి
- రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి
- గవర్నర్‌పై కాంగ్రెస్ నాయకుల రాద్ధాంతాన్ని ఖండిస్తున్నాం
- నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు : ఎంపి సీతారాం



వరంగల్ రూరల్ – దుగ్గొండి సూర్య ప్రతినిధి : రైతులు అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడులు పెడుతున్నారనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం రెండు పంటలకు ఎకరాకు 8వేల రూపాయలను అందించనున్నదని వచ్చే మే నెలలో అర్హత గల ప్రతీ రైతుకు ఎకరాకు 4 వేల రూపాయలను ఇవ్వనున్నట్లు రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. వరంగల్‌రూరల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్ర సివిల్‌సప్లై చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టగా సోమవారం నాటికి 33వ రోజుకు చేరుకున్నది. దుగ్గొండి మండలంలోని మల్లంపెల్లి గ్రామంలో ఆదివారం రాత్రి బస చేశారు. అనంతరం సోమవారం ఉదయం వేకువజాము నుండి గ్రామంలో ఇటింటికి, వాడవాడన తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అదే మండలంలోని చద్రయ్యపల్లి, బల్వంతాపురం, బొబ్బరోనిపల్లే, గోపాలపురం, గొల్లపల్లే, దుగ్గొండి గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దితోపాటు ముఖ్యఅతిథులుగా మహబూబబాద్ పార్లమెంటు సభ్యులు ప్రోపేసర్ సీతారాంనాయక్ హాజరైనారు. ఈ సందర్బంగా గ్రామాల లోని ప్రజలు, మహిళలు, టిఆర్ఎస్ కార్యకర్తలు వారికి కోలాటాలు, డప్పు చప్పుల్లు, బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. చంద్రయ్యపల్లి, మల్లంపల్లి గ్రామలలో ఏర్పాటు చేసిన సభలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమం మొదలు పెట్టకముందే వ్యతిరేక పార్టీన నాయకులు విమర్శలకు దిగేందుకు కలుసుకున్నారని ఆరోపిం చారు. సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చని పల్లె ప్రగతీ కార్యక్ర్మం ద్వారా నియోజకవర్గ ప్రజల కష్టాలు పూర్తి స్థాయిలో తెలువడంతో పాటు ప్రత్యేక నిధులు వెచ్చించి అభివృద్ధి సాదించనున్నట్లు వివరించారు. సాగు నీరు, త్రాగు నీరు, కులవృత్తుల జీవనోపాది, అంతర్గత రోడ్లు, మౌళిక సధుపాయాలు ఉంటే గ్రామ అభివృద్ధి చెందుతుందని వాటి అభివృద్ధి కోసమే పల్లె ప్రగతి కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదావరి జలాలను కాలువల ద్వారా చెరువు లు నింపి ప్రతీ ఎకరాకు నీరందిస్తామని తెలిపారు. ఇంటింటికి మినరల్ వాటర్ అందించేందుకు మిషన్‌భగీరథ కార్యకరమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోడ్డు పనులను చేపట్టి గత మూడు సంవత్సరాలుగా కుట్రపూర్వకంగా పనులను పెండింగ్‌లో పెట్టాడని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ప్రజలకు సేవలు చేస్తేనే రాజకీయ జీవితం ఉంటుందని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం కుటీరపరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సీడి రుణాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఎంపి సీతారాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాలేశ్వరంలో ప్రాజెక్టు పనులను పరిశీలించి ప్రభుత్వాన్ని మెచ్చుకున్న రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపనలు బాదగా ఉన్నాయని అందుకు ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూంలు అందిస్తుందని, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపనలు నమ్మకూడదని అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి పవర్ ఫైనాన్స్ నిధుల ద్వారా 1 కోటి 77 లక్షలతో వివిద గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశామని, మరో 1 కోటి 83 లక్షలతో సోలార్ లైట్లు, 400 సింగిల్‌పోల్ లైట్లను ఇవ్వనున్నట్లు హామి ఇచ్చారు. నర్సంపేట నియోజికవర్గంలో మిరుప ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిద గ్రామాలలో వివిద పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, గొల్లపల్లి సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కుక్కముడి సుశీలకమలాకర్, జెడ్పిటిసి సుకినె రజిత రాజేశ్వర్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, టిఆర్ఎస్ ఎన్నారై ఫోరం అదికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్, సర్పంచులు బైరి అలితరమణారెడ్డి, చందన, ఎంపిటిసిలు శ్రీలత, సాయి కుమార్, నాయకులు పొన్నం మొగిళి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆదిరెడ్డి, పల్లాటి జైపాల్‌రెడ్డి, తోకల నర్సింహరెడ్డి, చందూగౌడ్, బొమ్మనేని సుధాకర్ రెడ్డి, ఆదిరెడ్డి, సుద్దపెల్లి జైపాల్‌రెడ్డి, బూర రాజు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాల పెంపు ఉన్నాట్టా ... లేనట్టా?



- రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ
- పెంపు సాధ్యం కాదని అనేకసార్లు చెప్పిన అటార్నీ జనరల్
- రాజ్యాంగసవరణ జరగాల్సిందేనని స్పష్టీకరణ
- అయినా పట్టు వదలని చంద్రులు
- పెంపుఫైల్ హెూమ్‌శాఖ నుంచి న్యాయశాఖకు వెళ్లిందని పుకార్లు
- ప్రధాని సానుకులంగా ఉన్నారని జోరుగా ప్రచారం

(మేజర్‌న్యూస్,బ్యూరో–ఖమ్మం) : నియోజకవర్గాల పెంపు విషయం మరోసారి తెరపైకి వచ్చింది. ఇదిగో పెంపు జరుగుతుంది. అదిగో పెంపు జరుగుతుందని ప్రచారం జోరుగా జరుగుతున్న నేపద్యంలో ఇది ఎంతవరకు నిజం. పెంచేందుకు ఆవకాశం ఉందా? ఉంటే ఏవిధంగా నియోజకవర్గాలను పునర్విభజన చేస్తారు. విధి విదానాలు ఏమిటనే చర్చపై ఆశక్తి నెలకొన్నది. రాజ్యాంగంలో పొందపరిచిన ప్రకారం ప్రతి 20 సంవత్సరాలకొకసారి దేశవ్యాపితంగా ఉన్న నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. పెంపుకు కొన్ని విధివిదానాలు ఉన్నాయి. వాటి ప్రకారం జనభా,ప్రాంతాలు, జిల్లాలు, రాష్ట్రాల వారీగా రిజర్వేషన్లుపై సవివరమైన పరిశీలన జరిగిన అనంతరం ఎన్నికల సంఘం ఒక నిర్ణయానికి వస్తుంది. ఎన్నికల సంఘం కేంద్రప్రభుత్వ సూచనలమేరకు కొన్ని మార్పులు చేర్పులు చేసే ఆవకాశం ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘానిదే తుది నిర్ణయం. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోతున్న సందర్బంగా రెండు రాష్ట్రాలలోని ప్రజలను పెప్పించేందుకు విభజన హామిలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. అందులో నియోజకవర్గాల పెంపు కూడా ఉంది. విభజనచట్టంలో నియోజకవర్గాల పునర్విభజన ఉండటంతో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే కంఠంతో దీనిపై పట్టుపడుతున్నారు. రాష్ట్రాలలో ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి కూర్చొని చర్చించుకోవాల్సిన ఆంశాలు అనేకం ఉన్నప్పటికి వీటిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. దీనిపై విమర్శలు కూడా ఉన్నాయి. విభజన చట్టంలోని అనేక ఆంశాలు ఉన్నా వాటిని గూరించి పెద్దగా పట్టించుకోకుండా రాజకీయఅవసరాలకోసం కేంద్రపై వత్తిడి తెస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని పార్లమెంట్‌సాక్షిగా ఇచ్చిన హామి ఏమైందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రత్యేకహోదాపై ఆంధ్రప్రదేశ్‌లో అనేక ఆందోళనలుకూడా జరిగాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి ప్రధానిని కలిసి నియోజకవర్గాల పెంపుపై పట్టుపడుతున్నాయి. రాష్ట్ర పతి ఎన్నికల సందర్బంగా ప్రధాని అంగీకరించారని ఎన్నికలు అయిన వెంటనే పార్లమెంట్‌లో బిల్లు పెట్టనున్నారని లీకులు వదిలారు. హోంశాఖ ఇప్పటికే క్లియరెన్సు ఇచ్చిందని , న్యాయశాఖవద్ద బిల్లుఉందని రకరకాల ప్రచారం జరిగింది. తీరా రాష్ట్రపతి ఎన్నికలు అయిపోవటం ప్రధాని విదేశీపర్యనలకు వెళ్ళటం రావటం అనేకసార్లు జరిగింది. కాని తెలుగురాష్ట్రాల నియోజకవర్గాల పెంపు బిల్లు అడుగు కూడా ముందుకు పడలేదు. నిజంగా కేంద్రం రెండు తెలుగురాష్ట్రాలలో నియోజకవర్గాల పెంపుకు సానుకులంగా ఉండి పెంచితే అటు ఆంధ్రప్రదేశ్‌లో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు తెలంగాణలో 33 నియోజకవర్గాలు పెరిగే ఆవకాశం ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 175, తెలంగాణలో 119 నియోజకవర్గాలు ఉన్న సంగతి విధితమే . అవి వరసగా 175, 152 కానున్నాయి. పార్లమెంట్‌లో అనేక సార్లు తెలుగురాష్ట్రాలలో నియోజకవర్గాల పెంపు విభజనచట్టం హామిలపై ఉభయసభల్లోనూ పార్లమెంట్ సభ్యులు లిఖితపూర్వక పశ్నలు అడిగారు. దానికి హోంమంత్రిత్వశాఖ నుంచి నియోజకవర్గాల పెంపు రాజ్యాంగసవరణతో ముడిపడిఉన్నందన సాధ్యంకాదని స్పష్టమైన సమాధానం వచ్చింది. రాజ్యాంగసవరణ చేయకుండా నియోజకవర్గాల పెంపు సాధ్యంకాదని సాక్షత్తు పార్లమెంట్‌లోనే చెప్పినప్పటికి తిరిగి అదే అదే ప్రస్తావించటం జరుగుతునే ఉంది. 2026లో మాత్రమే నియోజకవర్గాల పునర్విభజనకు ఆవకావం ఉందని స్పష్టంచేశారు. ఒకవేళ పెంపు జరగాల్సి వస్తే రాజ్యాంగసవరణ జరగాల్సిందేనని అటార్నిజనరల్ కూడా తేల్చిచెప్పారు. దీనిపై కేంద్ర ఏలాంటి వైఖరి తీసుకుంటుందనేదే ఆశక్తికరంగా మారింది. రాజకీయఅవసరాలకోసం మార్చాల్సి వచ్చిన బీజేపీకి ఆవగింజంత ఉపయోగం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. బీజేపీ నేతలకుకూడా పెంపు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగదని అంటున్నారు. కాని రెండు రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు మంత్రులు పెంపుపై గంపెడశాలు పెట్టుకున్నారు. పార్టీలు మారిన వారికి నియోజకవర్గాల కేటాయింపు అంతకు ముందు తమ పార్టీలో ఉన్న వారికి ఆవకాశం కల్పించాలంటే నియోజకవర్గాల పెంపుతోనే సాధ్యమని లేకపోతే తమకు నష్టం జరుగుతుందనే అభిప్రాయంతో ఉన్నారు. దీనిపై ప్రతిరోజు ఆరా తీస్తున్నారు. తమకు తెలిసిన కేంద్ర అధికారుల నుంచి కూడా సమాచారం రాబట్టేందుకు ప్రయత్నచేస్తున్నారు. వచ్చేపార్లమెంట్‌లో నియోజకవర్గాల పునర్విజనబిల్లు కచ్చితంగా ఉంటుందనే అభిప్రాయాలను సైతం కొందరు మంత్రులు వ్యక్తంచేస్తుండగా పార్లమెంట్ సభ్యులు మాత్రం అందుకు ఆవకాశమే లేదని అంటున్నారు. ఇంతకి పెంపు ఉన్నట్లా.... లేనట్లా అనే విషయాలను ఆశావాహులు ఆరాతీస్తున్నారు. తెలంగాణలో ఇప్పడు పెంపు జరిగితే ఏమిటి జిల్లాల సంఖ్య పెరిగింది. కొన్ని నియోజకవరాగలు రెండు జిల్లాల పరిధిలో ఉండగా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధి మూడు నాలుగు జిల్లాలకు చేరింది. పెంపు జరిగితే ఏఏ జిల్లాలలో ఎన్ని సీట్లు పెరుగుతాయి. నిజంగా పెరిగితే జనరల్ సీట్లా, రిజర్వుడ్ సీట్లా అనే దానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో 7 రిజర్వుడ్ నియోజకవర్గాలే కావటం గమనార్హ, వీటిలో కూడా 5 ఎస్టీలకు , రెండు ఎస్సీలకు రిజర్వుడ్‌గా ఉన్నాయి. కేవలం మూడు మాతరమే జనరల్ నియోజకవర్గాల్లో ఉండగా వాటిలో కొత్తగా ఎర్పడిన భద్రాద్రి కొత్తగూడె ం జిల్లాలో కేవలం ఒకటి మాత్రమే జనరల్‌సీటు ఉంది. మిగతా 4 ఎస్టీరిజర్వుడ్ నియోజకవర్గాలుగా ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రెండు జిల్లాల్లో రెండు పెరుగుతాయని అంటున్నారు. నియోజకవర్గానికి లక్ష 60వేలనుంచి లక్షా 80 వేల ఓట్లకు మించకుండా ఉండే విధంగా పునర్విభజన జరిగే ఆవకాశం ఉందని తెలుస్తుంది. ఆరకంగా ఖమ్మం జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ ఒక నియోజకవర్గంగాఉంచి రూరల్ ప్రాంతను విడదీసి పాలేరులో ఉన్న ఖమ్మం రూరల్‌ను కూడా కలపటంతో పాటు రఘునాధపాలెం, కొనిజర్ల మండలాలను కలుపుతూ కొణిజర్లలేదా ఖమ్మంరూరల్ నియోజకవర్గం చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తుంది. అదే విధంగా కల్లూరు కేంద్రంగా మరో నియోజకవర్గం చేయాలనే ఆలోచన ఉన్నట్లు సమాచారం. అయితే దమ్మపేట నియోజకవర్గం కేంద్రంగా దమ్మపేట, చంద్రుగొండ, కల్లూరు, జూలూరుపాడు, తల్లాడలను కలిపి ఒక నియోజకవర్గం చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తుంది. పాల్వంచ కేంద్రంగా నియోజకవర్గంపై కూడా ఆలోచనచేస్తున్నట్లు సమాచారం. చివరకు ఎక్కడ నియోజకవర్గాలు పెరుగుతాయోకాని తమకు అనుకూలంగా ఉండాలనే యోచనలో రాజకీయనాయకులు పావులు కదుపుతున్నారు. అయితే ఎన్నికలకు మరో సంవత్సరకాలమే ఉన్నందున అప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తి అవుతుందా? లేదా? అనే సందేహలు కూడా ఉన్నాయి.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి



సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలైన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం చేందాలయని కోరుతూ టిమాస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిమాస్ జిల్లా కన్వీనర్ దీరావత్ రవినాయక్, చైర్మన్ వసంత సత్యనారాయణ పిళ్లే, జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు ముల్కలపల్లి రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రాచరిక కుటుంబ పాలన కొనసాగుతుందని నినదించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టాక దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని సెంటుభూమి కూడా ఇవ్వలేదన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని తెలపి తన నియోజక వర్గం సిద్దిపేటలో 400 ఇండ్లు కట్టించి గొప్పలు చెప్పుకుంటున్నారు అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందక 3,600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో అవినీతి రాజ్యమేలుతుందని రాబోయో ఎన్నికల్లో ప్రజలు నీకు గోరి కట్టడం ఖాయమన్నారు. కమ్యూనిష్టులను విమర్శించే నాయకులు పుట్టగతులు లేకుండా పోయారని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ టిడిపి,కాంగ్రెస్ పార్టీలకు బయపడుట లేదని కమ్యూనిష్టులు అంటే భయంపుట్టిందన్నారు. బహజన లేఫ్ట్‌ఫ్రెంట్ ద్వారా టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు జిల్లా నుండి అధిక సంఖ్య లో ప్రజలు తరలి వచ్చారు. కోలాటా లు, నాటకాల ద్వారా టిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టారు. ఈకార్యక్రమంలో టిమాస్ రాష్ట్ర కమిటి సభ్యురాలు మల్లు లక్ష్మి, సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోటా రమేష్, మల్లు నాగార్జున్‌రెడ్డి, ఖలిద్ అహ్మద్, తలమల్ల హస్సేన్, పారెపల్లి శేఖర్‌రావు, మంగ్తానాయక్, బోడ శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట
- త్వరలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ఆయన మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి పిల్లలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయన డార్మిటరిని తనిఖి చేసి అక్కడ నిర్వాహణ విషయమై అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్టు అదనంగా ఏర్పాటు చేయాలని పాఠశాలకు పూర్తిగా ప్రహరిగోడ నిర్మాణం చేయాలని, పాఠశాల భవనాలకు సున్నం చేయాలని అన్నారు. అనంతరం రూ. 3.45కోట్లతో నిర్మాణంలో ఉన్న కొత్త డార్మేటరి డైనింగ్‌హ ల్ నిర్మాణం పూర్తి కాకపోవడంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వెలిబుచ్చారు. 2018 కల్లా నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలన్నారు. అనంతరం పిల్లలతో భోజనం ఇస్తున్నది మెను ప్రకారం కూరలు ఇస్తున్నది, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలకు హెల్త్, హైజినిక్ కిట్‌సను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ విద్యా వ్యవస్థలకు పటి ష్టంచేయాలనే దృడసంకల్పంతో ఉందన్నారు. ప్రబుత్వం విద్యా సంస్థలో అకాడమిక్ బ్లాక్‌ల సిబ్బంది, మౌళిక సదుపాయాల కల్పనకు మంజురు ఇచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలు,35 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్ద సంఖ్యలో గురుకులలలో ఈ ప్రభుత్వం వచ్చిన 3 సంవత్సరాలలో ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం రాకముందు 296 గురుకులాలలుంటే ఈ మూడు సంవత్సరాలలో అదనంగా 470 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమిషన్‌ను భర్తికి చర్యలు తీసుకున్నామని, పరిక్షలు, ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని త్వరలో భర్తీ చేసానని అన్నారు. 2018–19 సంవత్సరంలో తెలంగాణాలోని 35 గురుకుల పాఠశాలలను జూనియర్ కాలేజిలు అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఇప్పుడున్న 37 గురుకులాలకు తోడుగా మరోక 29 గురుకులాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక బాలుర, ఒక బాలికల గురుకులాలు ఉండేట్లు చర్యలు తీసుకుంటామన్నారు. జనవరి 1 2018 నుండి గురుకులాలో కొత్త మెను అమలు చేస్తున్నట్లు నెలలో 6 సార్లు నాన్‌వెజ్‌ఇస్తున్నట్లు ప్రతి రోజు 50గ్రాముల నెయ్యిఇస్తున్నట్లు, పిల్లల సమగ్ర ఎదుగుదలకు పౌష్టికాహారం అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యకే పెద్దపీట వేస్తుందని, బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యనిస్తు విద్య అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతు జిల్లాలో 100శాతం డిజిటల్ తరగతుల ఏర్పాటు గత సంవత్సరాలలోనే చేసినట్లే విద్యపై దృష్టి పెట్టినట్లు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఉత్తెజం కార్యక్రమం చేపట్టినట్లు, విద్యావాలంటీర్ల టీచర్ల రెగ్యులైజేషన్ చేసి ప్రత్యేక తరగతులు నిర్మాహించి గత సంవత్సరం పదో తరగతిలో 57.35 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అసంపూర్తి టాయిలెటలకు, బాత్‌రూంలకు, సున్నం వేసుటకు రూ. 10లక్షలు మంజురు చేస్తామన్నారు. అనంతరం కొడిమ్యాల మండలంలోని జెన్‌టియు కళాశాలను ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి సందర్శించారు. కళాశాలలో మౌళిక వసతులు, విద్యాభోధన తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులకు విద్యా భోధనలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకూడదని ఆదేశించారు. విద్యార్థులను కళాశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ, జడ్పిచైర్‌పర్సన్‌తుల ఉమ, జేసి రాజేషం, జగిత్యాల ఆర్డివో డా, జి .నరేంధర్, డిఈఈ వెంకటేశ్వర్లు, సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సోసైటి కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, ఇఇ షఫి, ఎంపిపి శ్రీలత, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

జిల్లాలోని ప్రజల నుండి వస్తున్న విన్నపాలను సత్వరమే సమష్కరించాలి



సూర్యాపేట ప్రతినిధి : జిల్లా కేంద్రంలో ఈనెల 26న పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు వారియొక్క శాఖ ద్వారా అమలుచేస్తున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై శకటాలు, స్టాల్స్, ఆస్తుల పంపిణి కార్యక్రమంతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని విధులలో ప్రత్యే ప్రతిభ చూపిన అధికారులు , సిబ్బంది యొక్క వివరాలను ముందుగా అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 28 న జిల్లాలో జరుగు పల్స్‌పోలియో కార్యక్రమంలో అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని పల్స్‌పోలియోపై అన్ని సినిమా దియేటర్లలో ఆవశ్యకతపై ప్రచారం గావించాలని , వివిధ సెంటర్లు , జాతర్లు, సంతలు, బస్టాండులు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో పోలీయో చుక్కల కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలుపుతూ, వైద్య సిబ్బందితో పాటు అంగన్‌వాడి వర్కర్లు, టీచర్లు, ఐకెసి సిబ్బంది కలసి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నండి వచ్చిన వివిధ సమస్యలపై విజ్ఞప్తులు అందజేస్తున్నారని వాటిని సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

బిడ్డలకు తల్లిని గౌరవించే సంస్కృతిని బోధించడమే : మంత్రిపరిటాల సునీత



అనంతపురం,సూర్యబ్యూరో: నేటి ఆధునిక సమాజంలో అమ్మ నిరాదరణకు గురవుతోంది. రెక్కలు వచ్చిన పక్షులు ఎగిరిపోయి న చందంగా వృద్ధాప్యంలో తల్లిదండ్రులను అక్కున చేర్చుకునే బిడ్డలే కరువయ్యారు. విద్యార్థి దశలోనే అమ్మ విలువను తెలియజెప్పేందుకు ప్రభుత్వం అమ్మకు వందనం కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని ననకోట జడ్పీ హైస్కూల్‌లో అమ్మకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు విద్యార్థులు కాళ్లు కడిగారు. దీంతో తల్లులు ఉద్వేగానికి లోనైనారు. ఈ కార్యక్రమంలో మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మంత్రి మాటాడుతూ పాఠశాలలకు తల్లిని తీసుకువచ్చి ఆమె కాళ్లు కడిగించడం అంటే బిడ్డలకు తల్లిని గౌరవించే సంస్కృతిని బోధించడమేనని చెప్పారు. సరస్వతీదేవి పుట్టిన రోజు వసంత పంచమినాడు అమ్మకు వందనం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

రాష్ట్రవాప్తంగా ఈ నెల 22న విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తోంది. రాష్ట్రచరిత్రలో ఎన్నడూలేని విధంగా చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఎందరికో స్ఫూర్తి కానుందన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

ఎమ్మెల్యే ప్రభాకర్



దెందులూరు,సూర్యబ్యూరో: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు టీడీపీ నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని కొవ్వలిలో రూ. 45లక్షల వ్యయంతో నిర్మించే తాగునీటి పథకానికి ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే క్రమంలో అవసరమైన చోట రక్షిత మంచినీటి పథక నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

పేకాట ఆడుతున్న ఆరుగురి అరెస్ట్



రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ : పేకాట ఆడుతున్న ఆరుగురిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వట్టేపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ ఫయాజ్ , షహనవాజ్, కామటిపురాకు చెందిన అష్రఫ్ అలీ, కాలపత్తర్‌కు చెందిన మహ్మద్ ఉమర్, మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మహ్మద్ రెహ్మత్‌ఖాన్, చార్మినార్ మీర్‌చౌక్‌కు చెందిన ఎండీ ఉస్మాన్‌లు స్నేహితులు. వట్టేపల్లిలోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారు. విశ్వసనీయంగా సమాచారం అందుకున్న పోలీసులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెస్ట్ ఫిజిషియన్ శ్రీనివాస్‌వర్మకు వైద్యరత్న బిరుదు



వరంగల్ రూరల్ సూర్య ప్రతినిధి ,మేజర్‌న్యూస్ : వరంగల్ జిల్లా కేంద్రంలో చెస్టు ఫిజిషియన్‌గా సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు ఎం శ్రీనివాస్ వర్మకు వైద్యరత్న బిరుదు వచ్చిన సంధర్బంగా ఆయనకు వరంగల్ రూరల్ టిఎన్‌జివోస్ యూనియన్ అద్యక్షుడు రాంకిషన్ ఆద్వర్యంలో పుష్పగుచ్చాలతో సత్కరించి ఘనంగా సన్మానిం చారు. ఈసంధర్బంగా అవార్డు గ్రహీత వైద్యులు శ్రీనివాస్‌వర్మ మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందిచడంలో ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలి పారు.

యూనియన్ అధ్యక్షుడు రాంకిషన్ మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యసే వలు అందించడంతో పాటు , పేద విధ్యార్థులకు, వికలాంగులకు తన వంతు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిచాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు మధుసుధన్, గౌతం, ఎండి అజహార్‌లతో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి బుస్సాని రమేష్ లు పాల్గొన్నారు.

చింతపల్లి గూడను గ్రామ పంచాయతీగా గుర్తించాలి : గ్రామ ప్రజలు



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాందాస్‌పల్లి అనుబంధ గ్రామం చింతపల్లిగూడను గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు రాందాస్‌పల్లి గ్రామ సర్పంచ్ ఏ.శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. చింతపల్లిగూడ ప్రజలు గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే ఒక ఊరు దాటి పోవాలని, ఊరు నుంచి గ్రామ పంచాయతీ 3 కిలోమీటర్లు ఉంటుందన్నారు. చిన్నపిల్లలు అంగన్‌వాడీ స్కూల్, ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నా 3 కిలోమీటర్లు వెళ్లాల్సిందేనన్నారు. కావున ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు చింతపల్లి గూడ ప్రజలకు సహాయం అందించి గ్రామ పంచాయతీగా గుర్తించాలని కోరారు. ఇందుకు స్పందించిన రాందాస్‌పల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అమ్మను ప్రతిఒక్కరూ గౌరవించాలి : మంత్రి దేవినేని

విజయవాడ, సూర్య బ్యూరో : చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టినరోజు వసంత పంచమిని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో 'అమ్మకు వందనం' అనే కార్యక్రమానికి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. జి.కొండూరు మండలం వెలగలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమాన్ని మంత్రి ఉమా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మలు గౌర వించే వారే మన కుటుంబ వ్యవస్థ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందని ఏలాంటి సందేహం లేదని అన్నారు. కుటుంబ వ్యవస్థకు పునాది అయిన అమ్మను ప్రతిఒక్కరూ గౌరవించాలని పిల్లలకు చిన్నతనంలోనే బోధించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. నేటి తరానికి ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించిన కార్యక్రమం అమ్మకు వందనం... పాఠశాలలకు తల్లిని గౌరవంగా తీసుకువచ్చి ఆమె కాళ్లు కడిగించటం అంటే పెద్దలను గౌరవించే సంస్కృతి భోధించడమే ఈ కార్యక్రమ విశేషం అని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆరోజు పాఠశాలలకు ఆహ్వానించి విద్యార్థులకు ఆశీర్వాదం అందజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 5 వేల ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నా మన్నారు. ఇందుకు గాను ఒక్కో పాఠశాల కు రూ.2500 చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక ప్రతిజ్ఞను రూపొందించామన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



ప్రకాశం జిల్లాలో టిడిపిలోకి భారీగా చేరికలు

- దొనకొండకు చెందిన రెండు వేల మందికి పార్టీ తీర్థం
- మంత్రి శిద్ధా రాఘవరావు సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోనే దర్శి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మంత్రి నివాసంలో



దొనకొండ మండలానికి చెందిన రెండు వేల మంది వైకాపా కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సీఎం ఆసక్తి చూపుతున్నారని, దర్శి నియోజకవర్గ పరిధిలో రూ.1800 కోట్లు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు. కురిచేడులో రూ. 30 కోట్లతో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. దర్శి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ ప్రజలు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, దొనకొండలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడి ప్రజలకు ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గత ఇరవై ఏళ్లలో జరగని అభివబుద్ధిని మూడున్నరేళ్లలో చేసి చూపామన్నారు. నియోజకవర్గ కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, ఫైర్‌స్టేషన్, పార్కును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్‌అండ్‌బి రహదారులను డబుల్ రోడ్లుగా నిర్మించామన్నారు. బ్రిడ్జిలు, సిమెంట్‌కాలువలు పూర్తి స్థాయిలో నిర్మించామన్నారు. ముండ్లమూరు మండలంలో రూ.120 కోట్లతో సాగునీటి ఎత్తిపోతల పథకాల నిర్మాణం వల్ల 15వేల ఎకరాల ఆయకట్టు భూములు సాగులోకి వచ్చాయని చెప్పారు. దొన కొండలో రాబోయే మూడు నెలల్లో పరిశ్రమలు స్థాపించడానికి చర్యలు తీసుకోబోతున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రజలపై కక్ష సాధింపులు



ఉండబోవన్నారు. అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నామని వివరించారు. కార్యక్రమంలో దొనకొండ మాజీ మండల పార్టీ అధ్యక్షులు శివకోటేశ్వరరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ మోడీ వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసి ఛైర్మన్ ఆర్. వెంకటయ్య, మాజీ సర్పంచ్ దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, బసిరెడ్డిపల్లి, మంగినపుడి, అనంతవరం, సంఘాపురం, పెద్దన్నాపాలెం, బ్రాహ్మణపేట, గంగదేవుల పల్లి, ఎర్రబాలెం, దొనకొండ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం



సూర్య జనరల్ బ్యూరో అమరావతి: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లాంలోని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళాలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి పత్తిపాటి పుల్లారావుతో కలిసి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ సంవత్సరం మొదటి అర్ధ సం.లో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో గ్రోత్ రేట్ 25.60 శాతం సాధించి దేశంలోనే మొదటి స్థానం సాధించిందని మంత్రి వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులకు భూసార పరీక్షా పత్రాలను అందించడం జరిగిందన్నారు. భూసార పరీక్షల ఆధారంగా రైతులకు 100 శాతం సబ్సిడితో మైక్రోన్యూ ట్రిషన్స్‌కు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడి కింద 1900 కోట్ల రూపాయలు రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో ఒక్క అనంత పురం జిల్లాలోనే 1030 కోట్ల రూ. అందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం రంగంలో యాంత్రీకరణకు పెద్ద పీట వేసిందన్నారు. ఈ సంవత్సరం రైతు రథం పథకం కింద 12,800 ట్రాక్టర్‌లను రైతులకు పంపిణీ చేసినట్లుమంత్రి తెలిపారు. నకిలీ విత్తనాలు పురుగు మందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి పత్తిపాటి పుల్లారావు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్య క్రమాలను అమలు చేస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమానికి పత్తిపాడు శాసన సభ్యులు మరియు మాజి మంత్రి రావెల కిషోర్ బాబు, అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్, వ్యవసాయ శాఖ కమీషనర్ శ్రీహరి జవహర్ లాల్, అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయవిశ్వవిద్యాలయం , ఉప కులాపతి వి. దామోదరనాయుడు, విస్తరణ సంచాలకులు కె. రాజారెడ్డి, విశ్వవిద్యాలయం పాలక వర్గ సభ్యులు మేకల లక్ష్మి నారాయణ తదితరులు ప్రసంగించారు.

మోడీ పథకాలతో మరింత బలపడుతున్న బిజెపి

కేంద్ర మాజీ మంత్రి దగ్గుపాటి పురంధేశ్వరీ

నందిగామ, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలతో బిజెపిలో యువరక్తం పెరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి దగ్గుపాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. బిజెపి అసెంబ్లీ నందిగామ నియోజకవర్గ కన్వీనర్ పోరుగంటి నరసింహారావు అధ్యక్షతన సోమవారం నందిగామ గాంధీ సెంటరులో బిజెపి నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మాజీమంత్రి దగ్గుపాటి పురంధేశ్వరి ప్రసంగించారు. పనిచేసే ప్రతి ఒక్కరికి బిజెపిలో పదవులు దక్కుతాయని అన్నారు. కుటుంబ పరిపాలనకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తోం దని, కుటుంబ పరిపాలనకు బిజెపి స్వస్తి పలుకుతుందని పేర్కొన్నారు. బిజెపి పార్టీలోకి భవాని శంకర్‌ను స్వాగతం పలుకుతూ మున్ముందు మంచి నాయకుడుగా అనేక పదవులు ఆశించాలని ఆకాంక్షించారు. తాను ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఎన్టీఆర్ స్ఫూర్తిగా తాను పేద ప్రజలకు అండగా ఉంటూ పని చేస్తున్నానని చెప్పారు. బిజెపి పార్టీ రాష్ట్రంలో రోజురోజుకు పుంజుకుంటుందని అన్నారు. నందిగామ ప్రాంతంలో బిజెపి బలోపేతం అవుతుందని తెలిపారు. నందిగామ ప్రాంతంలో యువత బిజెపిలోకి వస్తున్నా రంటే అందుకు కారణంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలేనని అన్నారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ప్రజలు ఆకర్షితులై యువత బిజెపి వైపు చూస్తున్నారన్నారు. నందిగామకు చెందిన మండవ భవాని శంకర్ (నాని) బిజెపిలో చేరటం అభినందనీయం అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రజలు కట్టం కట్టారని అన్నారు. 282 సీట్లతో ప్రధాన మంత్రి ఎన్నికైన మోడీ మొదటి సారిగా పార్లమెంటులో అడుగు పెట్టిన సమయంలో నేలతల్లికి వందనం చేసి తాను



దేశంలో ప్రథమ పౌరుడుగా కాకుండా ప్రజా సేవకుడుగా పని చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 1962లో ఇందిరా గాంధీ భారత దేశ ప్రజలకు బ్యాంకులను అనుసంధానం చేస్తానని చెప్పిన నాటి నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంకులను అనుసంధానం చేయలేకపోయిందని, గత రెండు సంవత్సరాల నుండి జనధన్ యోజన పథకం క్రింద 30 కోట్ల మంది బ్యాంకు ఖాతాదారులుగా మార్చిన ఘనత నరేంద్ర మోడికే దక్కిందని వివరించారు. మొట్ట మొదటి సారి ప్రధానమంత్రి హోదాలో ఉండి స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా మరుగుదోడ్ల గురించి మాట్లాడినప్పుడు ప్రతిపక్షాలు అవహేళనగా మాట్లాడాయని, దానికి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా 43 కోట్ల మరుగుదోడ్లను దేశ వ్యాప్తంగా నిర్మించారని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో జాతీయ రహదారులను సుందర వనంగా తీర్చిదిద్దారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా ఆంధ్రాను విడదీసినప్పుడు పోలవరంకు, రాష్ట్రానికి ఏడు మండలాలను విలీనం చేసిన ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. 2019 నాటికి పోలవరం పూర్తి చేయటానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, దాని కోసం నితిన్ గడ్కారీ ప్రత్యేక పర్యటనలు చేశారని తెలిపారు. కేంద్రం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ మాదిరి గానే బిసి కార్పోరేషన్ కూడా ప్రత్యేక కమిషన్ కొరకు నరేంద్ర మోడీ బిల్లు పెడితే లోక్‌సభలో పూర్తి స్థాయి సంఖ్యా బలం బిజెపికి ఉండటంతో పార్లమెంటులో బిల్లు పాస్ చేయటం జరిగిందని, రాజ్యసభలో పూర్తిస్థాయి బలం లేకపోవటంతో కాంగ్రెస్‌తో కూడుకుని ప్రతిపక్షాలు బిసి బిల్లును అడ్డుకున్నాయని, తలాక్ తలాక్ విధానం ద్వారా మైనార్టీ మహిళలు ఎంతో మంది వీధిన పడుతున్న విషయాన్ని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బిల్లును ప్రవేశ పెడితే దీనిని కూడా రాజ్యసభలో అడ్డుకున్నారని ఈ రెండు బిల్లులకు ప్రత్యేక కమిషన్లకు పంపటం జరిగిందని అన్నారు. ప్రత్యేక హోదా లాభాలను రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ రూపాల్లో అందించటం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే దీని గురించి తెలపటం జరిగిందని గుర్తు చేశారు.

బిజెపిలో చేరిన మండవ నాని: నందిగామకు చెందిన యువ నాయకుడు, వ్యాపార ప్రముఖుడు మండవ భవాని శంకర్ (నాని) సోమవారం తన అనుచరులతో భారీ ప్రదర్శన చేసి మాజీ కేంద్ర మంత్రి దగ్గుపాటి పురందేశ్వరీ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర నాయకులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమర స్వామి, నాయకులు షేక్ బాజీ, రమేష్‌నాయుడు, తుమ్మల అంజిబాబు, రాష్ట్ర కార్యదర్శి నోముల రఘు, సగ్గుర్తి శ్రీనివాసరావు, షేక్ సైదా, రేగళ్ల రఘునాథ్‌రెడ్డి, గుడివాక అంజబాబు, మాగంటి రమణ, భండారు కేధార్‌నాథ్ శర్మ, వందేమాతరం అశోక్, గద్దె శివ బృందం పాల్గొన్నారు.

టెక్కలిలో అమ్మకు వందనం



(టెక్కలి సూర్య ప్రతినిధి) : టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం పెద్దభాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

24న 'చలో పెదగొట్టిపాడు'కు రెడీ



విజయవాడ, సూర్య బ్యూరో : గుంటూరు జిల్లా పెదగొట్టిపాడులో దళితులపై దాడులు, సాంఘిక బహిష్కరణల్ని నిరసిస్తూ 24న చలో పెదగొట్టిపాడుకు వామపక్ష, దళిత సంఘాలు ఐక్యంగా సిద్ధమయ్యాయని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు కె. రామకృష్ణ, పి.మధు వెల్లడించారు. సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీఐ నేత రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని వాపోయారు. శాంతియుతంగా తాము పెదగొట్టిపాడుకు వెళ్తామని, దీన్ని అడ్డుకుంటే, అందుకు ధీటుగా లక్షలాది మందితో ఉద్యమిస్తామని అన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆది నుంచీ దళిత వ్యతిరేక విధానాల్ని కొనసాగిస్తోందని విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ ఈ నెల 1న పెదగొట్టి పాడు దళితులపై ఆ గ్రామ పెత్తందారులు దాడులకు పాల్పడ్డారని, అప్పటినుంచి సాంఘిక బహి ష్కరణ అమలు చేస్తున్నారని చెప్పారు. దాడుల్లో గాయ పడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. దళితుల ఆత్మగౌరవంపై దాడులు కొనసాగుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ఎద్దేవా చేశారు.

31 వరకు సహస్ర చండీ సహిత మహా రుద్రయాగం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రీయ సువిధ సేవా సమితి విజయవాడ వారి ఆధ్వర్యంలో సహస్ర చండీ సహిత మహారుద్ర యాగం నగరంలోని భవానీ పురం, హెచ్‌బికాలనీలో, శ్రీకోదండ రామాలయంలో శ్రీ కంచికామకోటి పీఠాధిప తుల ఆశీస్సులతో దేశం సుభిక్షంగా, పాడిపంటలతో తులతూగుటకు జరిగే రెండవరోజు ఆధ్యాత్మిక కార్యక్రమంలో సోమవారం 66 రిత్విక్కులచే మండపారాధన గణపతి ఆవాహన, 35 రిత్విక్కులచే 3 కుండాలలో శత చండీహోమం, 2 కుండాలలో శత రుద్రా హోమం, అదే సమయంలో 18 మంది రిత్విక్కులచే నవగ్రహ, చండీ గణపతి పారాయణాలు 15 మంది రిత్విక్కులచే జపాలు నిర్వహించారు. ఈరోజు సుందరకాండ పారాయణాలు, చండీ శతపారాయణాలు, చతుర్వేద పారాయణాలు, నవగ్రహ జపాలు, మహా లింగార్చన జరిగాయి. ఈ కార్యక్రమంలో యనమండ్ర మల్లయ్య శాస్త్రి, పొన్నపల్లి గణపతి శర్మ, యనమండ్ర ఉమాకాంత్, రమాకాంత్, శ్రీ శివ రామ భక్తమండలి కార్యవర్గం అధ్యక్షులు పమ్మి సూర్యకుమార్, ఉపాధ్యక్షులు పోలు సాంబశివరావు, అవసరాల సీతారాముడు, జింక చక్రధర్, గోకవరపు శ్రీనివాస్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్‌శాఖ అధికారుల డైరీ ఆవిష్కరణ

విజయవాడ, సూర్య బ్యూరో : ఉద్యోగులు ఎవరికి వారు స్వీయ నియంత్రణతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎక్సైజ్ శాఖా మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. సోమవారం ఎక్సైజ్ శాఖ అధికారుల డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎక్సైజ్ శాఖా మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ పాల్గొని డైరీనీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ కు మంచి పేరు తేవడానికి ఉద్యోగుల సహకారంతో నావంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఎక్సైజ్ శాఖ అభివృద్ధిలో ఉద్యోగులు సహాయ సహకారాలు అందిస్తున్నారని అందుకు వారిని అభినందిస్తున్నానన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు లేకుండా, బెల్టు షాపులు లేకుండా ఉద్యోగులు తమ వంతు బాధ్యతను నిర్వహించి అరికట్టడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని అదేవిధంగా సంక్షేమానికి పెద్ద ఎత్తున చేయూతను చేస్తుందన్నారు. డైరీ ఆవిష్కరణ డిసెంబరు 31న పెట్టుకుంటే ఉద్యోగులకు ఉపయుక్తంగా వుంటుందన్నారు. ఎక్సైజ్ శాఖ కమీషనరు లక్ష్మినరసింహ మాట్లాడుతూ గత 9 నెలల కాలంలోనే ప్రభుత్వానికి 12 వందల కోట్ల రూపాయల ఆదాయం ఇవ్వగలిగామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 వందల కోట్ల రూపాయలతో సొంత భవనాలు నిర్మించేందుకు ఆర్థికమంత్రి యనమల భరోసా ఇచ్చారన్నారు. ఉద్యోగులకు అనుకున్న విధంగానే సంవత్సరాంతరం లోపు ప్రమోషన్లు ఇవ్వ



డం జరుగుతుందన్నారు. ఎపి ఎన్‌జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు పి. అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వం ఆర్థికలోటు వున్నప్పటికి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో సానుకూలత దృక్పదాన్ని అవలంభిస్తున్నదన్నారు.

పశ్చిమ కృష్ణా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లా డుతూ ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎపి ఎన్‌జీవో అసోసి యేషన్ మద్దతు ఎల్లపడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంచాలకులు వెంకటేశ్వరరావు, ఏపీ ఎన్‌జీవో అసోషియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, కార్యదర్శి రమణ, 13 జిల్లాల నుండి ఎక్సైజ్ శాఖ అధికార్లు పాల్గొన్నారు.

హంద్రీ-నీవా పై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, సూర్య బ్యూరో : 2009 నుండి 2013 వరకు పోలవరం పనులు ఎందుకు ఆగాయో జగన్ ప్రజలకు తెలపాలని, హంద్రీ-నీవాపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు పోలవరం ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. డయాఫ్రమ్ వాల్, దిగువ కాపర్ డ్యాం పనులను మంత్రి పరిశీ లించారు. కాంక్రీట్ పనులు వేగవంతానికి నవయుగా ఏజెన్సీ ముందుకొచ్చిం దన్నారు. ఫిబ్రవరి నుంచి రైతులు ప్రాజెక్టు సందర్శనకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 2019కి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తామని మంత్రి ఉమా స్పష్టం చేశారు.

కార్పొరేషన్‌ల ద్వారా ఋణాలు పొందగోరే అభ్యర్థులు
'మీ సేవ' ద్వారా దరఖాస్తు చేసుకోవాలి



సూర్య జనరల్ బ్యూరో అమరావతి: జిల్లాలో ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్, కావు, బ్రాహ్మిణ్ కార్పోరేషన్‌ల ద్వారా ఋణాలు పొందగోరే అభ్యర్థులు 'మీ సేవ' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. సోమవారం, జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జరిగిన 'మీ కోసం' పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న సందర్భంలో రుణాల కోసం అర్జీలను ఇస్తున్న అభ్యర్థులను ఉద్దేశించి కలెక్టర్ శ్రీ శశిధర్ పై విధంగా స్పష్టం చేశారు. జిల్లా నలుమూలల నుండి అనేక మంది అభ్యర్థులు మీ సేవలో దంఖాస్తు చేసుకునే విధానం తెలియక గుంటూరు జిల్లా కేంద్రానికి వచ్చి మీ కోసం కార్యక్రమంలో దరఖాస్తులు ఇస్తున్నారని, ఏ ప్రాం తం వారు ఆ ప్రాంతంలోని మీ సేవలో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని జిల్లాలో వివిధ కార్పొరేషన్ ల ద్వారా ఋణాలు పొందాలనుకునే అభ్యర్థులు జూన్ మాసంలో ఆన్ లైన్ ద్వారా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని, సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి రానవసరం లేదని ఆయన పేర్కొన్నారు. స్వయంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం తొలగించిందని, ఏ ఋణం కావలసినా ఆన్ లైన్ ద్వారానే మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 'మీ కోసం' కార్యక్రమంలో ఆర్థిక సహాయం కోసం వచ్చిన నాదెండ్ల మండలం బుక్కాపురం గ్రామ వాసి శ్రీ శివప్రసాద బాబు, తానూ గత 10 సంవత్సరాల నుండి వ్యవసాయం సాగు చేస్తున్నానని, గత 4 సంవత్సరాల నుండి ఏ పంట వేసిన నష్టం వచ్చి ఆర్థిక ఇబ్బందులలో వున్నానని, తనను ఆదుకోవాలని కలెక్టర్ శశిధర్ ను కోరారు.


ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలి : కోడెల



సూర్యబ్యూరో అమరావతి: వచ్చే నెల 13 న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభ, సభాపతి డా. కోడెల శివ ప్రసాద రావు అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందరేంగా కోటప్పకొండ దిగువున, ఎగువున చేయవలసిన ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులతో ఆయన సమీక్షించారు.

మహా శివ రాత్రి సందర్భంగా కోటప్పకొండలో ఉత్సవాల నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసిందని సభాపతి డా. శివ ప్రసాద రావు వెల్లడించారు. కొండ దిగువ నుంచి ఎగువకు వెళ్లేందుకు రోప్ వే నిర్మాణానికి వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే శంకుస్థాపన చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణం పూర్తి అయితే వ ద్దులు ఎగువ కొండకు వెళ్లేందుకు వీలుగా ఉంటుందన్నారు. 24 శాఖలు చేయవలసిన ఏర్పాట్లను పర్యవేక్షించ వలసి ఉంటుందన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేట ప్రాంతాల నుండి భక్తులు కోటప్పకొండ చేరేందుకు ఎక్కువ సంఖ్యలో ఆర్.టి.సి. బస్సులను నడపాలని చెప్పారు. అలాగే భాక్తులకు ఏ విధమైన అంటూ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను, వైద్య అధికారులు, సిబ్బందిని తగినన్ని మందులతో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరంతరం తాగు నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. రహదారులలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించేందుకు వివిధ రకాల సాంస్కృ తిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు స్నానాలు చేసే కాలువల వద్ద గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. మహా శివరాత్రి రోజున కొండ ఎగువకు కార్లను గాని, ట్రాక్టర్లను గాని అనుమతించ వద్దని, ఎవరైనా సరే దిగువ నుండి ఎగువకు బస్సులలోనే వెళ్ళవలసి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్యాన్ని నిరంతరం అమలు చేయాలని సంబంధిత అధికారులను సభాపతి ఆదేశించారు. 12, 13, 14 తేదీలలో కోటప్పకొండ పరిసర ప్రాంతాలలో వైన్, బార్ దుకాణాలను తప్పనిసరిగా మూయించాలని చెప్పారు. కోటప్పకొండ తిరునాళ్ళు విజయవంతంగా ముగిసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ, గత అనుభవాలను ద ష్టిలో ఉంచుకుని కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శనానికి వచ్చే భక్తులకు ఏ విధమైన అంతరాయం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దర్శనానికి వచ్చి, తిరిగి వెళ్ళే భక్తులకు ఆధ్యాత్మిక భావన కలిగే రీతిలో ఏర్పాట్లు ఉండాలన్నారు. గ్రామీణ ఎస్.పి. సిహెచ్. వెంకట అప్పల నాయుడు మాట్లాడుతూ, భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా, అవ్వాంఛానీయ సంఘటనలకు తావు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తొలుత కోటప్పకొండ దిగువ నుండి ఎగువ వరకూ జరుగుతున్నా అభివృద్ధి పనులను సభాపతి, కలెక్టర్, గ్రామీణ ఎస్.పి. పరిశీలించారు. స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్.2 ఎం.వెంకటేశ్వర రావు, నరసరావుపేట ఆర్.డి.ఒ. రవీందర్, ఆలయ ధర్మకర్త శ్రీ రామక ష్ణ, కార్య నిర్వాహనాదికారి బైరాగి, వివిధ శాఖలకు చెందిన జిల్లా, డివిజన్ అధికారులు పాల్గొన్నారు..

'దళిత తేజం-తెలుగుదేశం' కి శ్రీకారం



విజయవాడ, సూర్య బ్యూరో : ఈ నెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దళితవాడల్లో దళిత తేజం – తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దళితులకు పార్టీని మరింత చేరువచేయనున్నామన్నారు. దళిత వాడల్లో ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి, ఎస్సీల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించనున్నట్లు మంత్రి తెలిపారు. సచివాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని మంత్రి జవహర్ అన్నారు.

ఇగ్నోలో జనవరి 2018 సెషన్‌కు ప్రవేశాలకు దరఖాస్తులు

విజయవాడ, సూర్య బ్యూరో : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం ప్రాంతీయ కేంద్రం జనవరి 2018 సెషన్‌కు సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, పిజీ ప్రొగ్రాములకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈనెల 31వ తేదీలోవు పూర్తి చేవచ్చునని ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డా.దోనేపూడి రామాంజనేయశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. సీఏ, ఐసిడబ్ల్యుఎ, కంపెనీ సెక్రటరీ షిప్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల కొరకు బికాం (ఎ, ఎఫ్), బిసిఎ ఓఎం (సిఎ, ఎ), బికాం (ఎఫ్, సిఎ), ఎంకాం (బిపి, సిజి), (ఎఫ్,సిజి), (ఎంఎ, ఎఫ్ఎస్) ప్రోగ్రాముల దరఖాస్తు ఫారం రూ. 750లు చెల్లిం చాల్సివుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ ప్రోగ్రాములకు ఎలాంటి రుసుం చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రానికి ఈనెల 31లోవు చేరాలన్నారు. అదనపు సమాచారం కోసం 9441929218 నెంబరులో సంప్రదించవచ్చున్నారు. చేనేత కార్మికులు, వారి పిల్లలు ఇగ్నో ద్వారా బిపిపి (బ్యాచులర్ ప్రిపరేటరీ ప్రోగ్రాం) ఉచితంగా పూర్తి చేసి బిఎ, బికాం కోర్సులలో చేరేందుకు అర్హత పొందవచ్చున్నారు.



ఆరోగ్య ప్రదాతా! నమో నమామి

నేడు రథసప్తమి



సూర్యగ్రహణతుల్యా సాశుక్లా మాఘస్య సప్తమీ ! అరుణోదయ వెలాయాం స్నానం తత్ర మహాఫలం !!
మాఘమాసి సితేపక్షే సప్తమీ కోటి పుణ్యదా ! కుర్వాత్ స్నానార్ఘ్యదానాభ్యమాయు ఆరోగ్యసంపదః !!

దైవారాధనలో సూర్యుని ఆరాధనకు విశిష్టమైన స్థానముంది. లోకంలోని చీకట్లను పారద్రోలుతూ వెలుగులు పంచే సూర్యుడిని ప్రత్యక్ష నారాయణుడుగా భావించి ఆరాధించడమనేది ప్రాచీనకాలం నుంచి వుంది. ఇంద్రాది దేవతలు,మహర్షులు సూర్యుడికి నమస్కరించుకున్న తరువాతనే తమ దైనందిన కార్యక్రమాలు ఆరంభిస్తారు. ప్రకృతిని ప్రభావితం చేస్తూ ఆ ప్రకృతి ద్వారా జీవరాశికి కావలసిన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించేది సూర్యుడే కనుక, ప్రాచీన కాలంలో మన పూర్వీకులు అందరూ సూర్యుడిని ఆరాధించేవారు సూర్యుడికి కృతజ్ఞతలు చెప్పుకోవడమన్నట్టుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సంబరాలు జరుపుకుంటారు.

ఆహారాన్ని... ఆరోగ్యాన్ని అందించే దైవంగా ఆయన మన వాళ్ళని ఎంతగానో ప్రభావితం చేశాడు. సకల జగత్తుకి వెలుగునిచ్చే సూర్యుడు రథాన్ని ఎక్కి తన దిన నిర్దేశాన్ని మార్చుకునే రోజు ఇది. అలాంటి సమయంలో చెయ్యాల్సిన కొన్ని పనులు చెయ్యటం వల్ల ఆరోగ్యం వృద్ధి చెందటమే కాదు దీర్ఘకాలిక వ్యాధుల నుండి కూడా ఉపశమనం లభిస్తుందని చెబుతున్నాయి మన శాస్త్రాలు.

కాలః పచతి భూతాని
కాలం సంహరతే ప్రజాః
కాలః సుప్తేషు జాగర్తి
కాలోహి దురతిక్రమః

కాలమే సకల ప్రాణులను పుట్టిస్తుంది. కాలమే సర్వప్రాణులను సంహరిస్తుంది. లీనమైపోయిన వాటిని కాలమే తిరిగి మేల్కొంటుంది, సృష్టి క్రమాన్ని ప్రారంభిస్తుంది. అందుకే కాలధర్మాన్ని ఎవ్వరూ అతిక్రమించలేరు. విత్తు మొలకెత్తటానికి, మొక్క చిగురించటానికి, చిగురించిన మొక్క మొగ్గ తొడగటానికి, మొగ్గ పుష్పంలా వికసించటానికి, పువ్వు కాయగా మారటానికి, కాయ పండుగా మారటానికి, కాలమే కారణం.

కాలం మహా వేగం :

సూర్య గమనమే కాలవేగానికి ప్రమాణం. సూర్యునకు కూడా ఉదయగమనమే కానీ, తిరోగమనం లేదు. ఆయన వేసే ప్రతి అడుగు కాలవేగానికి, కాలగమనానికి కొలబద్ద. ఈనాడు మనం లెక్కించే సెకన్లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలకు ఆధారం సూర్యుడే. కాలమే వేద స్వరూపం అంటుంది వేదం. కాలం కంటికి కనబడదు. దైవము కంటికి కనబడదు. కానీ కాలానికి ప్రమాణమైన సూర్యుడు మన చర్మ చక్షువులకు కనిపిస్తాడు. అందుకే ఆయనకు ప్రత్యక్షదైవంలాగా కొలుస్తాము, ఆది నారాయణుడిగా ఆరాధిస్తాము.

భౌతిక, వైజ్ఞానిక, దృష్టితో పరిశీలిస్తే సృష్టి, స్థితి, లయ కారకుడు సూర్యుడే. ఆతని వలనే ఈ సమస్త ప్రకృతి చైతన్యవంతం అవుతుంది, తేజోవంతమవుతుంది. ప్రాణవంత మవుతుంది. ఆరోగ్యవంత మౌతుంది. అందుకే –

సప్తాశ్వరథ మారూఢం
ప్రచండం కశ్యపాత్మజం
శ్వేత పద్మధరం దేవం
తం సూర్యం ప్రణమామ్యహం.

ఏడు గుఱ్ఱాలు పూన్చిన రథాన్ని అధిరోహించి, నిరంతర సంచారం చేసే కశ్యపాత్మజుడైన సూర్యునకు నమస్కారం, అని ఉభయ సంధ్యలలోనూ, ఆయనను స్తుతిస్తాము.

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్
తమోఘ్నం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్

ఎఱ్ఱని దాసాని పువ్వు రంగువంటి శరీరకాంతితో, ప్రకాశించేవాడూ, కశ్యపుని కుమారుడు, మహా కాంతివంతుడు, చీకటిని తొలగించేవాడు అయిన సూర్యునకు నమస్కారం, అని పురాణాలు ప్రవచిస్తాయి.

సూర్యుడు ఎలా ఏర్పడ్డాడు?

ఎన్నో కొన్ని లక్షల సంవత్సరాలక్రితం జరిగిన పెద్ద విస్ఫోటనం కారణంగా ఈ భగోళాలన్నీ ఏర్పడ్డాయని బిగ్ బ్యాంగ్" థియరీ చెబుతుంది. కానీ ఆ విస్ఫోటనానికి కారణం ఏమిటన్నది ఏ సైన్సు యింతవరకు వివరించలేదు. అయితే ఓంకార విస్ఫోటనంతో మొదట కాంతి ఏర్పడిందని, ఆ కాంతియే సూర్యుడని పురాణాలు ఘోషిస్తున్నాయి. నిజానికి సూర్యుడు భగభగ మండే అగ్నిగోళం మాత్రమే. ఆ గోళానికి అధిపతి సూర్యుడు. ఆయన తల్లిదండ్రులే అదితి, కశ్యపులు. సూర్య గోళానికి అధిపతి కనుక ఆయన సూర్యుడయ్యాడు. మాఘ శుద్ధ సప్తమినాడు సూర్యుడు జన్మించాడు. సూర్యరథాన్ని ఆధారం చేసుకుని తక్కిన గ్రహాలన్నీ సంచరిస్తాయి. సూర్య జననమే లేకపోతే తక్కిన గ్రహాలకు గమనమే లేదు. పండుగ చేసుకోవడం, సూర్యుడిని ఆరాధించడం ఆచారమైంది.

ఈ విశ్వం ఒక వృత్తమైతే, దానికి 360 డిగ్రీలు వుంటాయని, సంఖ్యాశాస్త్రం చెబుతుంది. సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున చరిస్తూ 360 రోజులలో ఈ వృత్తాన్ని పూర్తిచేస్తాడు. అదే మనకొక సంవత్సరం. అందుకే జ్యోతిష శాస్త్రవేత్తలు ఈ సృష్టి చక్రాన్ని 12 రాసులుగా విభజించి, ఒక్కొక్క రాశికి 30 డిగ్రీలుగా విభజించారు. సూర్యుడు ఒక్కొక్క రాశిలో సంచరించే కాలాన్ని ఒక మాసంగా పరిగణించారు. మనకు కనిపించే సూర్యుడు ఒక్కడే అయినా, ఈ బ్రహ్మాండంలో యింకా 11 మంది సూర్యులు వున్నట్లు ఇటీవల శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే మన ప్రాచీన ఋషులు ఎప్పుడో ఈ ద్వాదశాదిత్యులను గుర్తించి పురాణాల ద్వారా పరిచయం చేశారు. వారే మిత్ర, రవి, సూర్య, భగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత, అర్క, భాస్కరులు. ఈ ద్వాదశాదిత్యులే సంవత్సరాత్మకమైన కాల విభాగంలోని ద్వాదశామాసాలకూ ఆధిదేవతలుగా పేర్కొనబడినారు. రాశులు కూడా ఇందు వల్లనే 12గా ఏర్పడినాయి. సూర్యుడు ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క రాశిలో సంచరిస్తాడు. ముఖ్యంగా ఈ మాఘమాసంలో అర్క" నామంతో సంచరిస్తాడు.

మా + అఘ = పాపం లేనిది.

పుణ్యాన్ని ప్రసాదించే మాసం కనుక ఈ మాసాన్ని (మాఖ)మాఘమాసం అన్నారు. నిజానికి ఉత్తరాయణం మకర సంక్రమణంతో ప్రారంభమైనా, ఈ రథసప్తమి నుండి ఉత్తరాయణస్ఫూర్తి పూర్తిగా గోచరిస్తుంది. దక్షిణాయణం అనే గ్రహణం నుండి సూర్యుడు విముక్తుడై ఈ రథసప్తమి నుండి ఉత్తర దిక్కుగా ప్రకాశిస్తాడు. కనుక ఈ రథసప్తమిని సూర్యగ్రహణతుల్యంగా భావించి, పితృ తర్పణాలు, దేవ ఋషి తర్పణాలు ఇవ్వాలనే నియమాన్ని పెద్దలు నిర్ణయించారు. ఉత్తరాయణం, మాఘమాసం, రథసప్తమి మానవుణ్ణి ఉన్నతజ్ఞాన మార్గంలో ప్రయాణింపజేసి భగవత్ సాక్షాత్కార ప్రాప్తికి ప్రాత్రుణ్ణి చేస్తాయి.

సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చ"

మన సౌరకుటుంబంలో అన్ని ప్రాణులకు సూర్యుడే ఆత్మ కనుక సూర్యోపాసన చేస్తే (అరుణం) ఋణ, రోగ, శత్రుబాధలు నశిస్తాయి. మన మంత్రపుష్పాలలో ఇకటిగా పేర్కొనే యోపాం పుష్పం వేద, పుష్పవాన్ ప్రజావాన్, పశుమాన్ భవతి" అనే వాక్యాలున్న మంత్రం అరుణం లోనిదే.
సూర్యారాధన చేసేవాడు పుష్పవంతుడు, సంతానవంతుడు, పశుసంపద సమృద్ధిమంతుడు అవుతాడు.

ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్"

సూర్యకాంతిలోని నీలికిరణాల ప్రభావం వల్లనే మన శరీరం సహజసిద్ధంగా విటమిన్ 'డి'ని ఉత్పత్తి చేసుకొంటుంది. 'డి' విటమిన్ లోపిస్తే ఎముకల పెరుగుదల తగ్గిపోతుంది. సూర్యకిరణ జన్యసంయోగం వల్లనే సృష్టి, ఆహారం, పోషణ మున్నగునవి ఏర్పడుతున్నాయి. సూర్యకిరణాలు మానవశరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం సంధ్యావందనం, సూర్యనమస్కారాలు, ఆర్ఘ్య ప్రధానం, మున్నగు ప్రక్రియల్ని ప్రవేశపెట్టింది.
జ్యోతిశ్శాస్త్రం **ఆత్మ ప్రభావశక్తిశ్చ పితృచింతారవే:ఫలం"** అని సూర్యగ్రహ ఫలితాన్ని చెప్పింది. సూర్యోపాసనవల్ల, సూర్యగ్రహ ప్రభావంవల్ల ఆత్మశక్తి పెరుగుతుంది. నేత్రశక్తి పెరుగుదలకూ, హృద్యోగనివారణకూ సూర్యుడే ఆరాధ్యుడు. మేషరాశిలో సూర్యుడు ఉండగా జన్మించే వారందరూ ఆత్మప్రభావాధికులుగా ఉంటారని జ్యోతిష్యజ్ఞులు చెప్తారు. సూర్యుణ్ణి సప్తాశ్వుడు", 'సప్తసప్తి' అన్నారు కదా!

> *మిగతా ఏ పండుగలకూ లేని ప్రత్యేకత రథసప్తమిది ఆయన రథం చెప్పుకోదగ్గది. ఆయన రథానికి ఒకటే చక్రం ఉంటుందిట. ఒక చక్రం ఉండే రథం ప్రపంచంలో ఉంటుందా? రెండు చక్రాలు కావాలి కదా మనం వెళ్ళాలి అంటే. సూర్యుని రథం మటుకు ఒకే చక్రం. నిర్ణీతమైన ప్రమాణంలో ప్రపంచంలో ఏం జరిగినా క్రమం తప్పకుండా ప్రయాణించేటటువంటి వాడు సూర్య నారాయణుడు. కనుక ఆ సప్తమి రథసప్తమి, సూర్య సప్తమి. దుర్ముఖ నామ సంవత్సరే ఉత్తరాయనే శిశిర ఋతౌ మాఘమాసే శుక్లపక్షే సప్తమ్యాం కృత్తికా నక్షత్రే కళింగ దేశాధిపతిం అంటూ సూర్య నారాయణ మూర్తి వృత్తాంతం అంతా కూడా నవగ్రహార్చన చేసే సమయంలో చెప్తూ ఉంటారు*

సూర్యకిరణకాంతిలో ఏడురంగులు ఉంటాయి. ఆ కాంతి వర్ణాలనే ఏడు గుఱ్ఱాలుగా పేర్కొన్నారు. వాస్తవానికి వేగం" అనేది ఒక్కటే సూర్యుని గుఱ్ఱం. ఆ గుఱ్ఱం పేరే 'సప్త' అనగా కాంతికిరణ గమన వేగం ఒక్కటే ఏడుగా వర్ణాలుగా గోచరిస్తుంది. స్థూలదృష్టికి కాంతి కిరణం ఏడురంగులలో గోచరించినా, అతనీలలోహితాది కిరణాలు కోట్లకొలది ఉన్నాయని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అశ్వాలు అంటే కిరణాలే. **తస్మో దశ్వా అజాయత"** అని వేదం చెప్పింది. సృష్టి యజ్ఞంలో మొదట ఏర్పడింది అశ్వమే. కనుక ఆ ఆశ్వాలే సూర్యుని కిరణాలు. సూర్యుడంటే కిరణాలనూ, ప్రాణశక్తుల్ని, జలములందలి రసాన్ని స్వీకరించేవాడు, ఆకాశంలో సంచరించువాడు, లోకాన్ని సృష్టించువాడు, ప్రాణుల్ని కర్మలకు ప్రేరేపించువాడు, అని అర్థం.

సూర్యా ద్భవంతి భూ తాని,
సూర్యేణ పాలీ తానిచ
సూర్యే లయం ప్రాప్నువంతి
య సూర్యః సోహ మేవచ"

సృష్టి, స్థితిలయాలు సూర్యుని వల్లనే జరుగుతున్నాయని సూర్యోపనిషత్తు సూచించింది. సుప్రసిద్ధమైన గాయత్రీ మంత్రం సూర్యపరమైనదే వేదాల్లోని సౌరసూక్తాలూ, రామాయణంలోని ఆదిత్యహృదయం, సూర్యారాధన ప్రాచీనతను సూచిస్తున్నాయి. సూర్యో పాసనతో అనేక లాభాలు పొందిన వారున్నారు. అగస్త్యుడు బోధించిన 'ఆదిత్య హృదయం' ప్రభావంతోనే శ్రీ రాముడు రావణుణ్ణి సంహరించగలిగాడు. మయూరుడు సూర్యాను గ్రహంతో కుష్ఠురోగ విముక్తుడయినాడు. సూర్యానుగ్రహంతోనే పాండవు లు అక్షయపాత్ర" పొంది అరణ్యవాసంలో ఆహార సమస్యలేకుం డా అతిథి సత్కారాలు చేస్తూ, ధన్యుల య్యారు.



పాయసాన్నం.. పరమౌషధం

రథసప్తమి రోజున ఉదయం 8 గంటల లోవు వాకిట్లో పొయ్యిను పెట్టి కొత్తబెల్లం, కొత్తబియ్యం, చెరకు, ఆవుపాలతో పాయసన్నం చేసి స్వామికి నివేదించి భక్తులు తింటే నరాలు, కీళ్ల నొప్పులు, హృదోగ సంబంధ వ్యాధులు నశిస్తాయని పండితులు చెప్తారు స్వామికి సమర్పించిన తీపి పదార్థంపై లేలేత సూర్యకిరణాలు పడడం వల్ల శరీరంలో రోగ నిరోధకశక్తి పెరిగి, మధుమేహవ్యాధిని తగ్గిస్తుంది. పాయాసన్నంలో వాడే చెరకు వల్ల పళ్ళు, దవడలు, నరాలకు శక్తి వస్తుంది. రథసప్తమి రోజు నదులు, చెరువుల్లో తలపై దీపం పెట్టి వదిలివేస్తే మరుజన్మ ఉండదని భక్తుల విశ్వాసం. జిల్లేడు ఆకులు శిరస్సున, రెండు భుజాలపైన రేగుపళ్లు పెట్టుకుని స్నానం చేస్తే ఏడు జన్మల రోగాల పోయి, మనస్సు, నవరంధ్రాలు, పంచేంద్రియాలు సుషుప్తావస్థ నుంచి జాగృతావస్థలోకి వస్తాయని చెబుతారు. రథసప్తమి రోజున స్వామి నిజరూప దర్శనం వల్ల అభిషేకం చేసిన అరుణశిల కిరణాల స్పర్శతో భక్తులకు రోగనివారణ కలుగుతుందని నమ్ముతారు.

ఒక్కటే చక్రం.

సూర్యరథానికి ఒక్కటే చక్రం. దానికి ఆకులు ఆరు. గుఱ్ఱాలు ఏడు. అసూరుడు సారథి. కాంతులు విరజిమ్ముతూ, నిరంతరం ప్రయాణించడం, అతని గుణం. ఇది సూర్యుని భౌతిక స్వరూపం. కాలాత్మకంగా పరిశీలిస్తే సూర్యునికి సంవత్సరమనేదే చక్రం. విశ్వమే రథం. ఛందస్సులే (వేదాలు) గుఱ్ఱాలు. ఆరు ఋతువులే ఆరు ఆకులు. వ్యక్తిపరంగా ఆలోచిస్తే శరీరమే రథం. జ్ఞానమే చక్రం. కామ, క్రోధాది అరిషడ్ వర్గాలే ఆరు ఆకులు, శుభేచ్ఛ, విచారణ, తను మానసి, సత్యత్వపత్తి, సంసక్తి, పదార్థ భావన, తురీయము అను సప్తజ్ఞాన భూమికలే ఏడు గుఱ్ఱాలు. మనస్సే పగ్గాలు. బుద్ధియే సారథి అయిన అసూరుడు. పరమా త్మయే సూర్యుడు. హృదయమే పరమాత్మ కూర్చుండు పీఠం. జీవుని ప్రయాణ సాధనం శరీరం. ఇదే సూర్యరథం. సమిష్టిపరంగా పరిశీలిస్తే, విశ్వమే రథం. కాలమే చక్రం. ఉత్పత్తి, స్థితి, పరిణామం, వృద్ధి, క్షయం, నాశనం, అను షడ్భావ వికారాలే ఆరు ఆకులు. దేవ, మానవ, వృక్ష, మృగ, పక్షి, కీటక, జలచరములనే సప్త జన్మలు, సప్తాశ్వాలు. పరమాత్మయే సూర్యుడు. మనస్తత్వమే పగ్గాలు. బుద్ధితత్వమే సారథి అయిన అసూరుడు. ఇదే కాలవరణంతో కూడిన విశ్వాత్మక సృష్టి యొక్క సమిష్టి స్వరూపం.

యోగశాస్త్ర దృష్టితో పరిశీలిస్తే శరీరమే రథం, కుండలినీశక్తియే ఏకచక్రం, మూలాధార, స్వాధిష్టాన, మణిపూర, అనాహత, విశుద్ధి, ఆజ్ఞా, అనే షట్చక్రాలే ఆరు ఆకులు. భూమి, నీరు, వాయువు, అగ్ని, ఆకాశం, మహత్తు, అహంకారం అనే సప్తావరణాలే సప్తాశ్వాలు. చిదాత్మయే సూర్యుడు. కుండలినీ శక్తి యొక్క సంచారమే సూర్యుని సంచారం. కనుకనే ఇడాపింగళ మార్గద్వయంలో సంచరిస్తూ, సుషుమ్నాస్థానంలో దివ్యతేజస్సుతో ప్రకాశిస్తూ ఈ దేహాన్ని తేజోవంతం చేసే ఈ సూర్యుడు మనకు ఆరాధ్య దైవమైనాడు. ఆయన జన్మదినమైన 'రథసప్తమి' మనకు పండుగ అయింది. సూర్యజయంతి" అయిన ఈ రథసప్తమినాడు బంగారం, వెండి, రాగి, ఇనుము, వీనిలో ఏదైనా ఒకదానితో చేసిన దీపప్రమిదలో నూనె, నెయ్యి, ఆముదం, విప్పనూనె, నువ్వులనూనెతో దీపం వెలిగించి, ఆ దీపాన్ని నెత్తిపై పెట్టుకుని, నదీతీరానికి కానీ, చెరువుల వద్దకు కానీ, వెళ్ళి సూర్యుణ్ణి ధ్యానించి, ఆ దీపాన్ని నీళ్ళలో వదిలి, ఎవ్వరూ నీటిని తాకకముందే స్నానం చేయాలి. స్నానం చేసేటప్పుడు ఏడు జిల్లేడు ఆకులలో ఏడు రేగుపండ్లు తలపై పెట్టుకుని చేయాలి. రుద్రాక్ష, జిల్లేడు, రేగు, చెట్లు సూర్యకిరణాలలోని ప్రాణశక్తిని అత్యధికంగా నిల్వచేసుకునే వృక్షజాతులు. ఏడాదికి ఒక్కసారైనా ఈ ఔషధాలను తాకినా, వాటి స్పర్శా ప్రభావం ఆ సంవత్సరమంతా శరీరంపై ఉంటుందనీ, ఈ పండుగనాడు వీటితో తప్పక శిరఃస్నానం చేయాలని పెద్దలు నిర్ణయించారు ఈ రథ సప్తమినాడు సూర్యోదయ కాలంలో నక్షత్రాలున్న సప్తమీ దినం కనుక రథ సప్తమే" అని అంటారు.

రథసప్తమి మానవాళికి పర్వదినమైంది. పితృ దేవతల కు ప్రీతికరమైనది. కనుక ఈనాడు మకర సంక్రాంతి వలెనే చక్కర పొంగలి చేసి, సూర్యునికి నివేదన యిచ్చి, పండుగ చేసుకోవాలి. పితృదేవతలకు తర్పణాలు యిచ్చి సంతోషం కల్గించాలి. ఈ సూర్యారాధనతో మానవాళి సర్వపాప విముక్తులై, శాశ్వత పుణ్యలోకాలు పొందాలి రథసప్తమి ముందు రోజు రాత్రి ఉపవాసం ఉండి మర్నాడు ఉదయం సూర్యోదయానికి ముందుగానే స్నానం చెయ్యాలి. స్నానం చేసేటప్పుడు 7 చిక్కుడు ఆకులు తలపై,భుజాలపై ఉంచుకుని ఈ కింద మంత్రాన్ని చదువుతూ స్నానం చేయాలి.

జననీ త్వం హి లోకానం సప్తమీ సప్తసప్తికే,
సప్తవ్యాహృతికే దేవి ! నమస్తే సూర్యమాతృకే

(సప్తాశ్యములు గల ఓ సప్తమీ ! నీవు సకల భూతములకును, లోకములకును జననివి. సూర్యునికి తల్లినైన నీకు నమస్కారము. అని ఈ మంత్రమునకు అర్థం.) ఈ సప్తమినాడు ఆవు నెయ్యితో దీపారాధన చెయ్యటం శ్రేయస్కరమట. మన పెద్దవాళ్ళు రథసప్తమి రోజు ఆరుబయట(సూర్యకిరణాలు పడే చోట) తూర్పు దిక్కున తులసికోట పక్కగా ఆవుపేడతో అలికి,దానిపై వరి పిండితో పద్మం వేసి,పొయ్యి పెట్టి ఆవుపేడతో చేసిన పిడకలు అంటించి, ఆవుపాలు పొంగించి,ఆ పాలల్లో కొత్తబియ్యం, బెల్లం,నెయ్యి,ఏలకులు వేసి పరమాన్నం తయారు చేస్తారు. తులసికోట ఎదురుగా ఏడూ చిక్కుడుకాయలతో రథం చేసి చిక్కుడుఆకులపై పరమాన్నం ఉంచి దేముడికి నైవేద్యంగా పెట్టేవారు. కాని ఇప్పుడు కాలం మారింది పొయ్యలు పోయి గ్యాస్ స్టవ్ లు వచ్చాయి కాబట్టి వాటినే ముందుగా శుభ్రం చేసుకుని పసువు రాసి కుంకుమ బొట్లు పెట్టి ఆవుపాలు పొంగించి దానితో ప్రసాదం చేసి సూర్యునికి నైవేద్యం పెట్టవచ్చు. రథసప్తమి నాడు దేముడికి ఎరువు రంగు పువ్వులతో పూజ చేస్తే మంచిదట. చిమ్మిలి దానం ఇస్తే సకలశుభాలు చేకూరుతాయని కొందరి నమ్మకం.

దోష నివారకుడు సూర్యుడు:

అందువల్లనే ఈనాటికీ ఉదయాన్నే స్నానంచేసి సూర్యుడికి అర్ఘ్యం సమర్పించి నమస్కరించేవాళ్లు ఎంతోమంది కనిపిస్తుంటారు. సూర్యుడికి నమస్కరించడం వలన అనేక దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయనేది ఆధ్యాత్మిక గ్రంధాలలో కనిపిస్తుంది. అలాంటి సూర్యభగవానుడి పూజలో కొన్ని రకాల పూలు విశిష్టమైన స్థానాన్ని కలిగి వున్నాయి. సూర్యుడికి అత్యంత ప్రీతికరమైన ఆ పూలతో అర్చించడం వలన ఆయన అనుగ్రహం కలుగుతుందట. గులాబీలు, జాజులు,పొగడలు, పొన్నాగలు, తామరలు,సంపెంగలు, గన్నేరులు,మందారాలు సూర్యభగవానుడి పూజలో విశేషమైనటువంటి స్థానాన్ని సంతరించుకుని కనిపిస్తుంటాయి. ఈ పూలతో సూర్యుడిని పూజించడం వలన ఆయన సంతృప్తి చెందుతాడనీ, ఆయన అనుగ్రహంతో విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెప్పబడుతోంది.





అర్ఘ్యం వదిలి నమస్కారం

సూర్య భగవానుడికి దోసిలితో అర్ఘ్యం వదిలి ఓ నమస్కారం సమర్పిస్తే సంతృప్తి చెందుతాడు. ఆ స్వామిని ఇష్టమైన పువ్వులతో పూజించి అనుగ్రహం పొందాలనుకుంటే సూర్య భగవానుడుకి అత్యంత ప్రీతికరమైన మందారాలు, ఎఱ్ఱని ఒత్తుపున్నాగ పుష్పాలు, గన్నేరులు, తామర, జాజులు, గులాబీలు, నాగకేసారాలు, మొల్లలు, మొగలి పూలు, మోదుగులు, విష్ణు తులసి, కృష్ణ తులసిలతో ఇక ముళ్ళతో కూడిన పూలు, సువాసన లేని పూలు, నల్ల ఉమ్మెత్త పూలు, గురివింద పూలు పూజకు పనికి రావని పండితుల ఉవాచ.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జనవరి 2018
10
cinema@suryaa.com
సూర్య సినిమా

పూరి దర్శకత్వంలో ఆటో వెంకీ?



టాలీవుడ్‌లోని నలుగురు అగ్ర కథానాయకులు (చిరంజీవి - బాలకృష్ణ - నాగార్జున - వెంకటేష్)లో నాగార్జునతో రెండు సినిమాలు (శివమణి - సూపర్) చేశారు పూరి జగన్నాథ్. బాలకృష్ణతోనూ 'పైసా వసూల్' చేసేశారు. చిరంజీవితో సినిమా అనౌన్స్ అయి కూడా కారణాంతరాల వల్ల ఆగిపోయింది. కాగా.. మరో అగ్ర కథానాయకుడు వెంకటేష్‌తో పూరి జగన్నాథ్ జత కట్టనున్నారు. ప్రస్తుతం తన తనయుడు ఆకాష్ పూరిని హీరోగా పరిచయం చేస్తూ.. 'మెహబూబా' చిత్రాన్ని రూపొందిస్తున్న పూరి జగన్నాథ్.. ఆ చిత్రం అనంతరం వెంకటేష్ సినిమాను సెట్స్ పైకి తీసుకువెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారని సమాచారం. అయితే తేజ దర్శకత్వంలో లాంఛనంగా మొదలైన వెంకీ సినిమాపై ప్రస్తుతానికి కొంత అస్పష్టత నెలకొంది. 'నేనే రాజు నేనే మంత్రి' అనంతరం తేజ దర్శకత్వం వహించే సినిమా బాలయ్యతోనా.. లేక వెంకటేష్‌తోనా అన్నది తెలియాల్సి ఉంది.

వాయిదా పద్ధతుంది దేనికైనా

ఈ వారం కనీసం మూడు సినిమాలు విడుదలవ్వడం ఖాయమని అందరూ భావించారు. కానీ అనుష్క నటించిన 'భాగమతి' ఒక్కటే ఈవారం సోలోగా విడుదలవుతోంది. అధికారికంగా ప్రకటించకపోయినా.. మంచు విష్ణు 'ఆచారి అమెరికా యాత్ర, మంజుల ఘట్టమనేని 'మనసుకు నచ్చింది' చిత్రాలు వాయిదా పడినట్లే అని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 'భాగమతి' చిత్రానికి మరింత క్రేజ్ ఏర్పడుతోంది.

పైన పేర్కొన్న చిత్రాలతోపాటు.. మరో పెద్ద సినిమా విడుదల వాయిదా వార్త కూడా సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఏప్రిల్ 27 విడుదల అని ప్రకటించిన 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా' చిత్రాన్ని రెండు వారాల ముందే ఏప్రిల్ 13న ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారనే వార్తలందుతున్నాయి.

ఏప్రిల్ 27న మహేష్‌బాబు-కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'భరత్ అనే నేను' చిత్రంతోపాటు.. రజనీకాంత్-శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న '2.0' కూడా విడుదలయ్యే అవకాశమున్నందున.. బిజినెస్‌పరంగా విపరీతంగా క్రేజ్ తెచ్చుకున్న 'నా పేరు సూర్య' చిత్రాన్ని దర్జాగా ముందుకు జరుపుతున్నారని తెలుస్తోంది!







భళిభళిరా భాగమతి



అనుష్క టైటిల్ పాత్రలో యు.వి.క్రియేషన్స్ బ్యానర్‌లో నటించిన చిత్రం 'భాగమతి'. అశోక్ దర్శకుడు. వంశీ, ప్రమోద్ నిర్మాతలు. ఈ సినిమా జనవరి 26న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో అనుష్క మాట్లాడుతూ - 'యు.వి.క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, విక్కీలకు థాంక్స్. ఎందుకంటే 2012లో కథ వినగానే నచ్చిందని చెప్పాను. అయితే డేట్స్ లేకపోవడంతో చేయలేనని అన్నా కూడా నా కోసం ఇప్పటి వరకు వెయిట్ చేశారు. నా హృదయానికి దగ్గరైన సినిమా. ఇది అనుష్క సినిమా మాత్రమేనని చెప్పను. ఉన్ని ముకుందన్, జయరాం, ఆశా శరత్, ప్రభాస్ శ్రీను, ధనరాజ్, విద్యుల్లేఖ, రవీందర్, తమన్ సహా అందరి సినిమా ఇది. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది' అన్నారు.

దర్శకుడు అశోక్ మాట్లాడుతూ - 'స్వీటీ అంటే అనుభూతి. తను ఒక శక్తి. అరుంధతిగా అనిపిస్తే అరుంధతిగా, సరోజగా అంటే సరోజలా.. రుద్రమదేవిగా అంటే రుద్రమదేవిలా కనపడ్డ అనుష్క ఇప్పుడు భాగమతిగా కనపడబోతున్నారు. ఈ సినిమా కోసం తనెంత స్ట్రెస్ తీసుకున్నారో నాకు తెలుసు. అద్భుతమైన సినిమా రూపొందడంలో సహకరించిన అందరికీ థాంక్స్' అన్నారు.

అల్లు అరవింద్ మాట్లాడుతూ - 'ఈ సినిమా ట్రైలర్‌ను ఫుల్ స్క్రీన్‌పై చూస్తే కాస్త భయమేసింది. అరుంధతి సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ఈ సినిమా కూడా అంతే పెద్ద హిట్ కావాలని, బొమ్మాళిగా తనకు ఎంత మంచి పేరు వచ్చిందో అంత మంచి పేరు ఈ సినిమాకు కూడా రావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

నాని మాట్లాడుతూ - 'రీసెంట్‌గా భాగమతి రీరికార్డింగ్ జరుగుతుంటే.. నాకు బాగా కావాల్సిన వ్యక్తి ఒకరు ఇంటర్వెల్ ఏపిసోడ్ చూసి నాకు ఫోన్ చేసి.. ఇంటర్వెల్ చూస్తుంటే రోమాలు నిక్కబొడుచుకున్నాయని,, ఇలాంటి సినిమాను పెద్ద స్క్రీన్‌పైనే చూడాలని, స్వీటీ ఈ ఏడాది అన్ని అవార్డులను గెలుచుకుంటుందని కూడా చెప్పాడు. సినిమాను ఎప్పుడెప్పుడు చూడాలా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు మారుతి, మేర్లపాక గాంధీ, జిల్ ఫేమ్ రాధాకృష్ణ, ప్రభాస్ శ్రీను, ధనరాజ్ తదితరులు పాల్గొని చిత్ర యూనిట్‌ను అభినందించారు.

రవికి విజయం తథ్యం



జయం రవి, నివేదా పేతురాజ్ జంటగా చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్‌పై పద్మావతి చదలవాడ నిర్మాతగా వస్తోన్న సినిమా 'టిక్ టిక్ టిక్'. శక్తి సౌందర్ రాజన్ దర్శకుడు. ఇండియన్ సినిమా చరిత్రలో ఫస్ట్ స్పేస్ సినిమాగా రూపొందింది. త్వరలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందరేంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ- 'టిక్ టిక్ టిక్' ట్రైలర్లో చిన్నపిల్లాడు 'డాడీ... డాడీ...' అనే సన్నివేశంలో మంచి ఎమోషన్ కనిపించింది. అది నచ్చి తెలుగు హక్కులు తీసుకున్నా. అప్పుడు ఇందులో హీరో రవి, నిర్మాతలకు ఎంతో గౌరవం తెచ్చిన ఎడిటర్ మోహన్ గారి అబ్బాయి అని తెలిసింది. 'బిచ్చగాడు' తరహాలో ఈ చిత్రాన్నీ ఆదరిస్తారని, ఆదరించాలని కోరుకుంటున్నా. ఇటువంటి చిత్రాలని ఆదరిస్తే మరిన్ని మంచి సినిమాలు వస్తాయి" అన్నారు.

హీరో 'జయం' రవి మాట్లాడుతూ- "మన దేశంలో ఫస్ట్ స్పేస్ ఫిలిం ఇది. ఇటువంటి సినిమాలను ఈజీగా చేయలేము. ఒక్కొక్క షాట్ వెనుక చాలా కష్టం ఉంటుంది. టీజర్, ట్రైలర్లలో ప్రేక్షకులు చూసినదాని కంటే ట్రైలర్లో పది రెట్లు ఎక్కువ ఉంది. ఇటువంటి సినిమాలను ఫోనులు, కంప్యూటర్లలో చూస్తే కిక్ ఉండదు. లార్జర్ దాన్ లైఫ్ సినిమా ఇది. థియేటర్లోనే చూడండి" అన్నారు.

చదలవాడ లక్ష్మణ్ మాట్లాడుతూ- "హాలీవుడ్‌లో ప్రతి ఏడాది రెండు మూడు స్పేస్ ఫిలిమ్స్ వస్తాయి. కానీ, ఇండియాలో ఎవరూ ఈ పాయింట్ టచ్ చేయలేదు. స్టార్ వార్స్ టైమ్ నుంచి స్పేస్ నేపథ్యంలో ఇండియాలో ఎవరు సినిమా చేస్తారా? అనుకునేవాణ్ణి. తమిళంలో ఈ సినిమా చేస్తున్నారని తెలిసి పోటీ ఎక్కువ ఉన్నా తెలుగు హక్కులు తీసుకున్నాం. త్వరలో ఈ సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు అజయ్, అల్లాణి శ్రీధర్ పాల్గొన్నారు.

సాహసానికి తగ్గ ఫలితమిచ్చే తొలిప్రేమ



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి పతాకంపై నిర్మితమవుతున్న చిత్రం 'తొలిప్రేమ'. రాశి ఖన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకుడు. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మాత. ఈ సినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నారు.. ఎస్.ఎస్.తమన్ సంగీతం అందించిన ఈ సినిమా పాటలను హైదరాబాద్‌లో విడుదల చేశారు. బిగ్ సీడీని, ఆడియో సీడీలను అల్లు అరవింద్ విడుదల చేయగా.. తొలి సీడీని దిల్‌రాజు అందుకున్నారు.


ఈ సందర్భంగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మాట్లాడుతూ – 'ఈ సినిమా చేసే క్రమంలో ఆరు నెలల వరకు ఏ టైటిల్ పెడదామని ఆలోచించాం. దర్శకుడు వెంకీ ముందుగా తొలిప్రేమ అనే టైటిల్ పెడదామని అనడంతో.. నాకు ఇష్టమున్నా కూడా కాస్త భయపడ్డాను. ఆ టైటిల్ పెట్టుకుని ఏమైనా తేడా వస్తే... మనకు పగిలిపోద్ది అని అన్నాను. ఎందుకంటే అది బాబాయ్‌కి ఐకాంటాక్ట్ మూవీ. డెఫనెట్‌గా అప్పటి తొలిప్రేమను ప్రేక్షకులు ఎంత ఆదరించారో తెలుసు. కాబట్టి ఆ సినిమా టైటిల్ పెట్టినందుకు జస్టిఫై చేసేలా మా సినిమా ఉంటుందని నమ్మకంగా ఉన్నాం. సినిమా చూశాం. రేపు ప్రేక్షకులు, అభిమానులు ఎవ్వరూ కూడా డిసప్పాయింట్ కారు. లోఫర్, ఫిదా ముందు ఈ కథను విన్నాను. కథ నచ్చింది. నా మనసుకు దగ్గరైన కథ. తనను కొన్ని రోజులు వెయిట్ చేయమని అన్నాను. తను నా కోసం వెయిట్ చేశాడు. మా నిర్మాతలు బాబీ, భోగవల్లి ప్రసాద్ గారికి థాంక్స్. మా బాబాయ్, బన్ని అన్నతో ఆయన సినిమాలు చేశారు. నాకు కూడా మంచి సినిమా ఇచ్చినందుకు ఆయనకు థాంక్స్. ప్రియదర్శి, హైపర్ ఆది సహా నా పర్సనల్ ఫ్రెండ్స్ కూడా ఈ సినిమాలో నటించారు. మంచి ప్రేమకథకు మంచి సంగీతం, మంచి కెమెరా వర్క్ ఉండాలి. తమన్ మంచి మ్యూజిక్,. జార్జ్ మంచి విజువల్స్ అందించారు. నాకు హీరోయిన్స్ వెతకడం అంటే చాలా కష్టం. నా హైట్‌కు సరిపోరు. కానీ తొలిసారి నా హైట్‌కు సరిపోయేలా రాశిఖన్నా దొరికింది. వర్ష అనే క్యారెక్టర్‌కు రాశి తన నటనతో న్యాయం చేసింది. మా పెద్దనాన్న, బాబాయ్ వేసిన ఈ ఫౌండేషన్‌ను పాడు చేయకుండా మంచి సినిమాలు చేస్తాం' అన్నారు.

కచ్చితంగా కొడుతున్నాం



6 టీన్స్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమై, అంచెలంచెలుగా దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న వ్యక్తి జి.నాగేశ్వర్‌రెడ్డి. డైరెక్టర్‌గా తనకంటూ ఓ బ్రాండ్ నేమ్ క్రియేట్ చేసుకోగలగడం కూడా నాగేశ్వర్‌రెడ్డి ప్రత్యేకతల్లో ఒకటి. 'సీమశాస్త్రి, సీమ టపాకాయ్' చిత్రాలతో తనకంటూ బ్రాండ్ సంపాదించుకున్న జి.నాగేశ్వర్‌రెడ్డి తాజాగా 'ఆచారి అమెరికా యాత్ర'తో ప్రేక్షకులతో వినోద యాత్ర చేయించేందుకు సన్నద్ధం అవుతున్నారు. మంచు విష్ణుతో జి.నాగేశ్వర్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందిన 'దేనికైనా రెడి, ఈడో రకం.. ఆడో రకం' చిత్రాలు రెండూ ఘన విజయాలు సాధించి ఉండడంతో..వీరిద్దరి కలయికలో రూపొందిన 'ఆచారి అమెరికా యాత్ర'పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దాంతో బిజినెస్ పరంగా మంచి క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రం త్వరలో విడుదల కానుండడాన్ని పురస్కరించుకొని చిత్ర దర్శకులు జి.నాగేశ్వర్‌రెడ్డి మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. మంచు విష్ణుతో ముచ్చటగా మూడోసారి తాను రూపొందించిన 'ఆచారి అమెరికా యాత్ర' అద్భుత విజయం సాధించడం తథ్యమని నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. విష్ణు-బ్రహ్మానందం కాంబినేషన్‌లో వచ్చే సన్నివేశాలన్నీ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయని ఆయన తెలిపారు. ట్రయిలర్ చూసి సినిమాకి వచ్చిన ఆడియన్స్ ఎవరూ డిజప్పాయింట్ అవ్వరని నాగేశ్వర్‌రెడ్డి అన్నారు.

సరదా సరదాగా సాగే స్కెచ్



అపరిచితుడుతో విక్రమ్ ఎంతటి సుపరిచితుడయ్యాడో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇంకా చెప్పాలంటే నటుడిగా విక్రమ్ ప్రయాణం తెలుగు సినిమాలతోనే మొదలయ్యింది. అందుకే విక్రమ్‌కి తెలుగులో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ తాజాగా నటించిన ఓ తమిల్ చిత్రం 'స్కెచ్' పేరుతో తెలుగులో విడుదలవుతోంది. తమన్నా ఈ చిత్రంలో విక్రమ్‌కి జంటగా నటించింది. విజయ్ చందర్ దర్శకుడు. ఈ సినిమా విడుదల సందర్భంగా హీరో విక్రమ్ మీడియాతో మాట్లాడారు. 'స్కెచ్'లో నా పాత్ర గురించి చెప్పాలంటే కారు లోన్లు తీసుకుని ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించని వారిపై ... ఓ గ్రూప్‌తో స్కెచ్ వేసి వారి దగ్గర లోన్స్ వసూలు చేస్తుంటాను. ఓ సందర్భంలో ఓ పెద్ద వ్యక్తితో హీరో గొడవ పడతాడు. ఆ సందర్భంలో ఏమవుతుందనేదే అసలు సినిమా. ఇది పక్కా మాస్ కమర్షియల్ మూవీ. దర్శకుడు విజయ్ చందర్ మాస్ కమర్షియల్‌గా ప్రయత్నించాడు. మాస్ డైలాగ్‌లు, పంచ్‌లు.. రియాలిటీకి దగ్గరగా ఉంటూ ఫాంటసీకూడా వుంటుంది. గతంలో నేను డిఫరెంట్ సినిమాలు చేస్తూ వచ్చాను. ఈ సినిమా మాత్రం కమర్షియల్ ఎంటర్‌టైనర్. తమిళంలో ఈ సినిమా చూసినవారందరూ నా పెర్‌ఫార్మెన్స్ బాగుందని అంగీకరించారు. ధూల్, సామి, మల్లన్న వంటి కమర్షియల్ మూవీ. చాలా కాలం తర్వాత కమర్షియల్ సినిమా చేశాను. పంచ్ డైలాగ్‌లు కూడా ఎక్కువగా వుండకూడదని అనుకున్నాం. దానికితోడు హీరోయిజం కూడా నూతనంగా వుంటుంది. ఇక ప్రయోగాలు, కమర్షియల్ సినిమాలనేవి నాకు రెండు కళ్ళులాంటివి. ఈ సినిమా చూశాక ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తారు. ఇందులో తమన్నా బ్రాహ్మణ అమ్మాయిగా కనపడుతుంది.. సీరియస్‌గా సాగుతుంది. నేను మెకానిక్‌గా వుంటూ.. గూండాయిజం బ్యాక్‌గ్రౌండ్‌తో వుంటాను. మా ఇద్దరిదీ రేర్ కాంబినేషన్.. రొమాన్స్ చాలా సహజంగా వుంటుంది. ఫ్రెష్‌గానూ ఇంట్రెస్టింగా అనిపిస్తుంది. మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగుంది. ఇక నేను చేస్తున్న సినిమాల విషయానికొస్తే.. గౌతమ్ మీనన్‌తో 'ధ్రువ నక్షత్రం' సినిమా చేయబోతున్నా. అలాగే 'సామి స్క్వేర్' చేస్తున్నా. తర్వాత కమల్ సార్ బ్యానర్‌లో థ్రిల్లర్ మూవీ చేయబోతున్నాను.

భావన పెళ్లయింది



తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ ప్రేక్షకులకు సుపరిచితురాలైన భావన వివాహం కన్నడ నిర్మాత నవీన్‌తో జరిగింది. కేరళలోని త్రిసూర్‌లో వీరిద్దరు ఒక్కటి అయ్యారు. కొద్దిమంది సన్నిహితులు, బంధుమిత్రులు ఈ వివాహానికి హాజరు అవ్వడం విశేషం. భావన ప్రస్తుతం మలయాళంలోనే ఎక్కువగా సినిమాలు చేస్తోంది. భావన తెలుగులో మహాత్మ, ఒంటరి సినిమాలు చేయడం తెలిసిందే. ఒక పెద్ద వివాదం అనంతరం భావన జీవితంలో చోటు చేసుకున్న శుభ పరిణామాన్ని అందరూ స్వాగతిస్తున్నారు.

దివ్యమణి గీతావిష్కరణ

మోహ మాయా ఎంటర్‌టైన్మెంట్స్, రెడ్ నొడ్ మీడియా పతాకంపై గిరిధర్ గోపాల్ స్వీయ దర్శకత్వంలొ నిర్మిస్తొన్న చిత్రం "దివ్యమణి". గిరిధర్ గోపాల్ స్టీవ్ శ్రీధర్ సంగీతాన్ని అందించిన ఈ పాటలను ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. మధురా ఆడియో ద్వారా పాటలను లెజెండరీ డాన్సర్ పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డ్‌ల గ్రహీత డా. యామిని కృష్ణమూర్తి విడుదల చేసారు. ప్రముఖ యోగా గురు, మార్షల్ ఆర్ట్స్ సురేష్ కమల్ హీరోగా, వైశాలి, కిమయా హీరోయిన్స్‌గా "దివ్యమణి" చిత్రంలో నటిస్తున్నారు.



యామిని కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నా భాష, నా మనుషుల మధ్య ఈ కార్యక్రమం జరుపుకోవటం ఆనందంగా ఉంది. గిరిధర్ గోపాల్‌కు విజయం లభించాలని ఆశిస్తున్నానన్నారు

ఈ చిత్రానికి మాటలు: బలభద్రపాత్రుని రమణి, సినిమాటోగ్రఫీ: రాజేష్ కాటా, ఫైట్స్: జైక (థాయ్‌లాండ్), రామ్-లక్ష్మణ్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ : స్టీవ్ శ్రీధర్, సునీల్ కశ్యప్, కథ- దర్శకత్వం : గిరిధర్ గోపాల్

రీ ఎంట్రీ ఇస్తున్న మొన్నటి బాపు బొమ్మ-నేటి బొద్దుగుమ్మ

తెలుగు ప్రేక్షకులలో తనదైన ముద్రవేసుకుందీ ముద్దుగుమ్మ. పెళ్లి పుస్తకంతో తన సినీ పుస్తకం తెరిచి, ఎదురింటి మొగుడు, పక్కింటి పెళ్ళాం, ఇద్దరు పెళ్లాల ముద్దుల పోలీస్.. ఇలా.. సుమారు యాభై సినిమాలతో తన సినీ పుస్తకం నింపేసుకుంది తెలుగు వారింట్లో ఎక్కడ పెళ్లి జరిగినా 'శ్రీరస్తు..శుభమస్తు...' పాట మోగాల్సిందే...పెళ్లి వీడియోలలో చూడాల్సిందే. తన సహజ నటనతో అలరించిన అలనాటి నటి దివ్యవాణి ప్రస్తుతం నా పేరు మీనాక్షి, పవిత్రబంధం సీరియల్స్‌లో నటిస్తూ బుల్లితెర ప్రేక్షకుల్ని అలరిస్తోంది. తాజాగా మహా నటి సావిత్రి జీవిత కథ ఆధారంగా నిర్మిస్తున్న 'మహానటి' చిత్రంలో సావిత్రిగా నటిస్తున్న కీర్తి సురేష్ తల్లి పాత్రలో నటిస్తోంది. పెర్‌ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న మంచి పాత్రలు వస్తే మరిన్ని సినిమాలు తప్పనిసరిగా చేస్తాను' అంటోంది దివ్యవాణి.



సూర్య
హైదరాబాద్
మంగళవారం 23 జనవరి 2018
11

ఆ ఫోటోలు వాడడంతోనే బెంగళూరు షో రద్దు చేసుకున్నాను



ముంబయి : శృంగార నటిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టి స్టార్‌గా ఎదిగిన నటి సన్నీ లియోన్. న్యూ ఇయర్ సందర్భంగా ఆమె బెంగళూరులో నిర్వహించిన వేడుకలో పాల్గొనేందుకు ఒప్పందం చేసుకున్నారు. అయితే, అకస్మాత్తుగా ఆమె ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. దానిపై తాజాగా ఆమె స్పందిస్తూ, 'ఆ షో రద్దు కావడానికి కారణం కచ్చితంగా తెలియదు. కానీ, ఆ ఘటన తనను చాలా బాధించింది' అని చెప్పారు. బెంగళూరులో నిర్వహించాల్సిన ఆ ఈవెంట్ ప్రచారం కోసం 15 ఏళ్ల క్రితం నాటి తన ఫోటోలను వాడారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అలాంటి ఈవెంట్‌లో పాల్గొనేంత పెద్ద సెలబ్రిటీని కాదని ఆమె వ్యంగ్యంగా చెప్పింది. ఆ సమయంలో తన అభిమానులతో పాటు, మీడియా మద్దతుగా నిలిచిందని ఆమె ధన్యవాదాలు తెలిపింది. అలాంటి సమయాల్లో ఎంత సున్నితంగా మాట్లాడితే ప్రేక్షకులు అంత బాగా అర్థం చేసుకుంటారని సన్నీ లియోన్ తెలిపింది.

రోజుల వ్యవధిలోనే రెండు బంద్‌లు

బెంగళూరు : కన్నడ అనుకూల సంఘాలు, రైతులు కర్నాటక రాష్ట్రంలో రోజుల వ్యవధిలోనే రెండు రోజుల బంద్ నిర్వహణకు పిలుపు ఇచ్చారు. మహదాయి నదీ వివాద పరిష్కారం కోరుతూ ఈ నెల 25న రాష్ట్రవ్యాప్త బంద్ ఒకటి జరగనుంది. అలాగే, ప్రధాని నరేంద్ర మోడీ బెంగళూరులో పర్యటించే రోజు ఫిబ్రవరి 4న నగరంలో బంద్ నిర్వహణకు సంఘాలు పిలుపు ఇచ్చాయి. బీజేపీ రాష్ట్ర స్థాయి పరివర్తన ర్యాలీలో పాల్గొనేందుకు ప్రధాని మోడీ రానున్నారు. అదే రోజు బంద్ నిర్వహణ ద్వారా సమస్య తీవ్రతను ప్రధానికి తెలియజేసేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మహదాయి నదీ వివాదం పరిష్కారానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం, పార్టీలపై ఒత్తిడి తీసుకురావాలని కన్నడ గ్రూపులు ప్రజలకు పిలుపు ఇచ్చాయి.

నిరుద్యోగులకు తాయిలాలతో సరి



- టీలు అమ్ముకునే వ్యక్తే స్నాక్స్ అమ్ముకోమంటాడు
- ఆర్థికవేత్త అయి ఉంటే ఇలాంటి మాటలు చెప్పరు
- మోడీపై పటేళ్ల ఉద్యమ సారథి హార్దిక్ పటేల్ ఆగ్రహం
- 30 లేఖలు రాసినా సమాధానం లేదు : అన్నా హజారే




అహ్మదాబాద్ : ప్రధాని నరేంద్ర మోడీపై పటేళ్ల ఉద్యమ సారథి హార్దిక్ పటేల్ తీవ్ర విమర్శలు చేశారు. ఓ టీలు అమ్ముకునే వ్యక్తి మాత్రమే (పరోక్షంగా ప్రధాని నరేంద్ర మోడీ) నిరుద్యోగులకు స్నాక్స్ అమ్ముకోండని చెబుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన తన అధికారిక ట్విటర్ ఖాతాలో ఈ మేరకు ట్వీట్ చేశారు. 'చాయ్‌లమ్ముకునే వ్యక్తి మాత్రమే సమోసాలు అమ్ముకొమ్మని నిరుద్యోగులకు చెప్తారు. అంతే గానీ, ఆ వ్యక్తి ఆర్థికవేత్త అయి ఉంటే ఇలాంటి మాటలు ఎప్పటికీ చెప్పరు' అని ట్వీట్‌లో హార్దిక్ పేర్కొన్నారు. ఇటీవల ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ఉపాధిపై స్పందిస్తూ 'ఒక వ్యక్తి పకోడాలు అమ్ముకొని సాయంత్రానికి రూ. 200 పట్టుకొని ఇంటకి వస్తే దాన్ని ఉపాధిగా పరిగణిస్తారా? లేదా?' అని అన్నారు. దీనిపైనే హార్దిక్ మాట్లాడుతూ, మోడీ పరోక్షంగా నిరుద్యోగులను సమోసాలు, పకోడాలు అమ్ముకొమ్మని సలహాలు ఇస్తున్నారని విమర్శించారు.

నరేంద్ర మోడీపై విరుచుకుపడ్డ అన్నా హజారే

ప్రధాని నరేంద్ర మోడీపై అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడు అన్నా హజారే తీవ్ర విమర్శలు గుప్పించారు. మోడీలో అహంకారం పెరిగిపోయిందని ఆయన విమర్శించారు. గత మూడేళ్ల నుంచి తాను మోడీకి 30కి పైగా లేఖలు రాశానని... అయినా ఒక్క లేఖకు కూడా ఆయన బదులు ఇవ్వలేదని అన్నారు. తాను 'ప్రధానిని' అనే అహంకారం ఆయనలో నరనరాన జీర్ణించుకుపోయిందని విమర్శించారు. ఈ అహం వల్లే తన లేఖలకు స్పందించలేదని అన్నారు. మహారాష్ట్రలోని సంగ్లీ జిల్లా అట్‌పడీలో ప్రజల మద్దతు కోసం ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీపై విరుచుకుపడ్డారు.

రైళ్లలో 12 లక్షల సీసీటీవీ కెమెరాలు



న్యూఢిల్లీ : ప్రయాణికులకు భద్రతతో కూడిన ప్రయాణానుభూతులను కల్పించేందుకు దేశ వ్యాప్తంగా అన్ని రైళ్లు, రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాయి. త్వరలోనే 11 వేల రైళ్లు, 8500 రైల్వే స్టేషన్లలో దాదాపు12 లక్షల సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు రైల్వే శాఖ కసరత్తు సాగిస్తోంది. 2018-19 రైల్వే బడ్జెట్‌లో దీని కోసం రూ 3000 కోట్లతో నిధి ఏర్పాటు కానున్నది. రైల్వేల ప్రణాళిక ప్రకారం ప్రతి కోచ్‌లో ఎనిమిది సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. రైల్వే స్టేషన్లలో ప్రవేశ ద్వారాల నుంచి అన్ని ప్రదేశాలను కవర్ చేసేలా నిఘా నేత్రాల పర్యవేక్షణ ఉండేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కేవలం 395 స్టేషన్లు, 50 రైళ్లలో సీసీటీవీ వ్యవస్థ అందుబాటులో ఉంది. రాబోయే రెండేళ్లలో రాజధాని, శతాబ్ధి, దురంతో సహా అన్ని ఎక్స్‌ప్రెస్, ప్రీమియర్ రైళ్లలో ఆధునిక నిఘా వ్యవస్థలను అందుబాటులోకి తెస్తామని రైల్వే మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి తెలియజేశారు. వివిధ మార్గాల ద్వారా ఈ కార్యక్రమానికి భారీగా నిధులు సమీకరించేందుకు రైల్వేలు సన్నాహాలు చేస్తున్నాయి. మరో వైపు దేశవ్యాప్తంగా రైలు ప్రమాదాలు పెరుగుతున్న క్రమంలో రానున్న రైల్వే బడ్జెట్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని అధికారులు తెలిపారు.

కేంద్ర మంత్రికి చురకలంటించిన ప్రకాశ్ రాజ్



బెంగళూరు : ఛార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామక్రమ సిద్ధాంతం తప్పు అని, మన పురాణాలు అలా చెప్పలేదని, డార్విన్ సిద్ధాంతాన్ని కాలేజీలు, స్కూల్స్‌లో బోధించకూడదని కేంద్ర మంత్రి సత్యపాల్ సింగ్ రెండు రోజుల క్రితం విచిత్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సార్లు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసిన సినీనటుడు ప్రకాశ్‌రాజ్ మంత్రి సత్యపాల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కూడా విరుచుకు పడ్డారు. మనిషి కోతి నుంచి పుట్టాడన్న విషయాన్ని మన పూర్వీకులు చూడలేదని మంత్రిగారు అంటున్నారని, అయితే, ఇప్పుడు మళ్లీ కొన్ని భిన్నమైన పరిస్థితులను మాత్రం మనం చూస్తున్నామన్న విషయాన్ని మీరు అంగీకరించకుండా ఉండగలరా? అని ప్రశ్నించారు. అంటే మానవుడు ప్రస్తుతం కోతిలా మారి గతాన్ని తవ్వుతూ మళ్లీ రాతి యుగం కాలం నాటికి తీసుకువెళుతున్నాడని ట్వీట్ చేసి చురకలంటించారు.

భారతీయ వరుడు, పాకిస్తానీ వధువు

- పెళ్లికి సుష్మా స్వరాజ్ సాయం
- వీసా కోసం ఇబ్బంది పడ్డ పెళ్లి కూతురు
- సుష్మా చొరవతో ఒక్కటైన జంట
- ధన్యవాదాలు తెలిపిన పెళ్లి కొడుకు



లక్నో : లక్నోకి చెందిన నఖీ అలీ ఖాన్‌కు పాకిస్తాన్‌కు చెందిన సబాహత్ ఫాతిమాతో పెళ్లి నిశ్చయమైంది. కానీ వారి పెళ్లికి వీసా అడ్డంకిగా మారింది. పాకిస్తాన్ నుంచి ఇండియా వచ్చేందుకు సబాహత్‌కు వీసా మంజూరు కాలేదు. దీంతో పెళ్లి కొడుకు నఖీ అలీ ఖాన్ విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్‌కు తన సమస్యను విన్నవించుకున్నాడు. ఎప్పటి వలె సుష్మా స్వరాజ్ తనకు వీలైనంత సాయం చేశారు. సబాహత్‌కు వీసా మంజూరు చేసింది. దీనితో వారి వివాహం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా పెళ్లి కొడుకు నఖీ అలీ ఖాన్ మంత్రి సుష్మా స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు. నఖీ అలీ ఖాన్, సబాహత్ కుటుంబాల మధ్య ఎప్పటి నుంచో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కానీ దేశ విభజన సమయంలో సబాహత్ కుటుంబీకులు పాకిస్తాన్ వెళ్లిపోయారు. త్వరలోనే సబాహత్‌కు భారత పౌరసత్వం పొందే విషయంలో కూడా సుష్మా స్వరాజ్‌ను కలవనున్నట్లు నఖీ తెలిపారు. విదేశాంగ శాఖ మంత్రి ఇలా పెళ్లి జంటలను ఏకం చేయడం ఇదేం మొదటిసారి కాదు. గత ఆగస్టులో కూడా కరాచీకి చెందిన సాదియా, లక్నోకి చెందిన సయ్యద్ షారిక్‌లకు కూడా ఇదే సమస్య వచ్చినప్పుడు ఆమె తన వంతు సాయం చేసి వారి పెళ్లి జరిగేలా చేశారు.

రెండో ప్రపంచ యుద్ధం తరువాత తొలిసారిగా యుద్ధ భయంతో వణుకుతున్న జపాన్

- దశాబ్దాల తరువాత మిలిటరీ డ్రిల్
- క్షిపణి దూసుకొస్తోందని మైకుల్లో ప్రకటన
- ప్రజల్లో అవగాహన కోసమేనన్న జపాన్



టోక్యో : పక్కనే ఉన్న ఉత్తర కొరియా నుంచి ఎప్పటికైనా ముప్పు తప్పదని భావిస్తున్న జపాన్ రెండో ప్రపంచయుద్ధం తరువాత తొలిసారిగా యుద్ధ భయంతో వణికిపోతోంది. ఎన్నో దశాబ్దాల తరువాత తొలిసారిగా మిలిటరీ డ్రిల్ చేసి, అత్యవసర పరిస్థితి ఏర్పడితే రాజధాని టోక్యోను ఎలా వదిలి వెళ్లాలన్న విషయమై ప్రజల్లో అవగాహన కల్పించింది. ఇందులో భాగంగా నగరమంతా మైకుల ద్వారా అణు బాంబు పడనుందని హెచ్చరికలు చేస్తూ, తక్షణమే అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోవాలని సూచించింది. టోక్యో అమ్యూజిమెంట్ పార్క్ వేదికగా ఈ డ్రిల్ జరిగింది. అక్కడ ఉన్న వారందరికీ మిసైల్ దూసుకువస్తోంది. మిసైల్ దూసుకువస్తోంది అని కేకలు పెడుతూ పోలీసులు పరుగులు పెట్టారు. ప్రతి ఒక్కరూ భవనాల్లోకి, భూగర్భ గృహాల్లోకి, పక్కనే ఉన్న సబ్‌వే రైల్వే స్టేషన్‌లోకి నిదానంగా వెళ్లిపోవాలని సూచించారు. ఆపై కొన్ని నిమిషాల తరువాత, మిసైల్ గ్రేటర్ టోక్యో రీజియన్ దాటి పసిఫిక్ మహాసముద్రం వైపు వెళ్లిపోయిందన్న ప్రకటన వినిపించింది. కాగా, ఇంత వరకూ జపాన్‌లో భూకంపం వస్తే ఎలా తప్పించుకోవాలన్న విషయంలోనే ప్రజల్లో అవగాహన పెంచేందుకు తరచు మిలిటరీ డ్రిల్స్ జరుగుతుంటాయి. ఇప్పుడు అణు యుద్ధం ముప్పు కూడా పొంచి ఉండడంతో నగరంలో మరిన్ని భూగర్భ గృహాలను నిర్మిస్తున్నారు.

దేవుడికి అంతా ముందే తెలుసు

20 మంది ఎమ్మెల్యేల అనర్హతపై పెదవి విప్పిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీలోని అధికార ఆప్ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలు అనర్హతకు గురి కావడం పట్ల ఆ పార్టీ అధినేత, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ, దేవుడికి అంతా తెలుసని, మూడేళ్ల తరువాత 20 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని ఆయనకు ముందే తెలుసునని చెప్పారు. అందుకే అసెంబ్లీలో 70 స్థానాలకు గాను 67 స్థానాల్లో గెలుపొందే విధంగా చేశాడని ఆయన చమత్కరించారు. తమపై కొంత మంది కుట్రలు పన్ని తమ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు బనాయించినా అనుకున్నది సాధించలేకపోయారని, ఆ తరువాత తనపై సీబీఐ దాడులు కూడా చేయించినప్పటికీ వారికి ఫలితం దక్కలేదని అన్నారు. వారి ప్రణాళికలేవీ ఫలించడం లేదని ఆందోళన చెందిన కుట్రదారులు తమ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా చేశారని కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆస్కార్ నామినేషన్లను వెల్లడించనున్న ప్రియాంక చోప్రా

- షూటింగ్ ఫోటోలను షేర్ చేసిన అకాడమీ
- నేడు వీడియో రూపంలో నామినేషన్ల వెల్లడి
- షూటింగ్‌లో పాల్గొన్న మరికొందరు తారలు



లాస్ ఏంజెలిస్ : గత ఏడాది వలెనే ఈ ఏడాది కూడా ఆస్కార్ల నామినేషన్ల జాబితాలను వీడియో రూపంలో విడుదల చేసేందుకు ద అకాడమీ నిర్ణయించుకుంది. ఇందు కోసం షూటింగ్ కూడా ప్రారంభించింది. ఈ నామినేషన్లు వెల్లడించే తారల్లో భారతీయ నటి ప్రియాంక చోప్రాకు కూడా అవకాశం దక్కింది. ఈ నామినేషన్ల వీడియో షూటింగ్‌కు సంబంధించి అకాడమీ షేర్ చేసిన కొన్ని ఫోటోల ద్వారా ఈ విషయం తెలిసింది. ప్రియాంక షూటింగ్‌తో పాటు రెబల్ విల్సన్, మిషెల్ రోడ్రిగ్వెజ్, రొసారియో డాసన్‌ల షూటింగ్ ఫోటోలను అకాడమీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. 2017 ముందు వరకు నామినేషన్ల జాబితాను ఎలాంటి అట్టహాసమూ లేకుండా అకాడమీ విడుదల చేసేది. కానీ గత ఏడాది నుంచి ఇలా కొంత మంది తారలను ఎంపిక చేసి, వారితో నామినేషన్ల పేర్లను చదివించిన వీడియోలను రూపొందించడం ప్రారంభించింది. దీని వల్ల అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచే అవకాశం కలుగుతుంది. మార్చి 4న ఈ అవార్డుల వేడుక జరగనుంది.

నా ప్రాణం పోయేలోగా లక్ష్యం సాధిస్తా



చెన్నై : వచ్చేనెల 21 నుండి తన సొంతగడ్డ రామనాథపురం నుండి యాత్రను ప్రారంభించబోతున్నానని ప్రముఖ సినీ నటుడు కమల హాసన్ తెలిపారు. చెన్నైలో తన అభిమాన సంఘాలతో సమావేశమైన అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశం గొప్పతనాన్ని చాటేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నానని అన్నారు. తన రాజకీయ యాత్రకు తమిళనాడు నుంచి శ్రీకారం చుడుతున్నానని ఆయన తెలిపారు. అంతే కాకుండా నా ప్రాణం పోయేలోగా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తాననే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రాజకీయ యాత్రలో దేశభక్తిగల యువత తనతో కలసి నడిచేందుకు ముందుకు రావాలని కమల హాసన్ పిలుపు ఇచ్చారు.

వెంకటేశ్వర స్వామి కలలో చెప్పాడంటూ, ఒక్క రూపాయికే చీర

కిలో మీటర్ల కొద్దీ బారులు తీరిన మహిళాలోకం

బీదర్ : ఒక్క రూపాయికి ఏం వస్తుంది? కనీసం టీ కూడా రాదుగా అంటారా? అయితే మీరు బీదర్ వెళ్లి రావాల్సిందే. బీదర్ వెళితే, మీకు ఒకే ఒక్క రూపాయికి చీర లభిస్తుంది. తిరుమల వెంకటేశ్వరస్వామి చెప్పారంటూ, 5 లక్షల చీరలను ఒక్కొక్కటీ రూపాయికే అమ్మడాన్ని ప్రారంభించాడో వ్యక్తి. ఈ విషయమై ఇంకాస్త లోతుగా వెళితే, బీదర్‌లోని ఓ వస్త్ర దుకాణం యజమాని చంద్రశేఖర్ జేడీఎస్ పార్టీ వీరాభిమాని. ఈ సంవత్సరం జరిగే ఎన్నికల్లో జేడీఎస్ విజయం సాధించి, తమ నేత కుమారస్వామి మరోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించాలన్నది ఆయన కోరిక. కొద్ది రోజుల క్రితం వెంకన్న కలలోకి వచ్చి, కుమారస్వామి మళ్లీ సీఎం కావాలంటే, 5 లక్షల చీరలను పంచాలని చెప్పాడట. దీంతో కేవలం ఒక్క రూపాయికే చీరను విక్రయించాలని నిర్ణయించానని, 15 రోజుల పాటు మాత్రమే ఈ స్కీమ్ అమలులో ఉంటుందని చెబుతున్న చంద్రశేఖర్ దుకాణం ముందు ఇప్పుడు మహిళలు బారులు తీరారు.

క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌కు ఫిల్మ్‌ఫేర్ అవార్డు



ముంబయి : ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌కు ఉత్తమ నటుడి అవార్డు వచ్చింది. అవును. ఫెమినా ఇండియా మేగజైన్ వారి ట్వీట్ తప్పిదం ప్రకారం ఇర్ఫాన్ పఠాన్‌కు అవార్డు ఇవ్వాలని నెటిజన్లు కోరుతున్నారు. 63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో 'హిందీ మీడియం' సినిమాకు గాను బాలీవుడ్ నటుడు ఇర్ఫాన్ ఖాన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. అయితే, ఆయనకు కృతజ్ఞతలు చెబుతూ ఫెమినా ఇండియా చేసిన ట్వీట్‌లో ఇర్ఫాన్ ఖాన్‌కు బదులుగా ఇర్ఫాన్ పఠాన్‌ను ట్యాగ్ చేయడంతో ఈ గందరగోళం ప్రారంభమైంది. అది సరిపోదన్నట్లు స్వయంగా ఇర్ఫాన్ పఠాన్ వారి ట్వీట్‌కు రిప్లై ఇవ్వడంతో నెటిజన్లు నవ్వు పుట్టించే కామెంట్లు చేస్తున్నారు. 'నేను వేడుకకు రాలేక పోయాను... నా అవార్డును మా ఇంటికి పంపండి' అని పఠాన్ ఫన్నీ ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ, 'ఈ కేసును సీబీఐకి అప్పగించాలి', 'మరి యూసుఫ్ పఠాన్‌కు ఏ అవార్డు వచ్చింది?', 'క్రికెట్ ఆడిన వారికి కూడా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు ఇస్తారా?' అంటూ కామెంట్లు చేశారు. ఈ ట్వీట్‌ను ఫెమినా సిబ్బంది ఇంకా మార్పు చేయకపోవడం గమనార్హం.

నేను పుట్టినప్పటి నుంచే రాజకీయాల్లో ఉన్నాను: తమిళ నటుడు ఉదయనిధి స్టాలిన్



చెన్నై : తాను పుట్టినప్పటి నుంచి రాజకీయాల్లోనే ఉన్నానని తమిళ నటుడు ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. డీఎంకే అధినేత కరుణానిధి మనవడైన ఉదయనిధి తాజాగా మీడియాతో మాట్లాడుతుండగా రాజకీయాల్లోకి వస్తారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి ఆయన సమాధానమిస్తూ, డీఎంకే పార్టీ తన రక్తంలోనే ఉందని, సినిమాల్లోకి రాక ముందే రాజకీయాల్లో తనకు అనుభవం ఉందని అన్నారు. కాకపోతే సినిమాల్లోకి వచ్చిన తరువాత తాను రాజకీయాల గురించి ఆలోచించకూడదు అనుకున్నానని ఉదయనిధి చెప్పారు. గతంలో మాత్రం తన తండ్రి స్టాలిన్ కోసం చెన్నైలోని 'థౌజండ్ లైట్స్' ప్రాంతంలో ప్రచారంలో పాల్గొన్నానని చెప్పారు. ప్రస్తుతం తమిళనాడులో రజనీకాంత్, కమల హాసన్ వంటి నటులు రాజకీయాల్లోకి వస్తున్న నేపథ్యంలో తాను కూడా పూర్తి స్థాయిలో రాజకీయాల్లోకి రావడానికి ఇదే మంచి సమయమని అన్నారు.

చైనాలో 8 వేలకు పైగా థియేటర్లలో విడుదల కాబోతున్న సల్మాన్ చిత్రం

- మార్చి 2న అక్కడ విడుదల కాబోతున్న 'భజరంగీ భాయిజాన్'
- 'లిటిల్ లోలిత మంకీ గాడ్ అంకుల్' పేరుతో విడుదల
- 'దంగల్' వసూళ్లను తిరగరాసే అవకాశం?



బీజింగ్ : చైనాలో భారత సినిమాలకు విపరీత ఆదరణ లభిస్తోంది. ఆమిర్ ఖాన్ 'దంగల్', 'సీక్రెట్ సూపర్‌స్టార్' చిత్రాలు విడుదలై భారీ వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. ఇక సల్మాన్ కూడా అక్కడ వసూళ్లు పట్టడానికి బయలుదేరుతున్నాడు. ఆయన నటించిన 'భజరంగీ భాయ్జాన్' చిత్రం చైనాలో మార్చి 2న విడుదల కాబోతోంది. ఈ సినిమా 8 వేలకు పైగా థియేటర్లలో విడుదల కాబోతుండడం విశేషం. ఈ చిత్రాన్ని ఈరోస్ ఇంటర్నేషనల్, చైనాకు చెందిన ఈ-స్టార్స్ ఫిల్మ్స్ లిమిటెడ్ సంయుక్తంగా 'లిటిల్ లోలిత మంకీ గాడ్ అంకుల్' పేరుతో విడుదల చేయబోతున్నట్లు బాలీవుడ్ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రచార చిత్రాన్ని కూడా ఆయన పోస్ట్ చేశారు. చైనాలో ఆమిర్ ఖాన్ 'దంగల్' సినిమా అత్యధిక వసూళ్లు సాధించిన విదేశీ చిత్రంగా నిలవగా, 'సీక్రెట్ సూపర్‌స్టార్' సినిమా అత్యధిక మొదటి రోజు కలెక్షన్లు సాధించిన విదేశీ చిత్రంగా నిలిచింది. అయితే, ఈ రెండు రికార్డులను సల్మాన్ ఖాన్ "జరంగీ భాయ్జాన్' తిరగరాసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయనున్న అఖిలేశ్ యాదవ్

లక్నో : వచ్చే ఏడాది జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేయనున్నట్లు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. కన్నౌజ్ నియోజకవర్గం నుంచి తాను ఎంపీగా పోటీ చేస్తానని అఖిలేశ్ వెల్లడించారు. ప్రస్తుతం అదే స్థానం నుంచి ఆయన భార్య డింపుల్ యాదవ్ ఎంపీగా ఉన్న సంగతి తెలిసిందే. సోషలిస్టు నేత జనేశ్వర్ మిశ్రా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అఖిలేశ్ వచ్చే ఏడాది కార్యాచరణ గురించి కొన్ని ముఖ్య విషయాలను వెల్లడించారు. ఆయనతో పాటు ములాయం సింగ్ కూడా మెయిన్‌పురి నుంచి ఎంపీగా పోటీ చేస్తారని అఖిలేశ్ తెలిపారు.

ఆ టీవీ చానల్ క్షమాపణలు చెప్పాల్సిందే

చెన్నై : ప్రముఖ సినీ నటుడు సూర్య ఎత్తును గేలి చేసేలా సన్ నెట్‌వర్క్‌లో ప్రసారమైన కార్యక్రమంలో వ్యాఖ్యాతలు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. సూర్య అభిమానులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికే విశాల్ వంటి సినీ ప్రముఖులు దీన్ని ఖండించారు. సూర్యపై వ్యాఖ్యలు సరి కావని ఖుష్బూ అంటూ, సంబంధిత టీవీ చానల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నటనకు ఆహార్యంతో సంబంధం లేదని ఆమె ట్వీట్ చేశారు. సినీ కళాకారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఇలాంటి కథ నాలను ప్రసారం చేయడాన్ని ఇంతటితో ముగించాలని అన్నారు.

ప్రణబ్ ఫోటోపై రెచ్చిపోయిన బంగ్లా సోషల్ మీడియా



ఢాకా : బంగ్లాదేశ్‌లోని భారత హై కమిషన్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమం సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో పాటు బంగ్లాదేశ్‌కు చెందిన రాజకీయ నాయకులు, దౌత్యవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికార లాంఛనం ప్రకారం ప్రణబ్ ముఖర్జీతో పాటు బంగ్లాదేశ్ ఆహ్వానితులు కలిసి ఫోటోలు దిగారు. అందులో ఓ ఫోటోను భారత హై కమిషన్ కార్యాలయం తన ఫేస్‌బుక్ పేజీలో పోస్ట్ చేయడంతో బంగ్లాదేశ్ సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేగింది. అందుకు కారణం ప్రణబ్ ముఖర్జీ కుర్చీలో కూర్చొని ఉండడం, బంగ్లాదేశ్ ఆహ్వానితులు ఆయన వెనుక నిలబడి ఉండడం. అందులోనూ బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు హెచ్‌ఎం ఇర్షాద్ నిలబడి ఉండడం, ఆయన పక్కన బంగ్లాదేశ్ ప్రస్తుత స్పీకర్ శిరిని చార్మిన్ చౌధురి నిలబడడం. ఇది భారత ముందు బంగ్లాదేశ్‌కు తలవంపులేనంటూ బంగ్లా సోషల్ మీడియా గోల చేసింది. బంగ్లాదేశీయులు హోదాల కన్నా పెద్ద వయస్కులను ఎక్కువగా గౌరవిస్తారు. ఆ లెక్కన ప్రణబ్ ముఖర్జీని గౌరవించాలనుకున్నా ప్రణబ్‌కు 82 ఏళ్లు కాగా, ఇర్షాద్‌కు 89 ఏళ్లు. ఈ లెక్కనైనా ఇర్షాద్, ప్రణబ్ పక్కన కూర్చోవాలీ లేదా ఇర్షాద్ గౌరవార్థం ప్రణబ్ కూడా లేచి నిలబడాలి కదా! అని విమర్శకులు ప్రశ్నిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ప్రణబ్‌కు ఈ మాత్రం సంస్కృతి తెలియకపోతే బంగ్లాదేశ్ సంస్కృతి గురించి బాగా తెలిసిన ఆయన భార్య నుంచైనా ఆ సంస్కృతిని ఆయన గౌరవించలేరా అని ప్రశ్నిస్తున్నారు. తరతరాల పాటు విదేశీయుల పాలనలో మగ్గిన బంగ్లాదేశీయులకు ఇప్పుడు వారి పాలకులు ఎవరు, ఎవరి పాదాలను తాకారు? ఎవరు, ఎవరి చెంతన నిలబడ్డారు? ఎక్కడ నిలబడ్డారు? ఎవరు కూర్చున్నారు, ఎవరు నిలబడ్డారు? ఏ స్థానంలో నిలబడ్డారు? ఇత్యాది వివరాలన్నిటినీ వారు బాగా పట్టించుకుంటున్నారు. కానీ బంగ్లాదేశ్ పాలకులు మాత్రం ఎప్పుడూ భారత్ పాలకులను గౌరవిస్తారు. 1971లో వారి విముక్తి పోరాటానికి భారతదేశం సాయం చేయడమే అందుకు కారణం. ప్రైవేట్ పర్యటనపై ఇటీవల బంగ్లాదేశ్‌కు వచ్చిన ప్రణబ్ ముఖర్జీ బంగ్లాలో వారం రోజుల పాటు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు భారత్ హైకమిషన్ ఆతిథ్యం లభించింది. ఈ సందర్భంగానే ఇర్షాద్, బంగ్లా స్పీకర్, దౌత్యవేత్తలతో ఆయన ఫోటో దిగడం, అది వివాదాస్పదం అవడం జరిగింది. సకాలంలో స్పందించిన భారత్ దౌత్య కార్యాలయం ఫోటోను తొలగించింది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జనవరి 2018
12
సూర్య స్పోర్ట్స్

ఐపీఎల్ సీజన్ తేదీలివే



న్యూఢిల్లీ: అతిపెద్ద పొట్టి క్రికెట్ పండుగ ఐపీఎల్ ప్రారంభ, ముగింపు తేదీలను ప్రకటించారు. ఐపీఎల్ పదకొండో సీజన్ ఏప్రిల్ 7న మొదలై మే 27న ముగుస్తుందని పాలక మండలి వెల్లడించింది. గత సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబయి ఇండియన్స్ సొంతమైదానం వాంఖడేలో ప్రారంభ, ముగింపు మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సీజన్ నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లు ఒక గంట ముందుగా ప్రారంభం కానున్నాయి. ఎప్పటిలా రాత్రి 8 గంటలకు, సాయంత్రం 4 గంటలకు కాకుండా ముందుగా నిర్వహించనున్నారు. ఐపీఎల్ ప్రసార హక్కులు దక్కించుకున్న స్టార్ ఇండియా మ్యాచ్‌ల సమయం మార్చాలని కోరింది. ఐపీఎల్ పాలక మండలి దీనికి ఆమోదం తెలిపింది అని ఐపీఎల్ ఛైర్మన్ రాజీవ్ శుక్లా తెలిపారు. రాత్రి 8 గంటల మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం 7 గంటలకు మారుతుంది అని ఆయన పేర్కొన్నారు. కింగ్స్ ఎలెవన్ పంజాబ్ సొంత మైదానమైన మొహాలిలో నాలుగు, ఇండోర్‌లో మూడు మ్యాచ్‌లు ఆడుతుంది. రాజస్థాన్ హైకోర్టులో జనవరి 24న విచారణ పూర్తైన తర్వాత రాజస్థాన్ రాయల్స్ సొంత మైదానంపై స్పష్టత రానుంది. మొత్తం 578 మంది ఆటగాళ్లు వేలానికి రానుండగా అందులో 369 మంది భారతీయులే. బెంగళూరులో జనవరి 27, 28 ఐపీఎల్ వేలం నిర్వహిస్తారు.

కోహ్లీ నువ్వు గ్రేట్ : మైకేల్ హోల్డింగ్



జొహాన్నెస్బర్గ్: భారత పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే గొప్ప బ్యాట్స్ మెన్ అని ఇప్పటికే నిరూపించుకున్నాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ప్రతిష్టాత్మక అవా ర్డుల్లో బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్‌తో పాటు వన్డే ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓ మాజీ ఆటగాడు మాత్రం.. కోహ్లీ ఇంగ్లాండ్ గడ్డపై రాణించి గొప్ప బ్యాట్స్‌మెన్ అని నిరూపించుకోవాలని సవాలు విసిరాడు. ఈ ఏడాది జూన్‌లో భారత జట్టు టెస్టు, వన్డే, టీ20 సిరీస్ కోసం ఇంగ్లాండ్ గడ్డపై అడుగు పెట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా వెస్టిండీస్ మాజీ బౌలర్ మైకెల్ హోల్డింగ్ మాట్లాడు తూ..2014లో భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించింది. ఈ పర్యటనలో 10 ఇన్నింగ్స్ ల్లో కలిపి కోహ్లీ సగటు 13.4శాతం మాత్రమే. ఈ ఏడాది కోహ్లీ ఇంగ్లాండ్ గడ్డపై తానేంటో నిరూపిం చుకోవల్సిన సమయం వచ్చింది. జో రూట్ సారథ్యంలోని ఇంగ్లాండ్ ను ఈ ఏడాది జూన్‌లో కోహ్లీ సేన ఢీకొట్టనుంది. గత ఇంగ్లాండ్ పర్యటనలో కోహ్లీ ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఈ ఏడాది కోహ్లీకి ఇంగ్లాండ్ గడ్డపై తానేంటో నిరూపించుకునేందుకు మరో అవకాశం వచ్చింది. కోహ్లీ అద్భుతమైన ఆటగాడే. నన్ను ఎవరైనా టాప్-3 క్రికెటర్లు ఎవరని అడిగితే ఆ లిస్టులో కోహ్లీ పేరు కూడా తప్పకుండా ఉంటుంది. అతను ఇంగ్లాండ్ గడ్డపై పరుగులు సాధించినప్పుడే గొప్ప ఆటగాడు అని ఒప్పుకొంటాను అని హోల్డింగ్ తెలిపాడు. ప్రస్తుత అంతర్జాతీయ క్రికెట్లో జో రూట్, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్ బెస్ట్ ఆటగాళ్లు. డివిలియర్స్ ఇప్పుడే తిరిగి టెస్టు క్రికెట్లో ఆడుతున్నాడు.

ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి

నొవాక్ జకోవిచ్ ఔట్

- సౌత్ కొరియా ప్లేయర్ హియోన్ చంగ్ చేతిలో పరాభవం
- జకోవిచ్ మూడు సెట్ల పాటు పోరాడినా ఫలితం శూన్యం
- అద్భుత ఆటతో మ్యాచ్‌ను గెలుచుకున్న చంగ్
- అనవసర తప్పిదాల కారణంగా జకోవిచ్ భారీ మూల్యం



కాన్‌బెర్రా: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మాజీ నంబర్ వన్, ఆరుసార్లు చాంపియన్ గా నిలిచిన నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ నాలుగో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. సౌత్ కొరియా ప్లేయర్ హియోన్ చంగ్ చేతిలో 6-7, 5-7, 6-7 తేడాతో ఓటమి చవిచూశాడు జకోవిచ్. జొకోవిక్ మొదటి సెట్ తర్వాత తన కుడి మోచేయికి చికిత్స చేసుకున్నాడు. జకోవిచ్ మూడు సెట్ల పాటు పోరాడినా చంగ్ అద్భుత ఆటతో మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో రెండు సెట్లు టై బ్రేకర్‌లోనే ఫలితం వచ్చాయి. ఒక కొరియన్ ప్లేయర్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్ చేరడం ఇదే మొదటిసారి. క్వార్టర్స్‌లో టెనిస్ సాండ్‌గ్రెన్‌తో చంగ్ తలపడనున్నాడు. అంతకు ముందు 2017లో కూడా జకోవిచ్ రెండో రౌండ్‌లోనే ఓటమి పాలయ్యాడు. జకోవిచ్ 2008, 2011, 2012, 2013, 2015, 2016లలో ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలుచుకున్నాడు. మ్యాచ్‌లో అనవసర తప్పిదాల కారణంగా జకోవిచ్ భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చింది. దీంతో తొలిసారిగా గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన హియోన్ అత్యుత్తమ ప్రదర్శనతో జకోవిచ్‌ను మట్టికరిపించి చరిత్ర సృష్టించాడు. గత ఆరునెలలుగా గాయాలతో సతమతం అవుతున్న జకోవిచ్ తొలి మూడు రౌండ్లలో కేవలం ఒక సెట్ మాత్రమే కోల్పోయాడు. ఈ ఓటమితో సెర్బియా స్టార్ జకోవిచ్ టోర్నీ నుంచి నిష్క్రమించక తప్పలేదు. గత మ్యాచ్‌ల్లో జకోవిచ్ 2008, 2015, 2016లలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గెలిచి సత్తా చాటాడు. మ్యాచ్‌లో విజయం సాధించిన అనంతరం హియోన్ చంగ్ మీడియాతో మాట్లాడుతూ.. జకోవిచ్ నాకు స్ఫూర్తి. మ్యాచ్ గెలిచానంటే నిజంగా నమ్మలేకపోతున్నాను.

నా కల నిజమైంది. మ్యాచ్‌లో విజయం సాధించడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఇది ఎంతో అద్భుతమైనదిగా అనిపిస్తుంది అని చెప్పాడు. కాగా ఇటీవల తన ఆట మళ్లీ గాడిన పడటానికి ధ్యానం సాయపడిందని సెర్బియా టెన్నిస్ స్టార్, ప్రపంచ మాజీ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్ చెప్పాడు. గాయం నుంచి కోలుకుని ఇటీవలే పునరాగమనం చేసిన జకోవిచ్.. ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తలపడ్డాడు. నేను ప్రతి రోజూ ధ్యానం చేస్తున్నా. దాని వల్ల ఏం సాధించానో చెప్పను. ఏం కోల్పోయానో చెబుతా. భయం పోయింది. ఒత్తిడి, ఆందోళన పోయాయి. మనం అంతిమంగా కోరుకునేది ఇదే అన్నాడు. ప్రస్తుతం తాను ఆటగాడిగానే కాక వ్యక్తిగానూ ఎదిగే ప్రయత్నంలో ఉన్నట్లు జకోవిచ్ చెప్పాడు.

ఇక్కడి తీరు అక్కడ వికెట్లు తీస్తుంది: కుల్‌దీప్



కోల్‌కతా: ప్రస్తుతం జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ దేశవాళీ టీ20 టోర్నీ పూర్తిగా ఆడటం వల్ల తన తీరు కోల్పోకుండా ఉంటుందని టీమిండియా చైనామన్ బౌలర్ కుల్‌దీప్ యాదవ్ అన్నాడు. దక్షిణాఫ్రికాలో వికెట్లు తీసేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం ఈనెల 24న కుల్‌దీప్ సఫారీ గడ్డకు బయలుదేరనున్నాడు. ఇప్పటి వరకు బాగానే సాగింది. దాదాపు మొత్తం టీ20 (సయ్యద్ ముస్తాక్ అలీ) సీజన్ ఆడాను. మ్యాచ్ ప్రాక్టీస్ లభించింది. నా లయ బాగుంది. అగ్రశ్రేణి ఆటగాళ్లు ఆడటం వల్ల మేలు జరిగింది. దక్షిణాఫ్రికాలో ఇదే ఊపు కొనసాగిస్తానని ఆశిస్తున్నాను. దేశవాళీ టీ20 టోర్నీలో వ్యక్తిగతంగా, జట్టు పరంగా ప్రతి మ్యాచ్ కీలకమే. రాష్ట్రం తరపున ఆడటం ఎప్పుడూ గౌరవమే. నేను ఆడేందుకు రాష్ట్రమే అన్ని విధాలా సాయపడింది అని కుల్‌దీప్ అన్నాడు. తానెప్పుడూ వికెట్లు తీసేందుకే ప్రాధాన్యత ఇస్తానని పరుగులు నియంత్రించేందుకు చూడనని కుల్‌దీప్ పేర్కొన్నాడు. టీ20 అంటేనే వికెట్లు తీయడం. మన జట్టు 230 పరుగులు చేస్తే ప్రత్యర్థి భారీ పరుగులు చేయడానికే చూస్తాడు. అలాంటప్పుడు వికెట్లు తీయడానికే చూస్తాను తప్ప పరుగులు నియంత్రించేందుకు ఆరాటపడను. ఇక టీమిండియాకు ఆడుతున్నప్పుడు ఫిట్‌గా ఉండాలి. సుదీర్ఘ కాలం ఆడాలన్నా ఫిట్‌నెస్ కీలకమే. కోల్‌కతా నైట్ రైడర్స్ తరవున ఐదేళ్లు ఆడాను. అవకాశం వస్తే మళ్లీ ఆడతాను. అది ఒక కుటుంబంలా ఉంటుంది. ఈడెన్ నా సొంత మైదానం లాంటింది. ఆ పిచ్‌పై ఎక్కడ ఎలా బౌలింగ్ చేయాలో తెలుసు. ఇక్కడ ఆడితే నాపై ఒత్తిడి ఉన్నట్టే అనిపించదు అని కుల్‌దీప్ పేర్కొన్నాడు.

అక్కడే నిజమైన క్రికెటరయ్యా: రైనా



కోల్‌కతా: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌లో ఆడటంతోనే తాను నిజమైన క్రికెటర్‌గా మారానని టీమిండియాకు దూరమైన సురేశ్ రైనా అన్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ దేశవాళీ టీ20 టోర్నీలో ఉత్తర్‌ప్రదేశ్ సారథిగా సోమవారం 59 బంతుల్లో 126 పరుగులు చేసి అజేయంగా నిలిచిన తర్వాత మీడియాతో మాట్లాడాడు. ఐపీఎల్‌లో సురేశ్‌రైనా 161 మ్యాచుల్లో 139.09 స్ట్రైక్‌రేట్‌తో 4,540 పరుగులు సాధించిన సంగతి తెలిసిందే. ధోనీ, జడేజా, నేనూ చాలా మ్యాచులు కలిసే ఆడాం. మేం మళ్లీ చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడతాం. నిజం చెప్పాలంటే నేను చెన్నైలోనే అసలైన క్రికెటర్‌గా పరివర్తన చెందా. మాథ్యూ హెడేన్, మైకేల్ హస్సీ, ముత్తయ్య మురళీధరన్ వంటి కోచ్‌లు, ఆటగాళ్లు నాపై ప్రభావం చూపారు. వారి నుంచి నేను చాలా నేర్చుకున్నా. అదొక జట్టు కాదు కుటుంబం అని రైనా చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ ఎప్పుడెప్పుడు ధరిస్తానా అని ఎదురుచూస్తున్నట్టు రైనా తెలిపాడు. అక్కడి ప్రేక్షకులు నాపై ఎంత ప్రేమ చూపించారో మాటల్లో చెప్పలేను. జట్టు వాతావరణం చాలా బాగుంటుంది. అశ్విన్, నేగి, జడేజా వంటి వారంతా చెన్నై నుంచే వచ్చారు. తిరిగి మేమంతా కలుసుకునేందుకు అత్యంత ఆత్రుతగా ఉన్నాం అని పేర్కొన్నాడు. తన ఫిట్‌నెస్ గురించి మాట్లాడాడు. ఫిట్‌నెస్ పెంచుకునేందుకు ప్రతి రోజు జిమ్‌లో కసరత్తులు మాత్రమే కాదు ఇంకెన్నో చేస్తాం. మైదానంలో పరుగులు తీస్తాం. అటు మానసికంగా తెలివిగా ఆలోచించాలి. నెట్స్‌లో బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ సాధన చేయలి. నేను 40 శాతం జిమ్‌పై, 60 శాతం నైపుణ్యంపై ఆధారపడతా. ప్రతి మ్యాచ్‌ను ఒకే లక్ష్యంతో ఒకే ప్రేరణతో ఆడతా. ఐపీఎల్, ఆసియా కప్ ముందు జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ చాలా కీలకంగా మారింది. కుర్రాళ్లకు ఇది మంచి అవకా శం. దక్షిణాఫ్రికాలో ఓటమిపాలైన టీమిండియాపై విమర్శలు చేయకుండా మద్దతుగా నిలవాలి అని పేర్కొన్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.